పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

# మీడియా టుడే

హైదరాబాద్, బుధవారం 7 మే 2025

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

# భారత్-పాక్ యుద్ధ భయాలు

## - దేశవ్యాప్తంగా 259 చోట్ల మాక్‌డ్రిల్స్



**న్యూఢిల్లీ మీడియా టుడే** పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్, పాక్ మధ్య తలెత్తిన తీవ్ర ఉద్రిక్తతలు యుద్ధానికి దారి తీసే అవకాశాలు ఉన్నాయనే ఊహాగానాలు రోజురోజుకూ తీవ్రం అవుతున్నాయి. ఈ క్రమంలోనే ఎప్పుడు ఏం జరుగుతుందోననే ఉత్కంఠ నెలకొంది. రెండు దేశాల సైన్యాలు అలర్ట్ కావడం సరిహద్దుల్లో భారీగా మోహరించడం, ఆయుధ సంపత్తిని తరలించడం సరిహద్దుల్లో కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి పాక్ చేస్తున్న కాల్పులను భారత బలగాలు తిప్పికొట్టడం రెండు దేశాలు పోటాపోటీగా క్షిపణి ప్రయోగాలు చేయడం వంటి వాటితో త్వరలోనే యుద్ధం రానుందనే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. శత్రు దేశం నుంచి దాడులు జరిగితే ప్రజలు ప్రాణాలు దక్కించుకునేందుకు ఆత్మరక్షణ కోసం పాటించాల్సిన అంశాలపై నేడు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో సెక్యూరిటీ మాక్ డ్రిల్స్ నిర్వహించాలని ఆదేశించింది. ఈ సెక్యూరిటీ మాక్ డ్రిల్స్‌కు సంబంధించి కేంద్ర హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ నేతృత్వంలో తాజాగా కీలక భేటీ జరిగింది. దేశంలో దాడులు జరిగే అవకాశం ఉన్న జిల్లాలను 3 కేటగిరీలుగా ఈ సమావేశంలో విభజించారు. ప్రధానమంత్రి నివాసం, త్రివిధ దళాల హెడ్ క్వార్టర్స్ ఉండడంతో దేశ రాజధాని ఢిల్లీతో పాటు తారాపూర్ అణు కేంద్రాన్ని కేటగిరి 1లో పెట్టారు. ఇక కేటగిరి 2లో తెలుగు రాష్ట్రాల్లోని విశాఖపట్నం, హైదరాబాద్ నగరాలు ఉన్నాయి. రేపు దేశవ్యాప్తంగా మొత్తం 259 చోట్ల మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నారు. కాశ్మీర్, గుజరాత్, హర్యాణా, అస్సాం, రాజస్థాన్, పంజాబ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అత్యధిక చోట్ల మాక్ డ్రిల్స్

2లో..

# మన దేశం - మన నీళ్లు మన హక్కు

## - ప్రధాని మోదీ రియాక్షన్



**న్యూఢిల్లీ మీడియా టుడే** పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్‌కు భారత్ షాక్‌ల మీద షాక్‌లు ఇస్తోంది. మొట్టమొదటగా సింధూ నదీ జలాల ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్‌కు వెళ్లే సింధూ నదీ జలాలను అడ్డుకుంది. దీంతో ఇప్పటికే సాగు, తాగు నీరు లేక అల్లాడుతున్న పాక్ పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో పాకిస్తాన్‌కు సింధూ నదీ జలాలను వెళ్లకుండా అడ్డుకుని ఆ దేశానికి చుక్కలు చూపించాలని భారత్ డిసైడ్ అయింది. ఈ క్రమంలోనే ఇటీవల ఉద్రిక్త పరిస్థితుల వేళ సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేయడంపై తొలిసారి ప్రధాని మోదీ స్పందించారు. పాకిస్తాన్‌కు సింధు నదీ జలాల నిలిపివేతపై మంగళవారం ఓ న్యూస్ ఛానల్ ప్రతినిధితో మాట్లాడిన ప్రధాని మోదీ గతంలో భారత జలాలు బయటి దేశాలకు వెళ్లేవని ఇప్పుడు మన దేశంలో ప్రవహించే నీరంతా మన దేశంలోనే ఉంటుందని స్పష్టం చేశారు. మన దేశంలో ప్రహించే నీటిని మన దేశ అవసరాలకే వాడుకుందామని పాకిస్తాన్‌ను ఉద్దేశించి పరోక్షంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. మన దేశంలోని జలాలను దేశీయ అవసరాలకే వినియోగిస్తామని ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రకటించారు. ఈ క్రమంలోనే "మన దేశం- మన నీళ్లు- మన హక్కు" అనే నినాదాన్ని వినిపించారు. ఇక నుంచి మన జలాలు మన దేశ అభివృద్ధికి, ప్రయోజనాలకు మాత్రమే వినియోగించబడతాయని ప్రధాని మోదీ చెప్పారు. ఆ నీటిని మనమే నిల్వ చేసుకుంటామని తేల్చి చెప్పారు. 1961లో జరిగిన సింధూ నదీ జలాల ఒప్పందం ప్రకారం సింధూ నదికి సంబంధించి భారత్‌కు హక్కు ఉన్న నీటిని ఇప్పటివరకు కొంతవరకు మాత్రమే భారత్ ఉపయోగించుకుంటూ వస్తోంది. కానీ ఇప్పుడు దేశ ప్రయోజనాల దృష్ట్యా పూర్తి హక్కును వినియోగించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఏప్రిల్ 23వ తేదీన జరిగిన కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ (సీసీఎస్) సమావేశంలో ఈ సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. దీనికి సంబంధించి విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ కీలక వ్యాఖ్యలు చేశారు. సింధు నదీ జలాల ఒప్పందం తక్షణమే నిలిపివేస్తున్నామని తేల్చి చెప్పారు. సీమాంతర ఉగ్రవాదానికి పాకిస్తాన్ మద్దతు ఇవ్వడం ఆపే వరకు ఈ నిషేధం అమలులో ఉంటుందని విక్రమ్ మిస్రీ వెల్లడించారు.

# హైదరాబాద్‌లో 'మిస్ వరల్డ్' సందడి

## - చార్మినార్ వద్ద వ్యాపారాలు బంద్



**హైదరాబాద్ మీడియా టుడే** హైదరాబాద్ నగరం మరో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ కార్యక్రమానికి వేదిక కానుంది. మే 10వ తేదీ నుంచి 31 వరకు చారిత్రక చౌమొహల్లా ప్యాలెస్ (ఖిల్వత్ ప్యాలెస్)లో 'మిస్ వరల్డ్-2025' పోటీలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో, పోలీసులు భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేస్తున్నారు. ఇందులో భాగంగా చార్మినార్‌తో పాటు పాతబస్తీలోని పలు ప్రాంతాల్లో దుకాణాలు, వ్యాపార సముదాయాలను తాత్కాలికంగా మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. సౌత్ జోన్ పోలీసులు ఈ కార్యక్రమానికి హాజరయ్యే విదేశీ ప్రతినిధులు, సందర్శకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక చర్యలు చేపట్టారు. చార్మినార్ చుట్టుపక్కల ఉన్న అన్నిరకాల తోపుడుబండ్ల దుకాణాలను తొలగిస్తున్నారు. రెండు రోజుల క్రితం చిరు వ్యాపారులతో సమావేశమైన పోలీసు అధికారులు, పోటీలు ముగిసే వరకు దుకాణాలు మూసివేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో చార్మినార్ వద్ద వ్యాపారులు ఈ రోజు తమ దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేశారు. పాతబస్తీలోని ఇతర ప్రాంతాలలో కూడా పోలీసులు విస్తృతంగా పెట్రోలింగ్

2లో..

# కాంగ్రెస్ కథ ఖేల్ ఖతం.. దుకాణ్ బంద్ అన్నట్లుంది

- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందన్న రేవంత్ రెడ్డి
- కుటుంబ పెద్దే నిస్సహాయత వ్యక్తం చేస్తే పరిస్థితి ఏమిటన్న బండి సంజయ్
- రాష్టానికి రూ. 7 లక్షల కోట్ల అప్పు ఉందనే విషయం కాంగ్రెస్ కు ముందే తెలుసని వ్యాఖ్య



**హైదరాబాద్ మీడియా టుడే** తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన తాజా వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రానికి అప్పు పుట్టడం లేదని, బ్యాంకులు తమను దొంగల్లా చూస్తున్నాయంటూ సీఎం చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ఇలా పచ్చి అబద్ధాలు చెప్పడం సరికాదని హితవు పలికారు. ఎల్లారెడ్డిపేటలో మీడియాతో మాట్లాడిన బండి సంజయ్ రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని అన్నారు. ఢిల్లీ వెళితే ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు అపాయింట్‌మెంట్లు ఇవ్వలేదనడాన్ని ఆయన తోసిపుచ్చారు. ఈయన అప్పు కోసం వెళితే చెప్పులు ఎత్తుకెళ్లేవాడిలా చూస్తున్నారట అది బహుశా కాంగ్రెస్ సంస్కృతేమోనని ఎద్దేవా చేశారు. ఇలాంటి వ్యాఖ్యలతో సీఎం రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చుతున్నారని విమర్శించారు. ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులకు ధైర్యం చెప్పాల్సిన ముఖ్యమంత్రే స్వయంగా రాష్ట్రం దివాళా తీసిందంటూ వారిలో భయాందోళనలు రేకెత్తించడం ఏమిటని సంజయ్ ప్రశ్నించారు. కుటుంబ పెద్దే ఇలా నిస్సహాయత వ్యక్తం చేస్తే పరిస్థితి ఏంటని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నడపలేమనే స్థితికి వచ్చిందని, చేతులెత్తేసిందని ఆయన ఆరోపించారు. ఓట్లేసి గెలిపించిన ప్రజలను గాలికి వదిలేసినట్లుగా

2లో..

# ఆర్టీసీ కార్మికుల సమ్మె వాయిదా

- ప్రభుత్వంతో చర్చలు సఫలం
- ఉద్యోగులతో చర్చలకు కమిటీ




**హైదరాబాద్‌మీడియా టుడే** తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె విరమించారు. ప్రభుత్వ ప్రతినిధులతో జరిపిన చర్చలతో వారు సంతృప్తి చెందారు. సమ్మె యోచన విరమించుకుంటున్నట్లుగా ప్రకటించారు. ఇతర ఉద్యోగులు కూడా ప్రభుత్వంపై సమరమేనని ప్రకటించడంతో వారితో చర్చలు జరిపేందుకు ముగ్గురు ఐఏఎస్ అధికారులతో ఓ కమిటీని నిమించారు. ఆర్టీసీ ఉద్యోగులు ఏడో తేదీ నుంచి అంటే నేటి నుండి సమ్మెకు వెళ్లాలనుకున్నారు. తేదీ దగ్గర పడటంతో ప్రభుత్వం వారి డిమాండ్లకు ఏ మాత్రం సానుకూలంగా వ్యవహరించకపోగా కఠినంగా వ్యవహరించింది. ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోని సమ్మెకు వెళ్తే సంస్థ మనుగడుకు ప్రమాదం ఏర్పడుతుందన్నారు. అదే సమయంలో ఆర్టీసీ యాజమాన్యం కార్మికులకు లేఖ రాసింది. ఆర్టీసీఉద్యోగుల సంక్షేమం విషయంలో ఏ మాత్రం రాజీపడబోదని హామీ ఇచ్చింది. సమ్మె పేరుతో ఉద్యోగులను బెదిరిస్తే కఠిన చర్యలు ఉంటాయని యాజమాన్యంలేఖను విడుదల చేసింది. ఈ మేరకు తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు యాజమాన్యం బహిరంగ లేఖ రాసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఆర్థిక పరిస్థితిపై చేసిన వ్యాఖ్యలు ఆర్టీసీ కార్మికులను ఆలోచింప చేశాయి.

2లో..

# గాలికి జైలు.. సబితకు క్లీన్ చిట్

- ఓబుళాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు తుది తీర్పు
- గాలి జనార్ధన్‌రెడ్డి సహా ఐదుగురికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష
- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కృపానందంలకు విముక్తి
- 15 ఏళ్ల సుదీర్ఘ విచారణ అనంతరం వెలువడిన తీర్పు



**హైదరాబాద్ మీడియా టుడే** ఓబుళాపురం మైనింగ్ కేసులో గాలి జనార్ధన్ రెడ్డికి సీబీఐ కోర్టు ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది. సుదీర్ఘంగా సాగిన విచారణ తర్వాత తీర్పు వచ్చింది. గాలి జనార్ధన్ రెడ్డితో పాటు శ్రీనివాస్ రెడ్డి, రాజగోపాల్, అలీఖాన్‌లతో పాటు ఓఎంసీ కంపెనీని దోషులుగా తేల్చారు. ఇందులో ఏ వన్ గా శ్రీనివాసరెడ్డి ఉన్నారు. ఆయనకు ఏడేళ్ల జైలు శిక్ష పడింది. మిగిలిన నిందితులకూ అదే జైలుశిక్ష విధించారు. ఓఎంసీ కంపెనీకి లక్ష జరిమానా విధించారు. కర్ణాటక, అనంతపురం సరిహద్దుల్లో ఐరన్ ఓర్ ను ఇష్టం వచ్చినట్లుగా తవ్వేసి ఎగుమతి చేసుకున్నారన్నా ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్ర సరిహద్దులు కూడా

2లో..

## రష్యా రాజధానిపై 100 డ్రోన్లతో విరుచుకుపడిన ఉక్రెయిన్

- ఉక్రెయిన్, రష్యా మధ్య కొనసాగుతున్న దాడులు
- పౌరులకు గాయాలు, ఆస్తి నష్టం



**న్యూఢిల్లీ మీడియా టుడే** రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం ముగింపు దిశగా అమెరికా వంటి దేశాలు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, ఇరు దేశాల మధ్య దాడులు, ప్రతిదాడులు ఆగడం లేదు. తాజాగా ఉక్రెయిన్ దళాలు రష్యా భూభాగంపై భారీ స్థాయిలో డ్రోన్లతో విరుచుకుపడగా, రష్యా

2లో..

# దొంగను దొంగలాగే చూస్తారు

- రేవంత్ పై కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు - రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తెలంగాణకు శాపమన్న కేటీఆర్
- అత్యంత అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విమర్శ - రేవంత్ రెడ్డి వల్ల తెలంగాణ ప్రతిష్ట దెబ్బతింటోందని ఆవేదన



**హైదరాబాద్ మీడియా టుడే** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ సంఘాల సమావేశంలో చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. "ఎక్కడకి వెళ్లినా దొంగలా చూస్తున్నారని ముఖ్యమంత్రి అంటున్నారు. మరి దొంగను దొంగలా కాకుండా ఎలా చూస్తారు? నోట్ల కట్టలతో దొరికిన దొంగను కచ్చితంగా దొంగ అనే అంటారు, దొంగలాగే చూస్తారు. ఒక విశ్వసనీయత లేని ఓటుకు నోటు దొంగను కాంగ్రెస్ అనే ఒక వెర్రి పార్టీ గుడ్డిగా నమ్మి ముఖ్యమంత్రిని చేసింది. కానీ దేశంలో మిగతా ఎవరూ నమ్మడం లేదు.

2లో..

# కూలిన స్టేజీటీడీపీ నేతలు క్షేమం

**విశాఖపట్నం** విశాఖ భీమిలిలో టీడీపీ నేతలకు ప్రమాదం తప్పింది. యం.ఎస్ యం.ఈ శంకుస్థాపన సమయంలో స్టేజి కూలింది. భీమిలి పరిధిలోని పద్మనాభం ఘటన చోటు చేసుకుంది. ఆ సమయంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, గంటా శ్రీనివాసరావు, ఛైర్మన్ శివశంకర్ స్టేజ్ పై ఉండగా చివర్లో స్టేజ్ కూలింది. ...

# కొత్తగూడెంలో ఎసిబి అధికారుల దాడులు

**కొత్తగూడెం** సింగరేణి లో జరుగుతున్న అవకతవకలపై సింగరేణి అధికారుల ఫిర్యాదు తో ఎసిబి అధికారులు దాడులు జరిపారు. సింగరేణి మెయిన్ వర్క్ షాప్ డ్రైవర్ అన్న బోయిన రాజేశ్వరరావు ను ఎసిబి అదుపులో తీసుకున్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తానని మెడికల్ అన్ ఫిట్ చేయిస్తానని, బదిలీలు చేయిస్తానని 30 లక్షల రూపాయల వరకు వసూళ్లు చేసారు. కొత్తగూడెంలో రాజేశ్వరరావు ను అదుపులోకి తీసుకున్న ఏసిపి డిఎస్పి వై రమేష్. విచారణ లో మరి కొంతమంది పేర్లు తెరపైకి వచ్చే అవకాశం వుందని సమాచారం. ..

# రేవంత్ క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలి

**నల్గొండ** తెలంగాణ రాష్ట్ర ఖజానా దివాలా తీసిందన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై.. మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మండిపడ్డారు. రేవంత్ చేతగాని అసమర్థత పాలన చేస్తున్నాడని.. ఒక్క క్షణం సీఎం గా ఉండే అర్హత లేదు.. వెంటనే రాజీనామా చేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఓనమాలు రాని వాడు.. పదో తరగతి చదివనట్లుంది రేవంత్ తీరు అని అన్నారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితికి డోకా లేదని.. రేవంత్ కి పరిపాలన చేతకావట్లేదనేది ఆయన మాటలు స్పష్టం చేస్తున్నాయన్నారు. అప్పులతో ఏర్పడిన తెలంగాణాను కేసీఆర్ రెండున్నర లక్షల కోట్ల ఆదాయం తెచ్చామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో.. రాష్ట్ర ఆదాయం తగ్గి.. మంత్రుల ఆదాయం పెరగడంతోనే అసలు సమస్య వస్తుందన్నారు. మాఫియాలా రాష్ట్ర ఆదాయం లూటీ చేసి ఢిల్లీకి మూటలు మోస్తున్నారని.. సీఎం పదవికి లంచాల కోసం మంత్రులు పోటీ పడి సంపాదిస్తున్నారనీ జగదీష్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు.

# వ్యవసాయ యూనివర్సిటీని సందర్శించిన కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం** అశ్వారావుపేట పట్టణంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పర్యటించారు. ప్రొ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీని సందర్శించారు. సేంద్రీయ వ్యవసాయం ప్రోత్సాహంపై విద్యార్థులు దృష్టిసారించాలని కలెక్టర్ సూచించారు. సాగులో కొత్త ఒరవడులు సృష్టిస్తూ కాలం తోపాటు ఆలోచన విధానాలు మార్చుకోవాలని సూచించారు.

## హజ్ యాత్రికుల ఆత్మీయ సన్మాన

# కార్యక్రమ ఆహ్వాన పత్రిక విడుదల



**పిడుగురాళ్ల :** : పిడుగురాళ్ల పట్టణంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో ముస్లిం మైనార్టీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ, మైనార్టీల ఆత్మీయ బంధువు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ముస్లిం మైనార్టీ మీద ఆయనకున్న అభిమానాన్ని మరోసారి చాటుకుంటూ గతంలో హజ్ కి వెళ్లే ముస్లిం మైనార్టీ సోదరులకు తన సొంత నిధులు సుమారు 48 మందికి 48 లక్షల రూపాయలు ఇచ్చి పవిత్ర మక్కా యాత్ర హజ్ కు పంపించడం జరిగింది అని తెలిపారు. గతంలో జరిగిన 2024 ఎన్నికల్లో కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల తో పాటు గురజాల నియోజకవర్గానికి తన సొంత మేనిఫెస్టోను ప్రకటించి అందులో హజ్ యాత్రికులకు లక్ష రూపాయలు చొప్పున ఇచ్చి పంపిస్తామని చెప్పిన హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ మేరకు ఈ సంవత్సరం పవిత్ర మక్కా హజ్ యాత్రకు వెళుతున్న ముస్లిం మైనార్టీ సోదర సోదరీమణులు మూడు కుటుంబాల వారికి మూడు లక్షల రూపాయలు ఇచ్చి వారిని సన్మానించుకొని పంపించడానికి ఏర్పాటు చేశారు. ఈ నెల 8న ఉదయం 10 గంటలకు దాచేపల్లి పట్టణంలోని విజయభాస్కర కళ్యాణమండపంలో ఈ కార్యక్రమం జరుగును అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ జనాబ్ హసన్ భాష, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ జనాబ్ మౌలానా ముస్తక్ అహ్మద్ విచ్చేస్తున్నారు అని తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి గురజాల నియోజకవర్గంలోని ముస్లిం సోదర సోదరీమణులు హాజరై జయప్రదం చేయాలని కోరుతూ ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ బాబావలి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ, గురజాల నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు షేక్ అబ్దుల్లా ఆఫీసాబ్, ప్రధాన కార్యదర్శి షేక్ ముజీబ్, పిడుగురాళ్ల పట్టణ మైనార్టీ అధ్యక్షులు టిడిపి మస్తాన్వలి, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు కారు షైదా, షేక్ ఫరీద్ మేస్త్రి, సయ్యద్ ఇర్షాద్, అబ్దుల్ గని, షేక్ వాచరబుడే, షేక్ షబ్బీర్, ఆర్ టి ఏ సైదా, తదితర ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

# కెమికల్ కంపెనీలో ఫైర్

**సంగారెడ్డి** ఐడిఏ బొల్లారం పారిశ్రామిక ప్రాంతంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించింది. జిన్నారం మండలం ఐడిఏ బొల్లారం మున్సిపల్ పరిధిలోని పారిశ్రామిక వాడలోనీ మైలాన్ లేబరేటరీ ఖీడఅ పరిశ్రమలో4 బ్లాక్ లో నాలుగో అంతస్తులో మంగళవారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించింది పెద్ద ఎత్తున మంట ఎగిసిపడడంతో పరిశ్రమ సిబ్బంది మరియు అగ్గిమాప సిబ్బంది సేఫ్టీ పరికరాలతో మంటలను అదుపులోకి తేవడానికి సుమారు రెండు గంటల శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చిన ఫైర్ సిబ్బంది ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని ప్రమాదం అంచనా వివరాలు ప్రమాదం ఎలా జరిగింది అనేది విచారణ చేసి తెలియజేస్తామని అన్నారు,

## తెలంగాణలోని పాకిస్థానియులను పంపివేయాలి

**హైదరాబాద్** పాకిస్తాన్ పక్కలో బల్లెం లో మారి ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తుంది. పాకిస్తాన్ వీసాలని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. అన్ని రాష్ట్రాలు వాళ్ళని గుర్తించి పంపించాల్సి ఉంది. తెలంగాణ ప్రభుత్వం పంపించకుండా మీనమేషాలు లెక్కిస్తుందని బీజేపీ నేత, ఎంపి డా లక్ష్మణ్ ఆరోపించారు. మంగళవారం నాడు బీజేపీ బృందం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసింది. లక్ష్మణ్ మాట్లాడుతూ దేశం లో ఎక్కడ ఉగ్రవాద దాడులు జరిగిన దాని మూలాలు హైదరాబాద్ లో బయట పడ్డాయి. ప్రపంచం ఆశ్చర్య పడే రీతిలో పాకిస్తాన్ కు బుద్ధి చెబుతాం. కాంగ్రెస్ పార్టీ పాకిస్తాన్ భాష మాట్లాడుతుంది. కాంగ్రెస్ వ్యవహార శైలిని సభ్య సమాజం ఖండిస్తుంది. తెలంగాణ లో ఉన్న పాకిస్తానీయులని పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని గవర్నర్ ను కోరామని అన్నారు. డీజీపీ తో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని గవర్నర్ చెప్పారని అన్నారు.

## రేపటి నుంచి కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ సమావేశాలు

**హైదరాబాద్** రాబోవు జిహెచ్ఎంసి ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రేపటి నుంచి కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ సమావేశాలను నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ రాజు యాదవ్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజు యాదవ్ మాట్లాడుతూ బూత్ లెవెల్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో సమావేశంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

సోమవారం సోమాజిగుడాలని మెర్క్యురి హోటల్లో హిమాయత్ నగర్ డివిజన్ సమావేశం ఉంటుందని చెప్పారు. బూత్ లెవెల్ సెక్రటరీలతో నిర్వహించే ఈ సమావేశంలో పార్టీని ఇంటింటికి తీసుకువెళ్లే అంశాలను వివరిస్తామని అన్నారు. ఇలా డివిజన్ల వారీగా సమావేశాలు కొనసాగుతాయని చెప్పారు.

## హోంగార్డు సిబ్బందికి

# కమిషనర్ కార్యాలయంలో దర్బార్





**సిద్దిపేట :** హోంగార్డు సిబ్బందికి కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాద దర్బార్ నిర్వహించారు.. యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యం. హోంగార్డు నుండి ఉన్నతాధికారి వరకు అందరం ఒక కుటుంబ సభ్యులము, మన కుటుంబం పోలీస్ కుటుంబం. హోంగార్డ్స్ పోలీసు శాఖలో అంతర్గత భాగమే హోంగార్డుల సంక్షేమానికి ఎల్లావేళలా కృషి చేస్తామని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యమని యూనిఫాంలో ఉన్న వారిని పదిమంది గమనిస్తూ ఉంటారని అది తెలుసుకొని విధులు నిర్వహించాలని సూచించారు. చిన్న చిన్న పొరపాట్లతో జీవితం నాశనం చేసుకోవద్దు, వ్యక్తిగతంగా డిపార్ట్మెంట్ పరంగా క్రమశిక్షణ చాలా ముఖ్యం, ఎవరు కూడా విధులకు చెప్పకుండా ఆబ్సెంట్ గైర్హాజర్ కావద్దని సూచించారు, ఒకరి కొకరు మర్యాద ఇచ్చిపుచ్చుకోవాలి, ఆరోగ్య పరిరక్షణ గురించి ప్రతిరోజు వాకింగ్ రన్నింగ్ స్విమ్మింగ్ యోగ మెడిటేషన్ ఏదో ఒకటి తప్పకుండా చేయాలి,ఆరోగ్యంగా ఉన్నప్పుడే విధులు సక్రమంగా నిర్వహించగలుగుతాం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు ఆల్కహాల్ వాటికి బానిసలు కావద్దని సూచించారు, విధినిర్వహణ కుటుంబాన్ని సమభాగాలలో చూడాలని తెలిపారు, ఆన్లైన్ గేమ్స్ ఆన్లైన్ బెట్టింగ్ ఆడి జీవితాలు నాశనం చేసుకోవద్దని తెలిపారు. సివిల్ వివాదాలలో తల దూర్చవద్దన్నారు, మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించారు. కారు నడిపేటప్పుడు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు, వచ్చే జీతం లో కొన్ని డబ్బులు భవిష్యత్తు అవసరాల గురించి పొదుపు చేసుకోవాలని తెలిపారు, ప్రజలతో మర్యాదగా మాట్లాడాలని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్ లేని హోంగార్డ్స్ వెంటనే డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి దర్బార్ నిర్వహించడం జరుగుతుందన్నారు. హోంగార్డు సిబ్బందికి విధి నిర్వహణలో కానీ వ్యక్తిగతంగా కానీ ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలపాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి ముందుంటామన్నారు, యూనిఫాం సర్వీస్ డెలివరీలో అందరూ సమానమని అందరము ఒకే కుటుంబ సభ్యులకు సంబంధించిన వారిమని తెలిపారు, , ప్రతి శనివారం పెరేడ్ నిర్వహించినప్పుడు మీ సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు వెంటనే తెలపాలని సూచించారు. పోలీసు శాఖలో అంతర్గత భాగమని, పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని, ప్రతి పోలీస్ స్టేషన్ లో పోలీసు సిబ్బందితో బాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహించారని, ఇక ముందు కూడా ఇదే అదే స్ఫూర్తి కొనసాగించాలని సూచించారు. పోలీస్ శాఖలో పని చేస్తున్నప్పుడు సర్వీస్ నియమాలకు విరుద్ధంగా ప్రవర్తించరాదని, డ్యూటీలో ఉన్న ఆఫ్ డ్యూటీలో ఉన్న పోలీస్ శాఖ ప్రతిష్టను భంగపరిచే విధంగా ప్రవర్తించరాదని, అందరూ క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. పోలీస్ శాఖ లో పనిచేస్తూ నిబంధనలు అతిక్రమిస్తే భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను వివరించారు. మీమీ సమస్యలు ఏమైనా ఉంటే వారి అధికారులకు, ఏఆర్ అడిషనల్ డీసీపీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్, ఆర్ఎస్ఐ, లేదా సిపి కార్యాలయానికి వచ్చి నేరుగా తెలపాలని సూచించారు. క్రమశిక్షణ తప్పితే శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దర్బార్ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ధరణి కుమార్, కార్తీక్, విష్ణు ప్రసాద్ ఆర్ఎస్ఐలు బాలకృష్ణ, రంజిత్, సాయి చరణ్, హోంగార్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, జిల్లాలో ఉన్న హోంగార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ తరహాలో రైతులకు

# 11 అంకెలతో విశిష్ట గుర్తింపు కార్డులు




**హైదరాబాద్** రైతులకు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన రైతుల నమోదు ఫార్మర్ రిజిస్ట్రీ ప్రాజెక్టు తెలంగాణలో ప్రారంభం కానుంది. మొదటగా వ్యవసాయశాఖ కార్యాలయాల్లో నమోదుకు అవకాశం కల్పించారు. త్వరలో మీ సేవ కేంద్రాల్లోనూ నమోదు చేసుకోవచ్చు. ఆధార్ సంఖ్యతో అనుసంధానమైన పట్టాదారు పాసుపుస్తకంలోని భూయాజమాన్య వివరాల నమోదు ద్వారా రైతుకు గుర్తింపుకార్డును కేటాయిస్తారు. రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్, పంటల బీమా, మౌలిక సదుపాయాల కల్పన సహా పలు పథకాలు అమలు చేస్తోంది. సరైన గణాంకాలు, ధ్రువీకరణలు, నమోదు వివరాలు లేక రైతులకు సకాలంలో పథకాలు అందడం లేదని కేంద్రం గుర్తించింది. ప్రస్తుతం అన్ని రాష్ట్రాలలోని భూములు, పంటల వివరాలే కేంద్రానికి అందుతున్నాయి. రైతుల వారీగా పంటల వివరాలు, ఇతరత్రా సమాచారం అందడం లేదు. వ్యవసాయ శాఖ డిజిటలీకరణకు ఇది సమస్యగా మారింది. వీటన్నింటికీ పరిష్కారంగా విశిష్ట గుర్తింపు సంఖ్యతో ప్రత్యేక కార్డులు జారీచేయాలని నిర్ణయించింది. ఇప్పటికే 19 రాష్ట్రాలు కేంద్రంతో ఒప్పందం చేసుకొని నమోదు ప్రక్రియను పూర్తిచేశాయి. తెలంగాణలో వాయిదా పడిన ఈ కార్యక్రమాన్ని అగ్రిస్టాక్ తెలంగాణ ఫార్మర్ రిజిస్ట్రీ, పేరుతో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మండల వ్యవసాయ అధికారులు ఎంఏవో, వ్యవసాయ విస్తరణాధికారుల ఏఈవో, కు శిక్షణ ఇచ్చింది. విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదుకు భూయాజమాన్య పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్, ఫోన్ నంబర్‌తో ఎంఏవో లేదా ఏఈవో వద్ద నమోదు చేసుకోవాలి. అనంతరం లబ్ధిదారుకు ఓటీపీ వస్తుంది. దాని ధ్రువీకరణ ద్వారా విశిష్ట గుర్తింపు సంఖ్యను కేటాయిస్తారు. ఈ సంఖ్యను కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు అనుసంధానం చేస్తారు. పీఎం కిసాన్‌లో తదుపరి విడత నిధుల విడుదలకు దీనినే ప్రామాణికంగా తీసుకుంటామని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేసింది.

**రాష్ట్రంలో పథకాలకు సంబంధం లేదు:** రైతుల విశిష్ట సంఖ్యకు రాష్ట్రంలో అమలయ్యే రైతుభరోసా, రుణమాఫీ పథకాలకు ఎలాంటి సంబంధం లేదని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు.. రాష్ట్రంలో చట్టబద్ధ భూయాజమాన్య హక్కు కల్పించదని, రెవెన్యూశాఖ వద్ద ఉన్న భూయాజమాన్య వివరాలే ప్రామాణికంగా ఉంటాయని వ్యవసాయశాఖ పేర్కొంది.

# సోషల్ మీడియాలో వేధింపులు

## - మైనర్ బాలిక ఆత్మహత్య

రంగారెడ్డి
సోషల్ మీడియా లో యువకుని వేధింపులకు మీనాక్షి అనే 13 సంవత్సరాల మైనర్ బాలిక ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగనాయకుల గుట్టలో చోటుచేసుకుంది. మీనాక్షి అనే 13 సంవత్సరాల బాలికకు రోహిత్ అనే ఇంటర్ విద్యార్థి తన తమ్ముడి సోషల్ మీడియా ఎకౌంట్ నుండి గత కొద్ది రోజులుగా అసభ్య మెసేజ్లు వీడియో కాల్స్ చేస్తుండగా పలుసార్లు మందలించిన తన బుద్ధి మారలేదు

గత రెండు రోజుల క్రితం మళ్లీ అసభ్యకరమైన మెసేజ్ లు పెట్టడంతో బాలిక తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు, అయితే అక్కడికి వెళ్ళిన బాలిక తల్లిదండ్రులతో పోలీసులు అసభ్యంగా మాట్లాడి పిర్యాదు ను పట్టించుకోకపోవడంతో తమ కూతురి ఇవ్వాళ ప్రాణాలు కోల్పోయిందని ఆరోపించారు. పిర్యాదు చేసిన విషయం తెలుసుకున్న రోహిత్ నిన్న బాలిక ఇంట్లో ఎవరు లేని సమయంలో వెళ్లి బాలికను బెదిరించడం వలన ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు, తమకు న్యాయం చేయాలంటూ మీనాక్షి కుటుంబ సభ్యులు బంధువులు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ కు భారీగా చేరుకున్నారు...

# భారత్-పాక్ యుద్ధ భయాలు

నిర్వహించాలని నిర్ణయించి ఏర్పాట్లు చేశారు. ఇక మెట్రో స్టేషన్లు, రక్షణ సంస్థలు, కీలక ప్రాజెక్టుల రక్షణ పైన రేపు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. ఈ మాక్ డ్రిల్స్‌లో అధికారులతో పాటు సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, వాలంటీర్లు, హోంగార్డులు, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్, నెహ్రూ యువకేంద్రాలు, కాలేజీలు, స్కూల్ స్టూడెంట్స్‌ను భాగస్వాములను చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఒకవేళ యుద్ధంలో శత్రువులు దాడి చేస్తే తమను తాము రక్షించుకోవడంతో పాటు విద్యార్థులు, యువకులు ఎలా ప్రతిస్పందించాలో ఈ మాక్ డ్రిల్‌లో అవగాహన కల్పించాలని కేంద్ర హోంశాఖ తెలిపింది. అయితే ఇలా సెక్యూరిటీ మాక్ డ్రిల్స్ నిర్వహించడం మన దేశంలో కొత్తదేమీ కాదు. 1971లో బంగ్లాదేశ్ విముక్తి కోసం జరిగిన భారత్-పాక్ యుద్ధం సమయంలో ప్రజల భద్రత కోసం అప్పటి ప్రభుత్వం యుద్ధానికి ముందు సెక్యూరిటీ మాక్ డ్రిల్స్‌ను నిర్వహించింది. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు 54 ఏళ్ల తర్వాత మరోసారి కేంద్ర ప్రభుత్వం దేశంలో మాక్‌డ్రిల్స్ నిర్వహిస్తోంది.

# హైదరాబాద్‌లో 'మిస్ వరల్డ్' సందడి

నిర్వహిస్తున్నారు. ఈ చర్యల వల్ల తమ వ్యాపారాలకు నష్టం వాటిల్లుతుందని స్థానిక వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ, భద్రతా కారణాల దృష్ట్యా పోలీసుల ఆదేశాలను పాటించక తప్పడం లేదని వారు పేర్కొంటున్నారు. మరోవైపు, అతిథులు భాగ్యనగరంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలను సందర్శించే అవకాశం ఉన్నందున భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. బీఎన్ఎస్ 2023లోని సెక్షన్ 163 ప్రకారం నగరంలోని పలు ప్రాంతాల్లో రిమోట్ కంట్రోల్ డ్రోన్లు లేదా పారా గ్లైడర్లు లేదా రిమోట్ కంట్రోల్డ్ మైక్రో లైట్ ఎయిర్ క్రాఫ్ట్‌లను ఎగురవేసేందుకు అనుమతి లేదని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. మిస్ వరల్డ్-2025 పోటీల్లో పాల్గొనేందుకు వివిధ దేశాల నుంచి అందాల భామలు, మాజీ మిస్ వరల్డ్‌లు ఇప్పటికే హైదరాబాద్ నగరానికి చేరుకుంటున్నారు. విదేశీయుల భద్రత కోసం చార్మినార్, చౌమొహల్లా ప్యాలెస్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు.

# కాంగ్రెస్ కథ ఖేల్ ఖతం.. దుకాణ్ బంద్ అన్నట్లుంది

కాంగ్రెస్ వ్యవహరిస్తోందని అన్నారు. రాష్ట్రంపై రూ. 7 లక్షల కోట్ల అప్పు ఉందని ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీకి తెలుసని బండి సంజయ్ గుర్తుచేశారు. అప్పుల విషయం తెలిసి కూడా ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి ప్రజలను దారుణంగా మోసం చేశారని ఆయన ఆరోపించారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేమని సీఎం రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యల ద్వారా పరోక్షంగా అంగీకరించారని సంజయ్ వ్యాఖ్యానించారు. వృద్ధులకు రూ. 4 వేల పింఛన్, మహిళలకు నెలకు రూ. 2,500, తులం బంగారం, నిరుద్యోగులకు రూ. 4 వేల భృతి, విద్యార్థులకు రూ. 5 లక్షల భరోసా వంటి హామీలన్నీ ఉత్తమాటలేనని ఇప్పుడు తేలిపోయిందని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని చేతబట్టి రాహుల్ గాంధీ ఇచ్చిన హామీల సంగతేంటని ప్రశ్నించారు. ఈ హామీల అమలు విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యంగా రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు వెంటనే సమాధానం చెప్పి తీరాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కథ 'ఖేల్ ఖతం.. దుకాణ్ బంద్' అన్నట్లుగా ఉందని, సీఎం వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఇలాంటి మోసపూరిత కాంగ్రెస్‌ను వదిలిపెట్టే ప్రసక్తే లేదని బండి సంజయ్ హెచ్చరించారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మె వాయిదా

ఎట్టి పరిస్థితుల్లోనూ ఆర్థికపరమైన డిమాండ్లు నెరవేర్చే అవకాశం లేదని క్లారిటీ రావడంతో వారు సమ్మె ప్రతిపాదన విరమించుకున్నట్లుగా తెలుస్తోంది. మరో వైపు ఇతర ఉద్యోగులు కూడా పోరు బాట పట్టాలని డిసైడయ్యారు. దీంతో వారితో చర్చల కోసం ముగ్గురు అధికారులతో కమిటీని నియమించారు. నవీన్ మిట్టల్, లోకేష్ కుమార్, కృష్ణభాస్కర్ లు ఈ కమిటీలో ఉంటారు. వీరు ఉద్యోగ సంఘం నేతలతో చర్చలు జరుపుతారు. వారి డిమాండ్లు ఏమిటో తెలుసుకుని ప్రభుత్వం ముందు ఉంచుతారు.

# గాలికి జైలు.. సబితకు క్లీన్ చిట్

చెరిపేశారని సీబీఐ కేసులు నమోదు చేసింది. 2009లో సీబీఐ ఈ వ్యవహారంలో ఎంట్రీ ఇచ్చింది. అప్పటి సీబీఐ జేడీ లక్ష్మీనారాయణ గాలి జనార్ధన్ రెడ్డిని బళ్లారి నుంచి అరెస్టు చేసి తీసుకు వచ్చారు. దాదాపుగా రెండేళ్లకుపైగా జైల్లో ఉన్న తర్వాత ఆయనకు బెయిల్ వచ్చింది. గనుల దోపిడీ జరిగిన సమయంలో మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి బయటపడ్డారు. ఆమెను నిర్దోషిగా కోర్టు స్పష్టం చేసింది. అలాగే రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కృపానందం కూడా నిర్దోషిగా బయట పడ్డారు. మరో ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మిని గతంలోనే హైకోర్టు డిశ్చార్జ్ చేసింది. దీంతో ఈ కేసు నుంచి వీరు సురక్షితంగా బయటపడ్డారు. తుది తీర్పు సందర్భంగా గాలి జనార్ధన్ రెడ్డి తనకు చాలా కంపెనీలు ఉన్నాయని తనపై ఆధారపడి వేల మంది ఉన్నారని తన శిక్ష రద్దు చేయాలని జడ్జిని వేడుకున్నాడు. అయితే ఈ విజ్ఞప్తుల్ని న్యాయమూర్తి పరిగణనలోకి తీసుకోలేదు. దేశవ్యాప్తంగా ఓబులాపురం కేసు సంచలనం సృష్టించింది. ఈ కేసులో అరెస్టు అయిన గాలి జనార్ధన్ రెడ్డి బెయిల్ కోసం తప్పుడు పనులు చేశారు. ఏకంగా జడ్జిలకు లంచాలు ఇచ్చారు. అరెస్టు అయిన కొద్ది రోజులకు ఆయనకు దిగువకోర్టులో బెయిల్ వచ్చింది. దీనిపై అప్పటి సీబీఐ జేడీ నిఘా పెట్టడంతో సీబీఐ కోర్టు జడ్జిల గురించి బయటకు వచ్చింది. డబ్బులు కూడా తీసుకున్నట్లుగా బయటపడటంతో పట్టాభిరామారావు అనే న్యాయమూర్తి దొరికిపోయారు. తర్వాత ఆయన చనిపోయారు. జడ్జిలకు లంచం ఇచ్చిన కేసులోనూ.. గాలి జనార్ధన్ రెడ్డి నిందితుడిగా ఉన్నాడు. ఆయనపై విచారణ జరుగుతోంది. ఈ కేసులోనూ తీర్పు రావాల్సి ఉంది. గాలి జనార్ధన్ రెడ్డి ప్రస్తుతం కర్ణాటకలోని గంగావతి ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయనకు ఏడేళ్లకుపైగా శిక్ష పడటంతో అనర్హతా వేటు పడనుంది. శిక్ష ఖరారు చేయడంతో నిందితుల్ని కోర్టు నుంచి చంచల్ గూడ జైలుకు తరలించనున్నారు. గతంలో చాలా కాలం అదే జైల్లో ఉన్న ఆయన ఇప్పుడు మరోసారి అదే జైలుకు వెళ్తున్నారు. అయితే శిక్షను ఉన్నత న్యాయస్థానాల్లో సవాల్ చేసే అవకాశం ఉంది. కానీ ఆ ప్రయత్నాలు జైల్లోనే ఉండి చేయాల్సి ఉంటుంది. కర్ణాటక రాజకీయాల్లో మరోసారి తన ప్రభావం చూపించాలని అనుకున్న ఆయన కు జైలు శిక్షపడటంతో అక్కడా రాజకీయంగా కలకలం రేపుతోంది.

# రష్యా రాజధానిపై 100 డ్రోన్లతో విరుచుకుపడిన ఉక్రెయిన్

కూడా తీవ్రంగా ప్రతిస్పందించింది. ఈ దాడుల నేపథ్యంలో మాస్కో సహా పలు ప్రాంతాల్లో విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. ఉక్రెయిన్ రష్యాలోని డజనుకు పైగా ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని వందకు పైగా డ్రోన్లతో దాడులు చేపట్టింది. ఈ దాడుల ధాటికి మాస్కో సమీపంలోని నాలుగు ప్రధాన విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. పలు డ్రోన్లను తమ వాయు రక్షణ వ్యవస్థలు సమర్థవంతంగా కూల్చివేశాయని రష్యా అధికారులు తెలిపారు. అయినప్పటికీ, ఈ దాడుల కారణంగా మరో తొమ్మిది ప్రాంతీయ విమానాశ్రయాలు కూడా స్వల్పంగా దెబ్బతిన్నాయని, వాటి కార్యకలాపాలను కూడా నిలిపివేయాల్సి వచ్చిందని రష్యా పౌర విమానయాన సంస్థ 'రోసావియాట్సియా' ఒక ప్రకటనలో పేర్కొంది. మరోవైపు, రష్యా దళాలు కూడా ఉక్రెయిన్‌పై తమ దాడులను కొనసాగించాయి. రష్యా సరిహద్దుకు సమీపంలో ఉన్న ఉక్రెయిన్‌లోని ఖార్కివ్ నగరంపై రష్యా బలగాలు 20కి పైగా డ్రోన్లను ప్రయోగించినట్లు సమాచారం. ఈ దాడిలో నలుగురు పౌరులు గాయపడగా, స్థానిక మార్కెట్‌లోని దాదాపు 100 స్టాళ్లు ధ్వంసమయ్యాయని ఉక్రెయిన్ అధికారులు వెల్లడించారు. మరో ప్రాంతంలో రష్యా జరిపిన బాంబు దాడుల్లో ఏడుగురు పౌరులు గాయపడినట్లు స్థానిక వర్గాలు తెలిపాయి. కాగా, రెండో ప్రపంచ యుద్ధ విజయం 80వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 'విక్టరీ డే' సందర్భంగా మే 8 నుంచి 10 వరకు మూడు రోజుల పాటు ఉక్రెయిన్‌పై తాత్కాలిక కాల్పుల విరమణను పాటిస్తున్నట్లు రష్యా ప్రకటించింది.

# దొంగను దొంగలాగే చూస్తారు

మోసగాళ్లను, దొంగలను దొంగే అంటారు. చివరి రోజు వరకు నిన్ను అలాగే అంటారు. కాంగ్రెస్ పార్టీ దొంగ చేతికి తాళాలు ఇచ్చింది" అని తీవ్రంగా మండిపడ్డారు. ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర భవిష్యత్తుకు శాపంగా పరిణమించాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు కేటీఆర్ నేడు తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యల వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రతిష్ఠ దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు పీఆర్సీ, డీఏలు చెల్లించాలని కోరితే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను ప్రజల ముందు ప్రతినాయకులుగా నిలబెట్టే ప్రయత్నం చేస్తారా అంటూ రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని అడిగిన ఉద్యోగుల పట్ల ముఖ్యమంత్రి అనుచితంగా మాట్లాడారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు.(కానీ అధికారంలోకి వచ్చాక వాటిలో ఏ ఒక్కటీ నెరవేర్చలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యోగుల త్యాగాలు, వారి పోరాటం గురించి రేవంత్ రెడ్డికి ఇసుమంతైనా అవగాహన లేదని దుయ్యబట్టారు. 'ఫ్రీ జోన్ హైదరాబాద్' అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తీర్పు వస్తే, తెలంగాణ ఉద్యోగులు దానిని తీవ్రంగా వ్యతిరేకించారని, తెలంగాణ ఎన్జీవోలు అప్పట్లో గొప్ప ఉద్యమం నడిపారని ఆయన గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు చురుగ్గా పాల్గొని రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషించారని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత, దేశంలో మరెక్కడా లేని విధంగా, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే తెలంగాణ ఉద్యోగుల వేతనాలు ఎక్కువగా ఉండాలన్న సంకల్పంతో కేసీఆర్ 73 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చారని, ఒక ప్రత్యేక ఇంక్రిమెంట్ కూడా మంజూరు చేశారని తెలిపారు. ఉద్యోగులే ఉద్యమకారులై, పెన్ డౌన్ చేసి, సకల జనుల సమ్మెతో తెలంగాణ కోసం పోరాడారని, అలాంటి వారిని నేడు అవమానించడం తగదని హితవు పలికారు.

# సమాచార హక్కు రక్షణ చట్టం నియోజకవర్గ అధ్యక్షుని నియామకం

**హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షునిగా కొమ్ము మహేష్**

**నియామక పత్రాన్ని అందజేసిన**

**జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్**



**మీడియా టుడే మే 6(హుజూర్ నగర్)** సమాచార హక్కు రక్షణ చట్టం హుజూర్ నగర్ నియోజకవర్గం అధ్యక్షులుగా మేళ్లచేర్వు మండలానికి చెందిన కొమ్ము మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది.ఎన్నిక అనంతరం సమాచార హక్కు రక్షణ చట్టం సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అనేది భారత పౌరులకు ప్రభుత్వ సమాచారాన్ని పొందే హక్కును కల్పించే చట్టం అని ఈ చట్టం 2005లో ఆమోదించడబడి పౌరులకు ప్రభుత్వ పనితీరులో పారదర్శకతను,జవాబుదారీతనాన్ని పెంచేందుకు,అవినీతిని అరికట్టేందుకు ఉపయోగపడుతుంది అన్నారు.నూతన నియోజకవర్గ అధ్యక్షులుగా ఎన్నికైన కొమ్ము మహేష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం గురించి ప్రజల్లో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ,అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బయ్యారపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## శక్తి సదన్ హెూమ్ ను సజావుగా నడపాలి.

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజేందర్.**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి వాసు ,మే 6(మీడియా టుడే):** శక్తి సదన్ కేంద్రాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మంగళవారం సందర్శించారు. నిరాధారణకు గురైన బాలికలు ,మహిళల కోసం ఏర్పాటు చేసిన శక్తి సదన్ హెూమ్ ను సజావుగా నడపాలని తెలిపారు.ఆశ్రయం, ఆహారం, దుస్తులు, వైద్యం, సంరక్షణ వంటి ప్రాథమిక అవసరాల కోసం తీసుకుంటున్న చర్యల గురించి న్యాయమూర్తి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి మహిళలు ,బాలికల సమస్యలను తెలుసుకొని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. వారికీ అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు.

## ఎస్సై ప్రవీణ్ ను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి వాసు ,మే 6(మీడియా టుడే):** హైదరాబాద్ ,కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు జరిగిన జీ-తెలుగు అవార్డ్స్,తెలంగాణ పోలీస్ రియల్ హీరోస్-2025 కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకున్న సీసీఎస్ ఎస్ఐ ప్రవీణ్ ను మంగళవారం నాడు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు.ప్రభుత్వ నిషేధిత గంజాయి అక్రమ రవాణాను సమర్థవంతంగా అడ్డుకొని నిందితులను పట్టుకోవడంలో బాధ్యతగా విధులు నిర్వర్తించినందుకు గాను ఆయన సేవలను గుర్తించి తెలంగాణ పోలీస్ రియల్ హీరోస్-2025 అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ శాఖలో బాధ్యతగా విధులు నిర్వర్తిస్తూ,ప్రజలకు సేవలందించే అధికారులు ,సిబ్బందికి ఎప్పటికైనా ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు.గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడి యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను అరికట్టడంలో తన వంతు కృషి చేసిన ఎస్ఐ ప్రవీణ్ ను ఈ సందర్భంగా అభినందించారు.

# నోటీసులుతో సరిపెడతారా...

**- జి ప్లస్ త్రీ నిర్మాణాల జోరు... అండగా అధికారులు?**

**- గిరిజన చట్టాలు అక్రమ నిర్మాణదారులకు చుట్టాలు..**

**- అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి వాసు,మే 6(మీడియా టుడే):** కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవి పల్లి మండలంలో నేషనల్ హైవే రోడ్డు ప్రక్కన జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాల నిర్యాణం జోరుగా సాగుతుంది. అధికారుల అండదండలతో ఊపందుకుంది. గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ లక్ష్మీదేవి పల్లి పంచాయతీ పరిధిలో ప్రధాన రహదారి ప్రక్కన చాతకొండ రోడ్డులో అక్రమ జి ప్లస్ త్రీ నిర్మాణాలు మండల కార్యాలయం పక్కనే బహుళ అంతస్తుల నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.అక్రమ నిర్మాణాలని ఆపాల్సిన అధికారులు వారికి అండగా నిలుస్తూ జి ప్లస్ త్రీ నిర్మాణం పూర్తయ్యే వరకు సహకరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.అక్రమ నిర్మాణాలపై పూర్తి సమాచారాన్ని జర్నలిస్టులు అడగగా పంచాయతీ కార్యదర్శి, మండల ఎంపీఓ కాలయాపన చేయడం మరింత బలాన్నిస్తుంది.ఇంత పెద్ద అక్రమ నిర్మాణం జరుగుతున్న ఎంపీ ఓ కు కానీ పంచాయతీ కార్యదర్శి కానీ కనిపించ లేదా అనే సందేహం కలగక మానదు.జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణానికి సహకరించుతున్న ఎంపీఓ పంచాయతీ కార్యదర్శిల పై చర్యలు తీసుకోవాలనీ ప్రజలు కోరుతున్నారు. అనుమాతులు లేకుండా నిర్మాణం మొదలుపెట్టిన మొదలుకొని జి ప్లస్ త్రీ నిర్మాణం పూర్తికా వచ్చేవరకు అనగా కొన్ని నెలలుగా నిర్మాణం జరుగుతున్న అడ్డుకోకుండా నోటీసులు కూడా అందజేయకుండా ఏం చేస్తున్నట్టు సమాధానం లేని ప్రశ్న.ప్రధాన రహదారుల ప్రక్కనే జి ప్లస్ త్రీ నిర్మాణాలు కొనసాగుతున్న అధికారుల కంటపడకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది.ఇప్పటికైనా అధికారులు స్పందించి జి ప్లస్ త్రీ నిర్మాణాలను నిలుపుదల చేయవలసిందిగా స్థానికులు ప్రజలు కోరుతున్నారు.






# ఇంకుడు గుంతల నిర్మాణాలు పూర్తి చేయాలి..

**- పది ఎకరాలకు ఒక ఫామ్ పౌండ్ తప్పనిసరి..**

**- టెలి కాన్ఫరెన్స్ లో అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి వాసు ,మే 6(మీడియా టుడే): జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అన్నింటిలో ఇంకుడు గుంతల నిర్మాణాలు వారంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో పురోగతిలో ఉన్న ఇంకుడు గుంతల నిర్మాణం, పామ్ పౌండ్స్ నిర్మాణాలు ,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా ల పై అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవోలు, జిల్లా అధికారులతో కలెక్టర్ జితేష్ వి. పాటిల్ టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, వసతి గృహాలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలు తదితర అన్ని కార్యాలయాల్లో ఇంకుడు గుంతలు నిర్మాణాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. ప్రతి ఎకరానికి ఐదు ఇంకుడు గుంతలు అర ఎకరానికి మూడు ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఉండే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైతే వర్షం నీరు నిలువ ఉంటాయో గుర్తించి అటువంటి చోట ఎక్కువ ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలన్నారు. వర్షాకాలంలో ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టేలా ఇంకుడు గుంతల నిర్మాణాలు ఉండాలన్నారు. అయినా ఇంకుడు గుంతల నిర్మాణాలను లను పంచాయతీ సెక్రటరీలు జల్ సెంచెయ్ జన్ భాగీ దారి పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు. జెల్ స%శీ%చెయ్ జన్ భాగీదారి లో దేశంలోనే మొదటి స్థానంలో జిల్లాను నిలపాలని అధికారులు ఆదేశించారు.

### వ్యవసాయ భూములు 10 ఎకరాలకు ఒక నీటి కుంట తప్పనిసరి.

వచ్చేవారం నుండి వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలోని వ్యవసాయానికి యోగ్యమైన భూముల్లో నీటి కుంటల నిర్మాణానికి మార్కింగ్ పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మూడున్నర లక్షల ఎకరాల సాగు భూమి ఉన్నదని దానిలో పదో వంతు 34 వేల నీటి కుంటలు త్రవ్వకాలు చేపట్టాలని, 10 ఎకరాలకు ఒక నీటి కుంట తప్పనిసరిగా ఉండాల్సిందే అని కలెక్టర్ చెప్పారు. ఉపాధి హామీ సిబ్బంది వ్యవసాయ అధికారులు సమన్వయంతో నీటికుంటలకు మార్కింగ్ పూర్తి చేయాలన్నారు.ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా నీటి కుంటల నిర్మాణం చేపడతామని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ద్వారా నీటి కుంటల ఆవశ్యకత పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నీటి గుంటలో నిర్మించడం ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని చేపల పెంపకం చేపట్టవచ్చని తెలియజేయాలన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు ఉపాధి హామీ పథకం ద్వారా మునగ సాగు గురించి అవగాహన కల్పించాలన్నారు. మునగ సాగు చేసి విజయం సాధించిన రైతుల గురించి చెప్పాలన్నారు.




### ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల జాబితా ప్రక్రియ వేగవంతం చేయాలి...

జిల్లావ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా రూపకల్పన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు సంతకం చేసిన జాబితాను ప్రతిరోజు వార్డు, గ్రామ మరియు మండల స్థాయి నివేదికలను అందించాలన్నారు. పూర్తి అయిన జాబితాలను ఇన్చార్జి మంత్రి అనుమతి కొరకు ప్రతిరోజు పంపించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.టెలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవోలు, జిల్లా అధికారులు, తాసిల్దార్ లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయతీ సెక్రటరీలు ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహార వితరణ



**మీడియా టుడే మే 6(నేరేడుచర్ల)** లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో నిమ్మల పాండురంగారావు ఆర్థిక సహకారంతో మంగళవారం పేదలకు అల్పాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి పాల్గొని మాట్లాడుతూ, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం సేవలందించడంలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుండే సంస్థ అని అవసరం ఉన్న ప్రతి ఒక్కరికీ సేవలు అందించేందుకు క్లబ్ సభ్యులంతా తమ తోడ్పాటును అందించాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జోన్ చైర్పర్సన్ చల్ల ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు, పూర్వ అధ్యక్షులు ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి, క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్,లయన్స్ క్లబ్ సభ్యులు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, కీత కనకయ్య, ఉప్పల లక్ష్మారెడ్డి, చిలక రాజు శ్రీను, లాయర్ విశ్వనాథం, తక్కెళ్ళపల్లి నాగార్జున, మూలగుండ్ల వెంకటరెడ్డి, బసవకోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## కీసర మండల బిజెపి పార్టీ అధ్యక్షునిగా కోలా బాలరాజు యాదవ్

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: మే 06** కీసర మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడిగా కోల బాలరాజు యాదవ్ నియమితులయ్యారు. మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియామక ప్రకటనను మంగళవారం విడుదల చేశారు.ఈ సందర్భంగా బాలరాజు యాదవ్ మాట్లాడుతూ,బీకాం చదివి గత 23 సంవత్సరాలుగా ఆర్ఎస్ఎస్ సారథ్యంలో బీజేపీ పార్టీకి నిరంతర సేవలు అందించడం జరిగిందనీ,అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని మండల పరిధిలోని గ్రామాలలో బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.అనంతరం బీజేపీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.



## మున్సిపల్ సిబ్బంది వేతనాలు విడుదల చేయాలి

**నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి**

**పురపాలక సంఘం శాఖ కమిషనర్ కు వినతి**



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: మే 06** రెండు నెలలుగా నిలిచిపోయిన మున్సిపల్ సిబ్బంది వేతనాలు విడుదల చేయాలని కోరుతూ నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పురపాలక సంఘం శాఖ కమిషనర్, సలహాదారులు డైరెక్టర్ టి.కే. శ్రీదేవి కి మంగళవారం వినతి పత్రం అందజేశారు. విద్యుత్ దీపాలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని 3 వేల విద్యుత్ దీపాలు మంజూరు చేయాలని ఆయన కోరారు. సానుకూలంగా స్పందించిన పురపాలక సంఘం శాఖ కమిషనర్ మున్సిపల్ సిబ్బంది జీతాలు, వీధి దీపాలు వెంటనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, నక్క కిషోర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## జగిత్యాల మున్సిపల్ లో మరో అక్రమ మోటివేషన్

**జగిత్యాల మీడియా టుడే - మే 6** జగిత్యాల పట్టణంలోని కాజీపుర కు చెందిన మహమ్మద్ జాఫర్ ఉద్దీన్ తన భార్యకు సంబంధించిన ఇంటి మోటేషన్ ని తమ అనుమతి లేకుండా అక్రమంగా చేశారని దానిని రద్దు చేయడమే కాకుండా అక్రమంగా మోటేషన్కు సహకరించిన వారిపై అక్రమముటేషన్ చేసుకున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పళ్ళుమార్లు మున్సిపల్ ఆఫీస్ చుట్టూ తిరిగిన ఫలితం లేకపోవడంతో విసిగి ఈరోజు మున్సిపల్ కార్యాలయంలో అధికారులను నిలదీయడంతో మున్సిపల్ ఉద్యోగి జాఫర్ ఉద్దీన్ ను తోసివేయడం వలన జాఫర్ అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో అతనిని హుటాహుటిన జగిత్యాల లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు బాధితుడి భార్య మాట్లాడుతూ పలుమార్లు మున్సిపల్ అధికారుల చుట్టూ తిరిగిన తమకు న్యాయం జరగడం లేదని కమిషనర్ తమ దగ్గర ఉన్న ఆధారాలను చూసి అక్రమానికి పాల్పడిన వ్యక్తికి నోటీసులు పంపించినప్పటికీ క్రింది స్థాయి అధికారులు అక్రమానికి పాల్పడిన వ్యక్తికి సహకరిస్తున్నారని నిలదీయడంతో తన భర్తను దాడి చేసే ప్రయత్నం చేశారని విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు..

## మైనర్ల వాహనాలు నడపవద్దు



**జగిత్యాల మీడియా టుడే - మే 6** జగిత్యాల పట్టణ పోలీసు మరియు రవాణా శాఖా వారు సంయుక్తంగా మైనర్ లు బండి నడుపుతుండటం పై దాదాపు గా 50 మంది మైనర్ వాహన చోదకులను పట్టుకొని కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇ సందర్భంగా ఆర్టీవో ఇన్స్పెక్టర్ ప్రేమల మాట్లాడుతూ మైనర్ లు వాహనాలు నడపరాదు అని 18 సంవత్సరాలు నిండని వారు వాహనం నడపకూడదని 18 సంవత్సరాల నిండిన తర్వాత డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్న తర్వాతనే వాహనాలు నడపాలని అన్నారు . పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సూరం వేణుగోపాల్ మాట్లాడుతూ మైనర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపరాదు అని ఒకవేళ నడిపినట్లు అయితే ఏమైనా ప్రమాదాలు సంభవించి ప్రాణా నష్టం జరిగితే అరెస్టు చేయడమే కాకుండా జైలు శిక్ష కూడా పడుతుంది మీకే కాకుండా మీ తల్లిదండ్రులు కూడా శిక్షార్హులు కాబట్టి ఇకపై ఎప్పుడు కూడా మైనర్లు వాహనాలు నడప రాదని ఒకవేళ 18 సంవత్సరాలు నిండిన యెడల డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకొని వాహనాలు నడపాలని లేనిచో చట్టరీత్యా చర్యలు తీసుకోవడమే కాకుండా వాహనాలు సీజ్ చేయబడతాయని ఇకపై ఇలాంటివి లాంటి జరగకుండా చూసుకోవాలని మైనర్ నుండి పట్టుకున్న వాహనాలను ఎంవి ఐ ఆక్ట్ సెక్షన్ 180 ప్రకారం అట్టి వాహన యజమానులు శిక్ష అర్హులు అని పట్టణ సి ఐ పేర్కొన్నారు

## పరామర్శ...



**రాయికల్-మీడియా టుడే-మే 6:** రాయికల్ మండలం సింగరావుపేట్ గ్రామనికి చెందిన గాజర్ల రాకేష్ గత కొద్దీ రోజుల నుండి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ మంగళవారం మృతి చెందగా...బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వారి స్వగృహంలో పరామర్శించారు. వీరి వెంట నాయకులు మాజీ సర్పంచ్ రాము, మోఖీద్, రాజలింగం రవి తదితరులున్నారు.

## పగటి వెలుగులు...

### - మారని మున్సిపల్ తీరు



**రాయికల్- మీడియా టుడే-మే 6:** రాయికల్ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల పట్టణంలో పగటి వరకు వీధి దీపాలు వెలుగటంతో విద్యుత్ వృధా అవుతోంది. జగిత్యాల రోడ్డులో గల కొమురం భీమ్ విగ్రహం వద్ద గల హైమస్ లైట్లు పగటి వరకు వెలుగుతూనే ఉంటున్నాయి. వీటితో పాటు ఇందిరానగర్ కాలనీ వరకు విద్యుత్ దీపాలు వెలుగుతున్నాయి. సకాలంలో లైట్లు ఆర్పి విద్యుత్ వృధా కాకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## నూతన నియామకం...



**రాయికల్-మీడియా టుడే-మే 6:** రాయికల్ పట్టణానికి చెందిన బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుర్మా మల్లారెడ్డిని మంగళవారం బిజెపి పట్టణ అధ్యక్షులుగా నియమించినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పట్టణ అధ్యక్షులుగా నియమించిన జిల్లా అధ్యక్షుడు యాదగిరిబాబు, మాజీ అధ్యక్షులు మొరపల్లి సత్యనారాయణ రావు, ఎంపీ ధర్మపురి అరవింద్, నియోజక వర్గ ఇంచార్జీ భోగ శ్రావణికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పట్టణ మాజీ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి, సీనియర్ నాయకులు, యువ మోర్చ,కిసాన్ మోర్చ, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తానని అన్నారు. మల్లారెడ్డిని పలువురు నాయకులు అభినందించారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో ‘ఉచితంగా దరఖాస్తులు’ సమర్పించవచ్చు.

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.



**మెదక్ మీడియా టుడే స్టాఫ్ రిపోర్టర్. 06.05.2025:** భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు భూభారతి చట్టం అమలులో భాగంగా..రెవెన్యూ సదస్సుల నిర్వహణకు.. పైలెట్ ప్రాజెక్టుగా చిలిపిచేడ్ మండలం ఎంపికైన విషయం విధితమే ఈ నేపథ్యంలో మంగళవారం చిల్పిచేడ్ మండలం. బండ పోతుగల్ లో జరుగుతున్న రెవెన్యూ సదస్సు ల నిర్వహణ తీరునుఆర్డీవో మైపాల్ రెడ్డి, తాసిల్దార్ తో కలిసి కలెక్టర్ స్వయంగా పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి చట్టం అమలులో భాగంగా భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు సమర్పించాలన్నారు. గతంలో ప్రజలు తహసీల్దార్,ఆర్డీఓ లేదా కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు అధికారులు స్వయంగా గ్రామాలకే వచ్చి ప్రజల సమస్యలను స్వీకరిస్తున్నారని తెలిపారు.ఈ సదస్సు ల ద్వారా రెవిన్యూ అధికారులకు క్షేత్ర స్థాయిలో ఎవరెవరికి ఎలాంటి భూ సమస్య లు ఉన్నాయో అవగాహన వస్తుందన్నారు అధికారులు దరఖాస్తులను పరిశీలించి, వేరిఫికేషన్ ద్వారా అర్హతను నిర్ధారించిన తర్వాత వారికి సంబంధిత ఉత్తర్వులు జారీ చేస్తారని తెలిపారు.ఈ రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు పూర్తిగా ఉచితంగా స్వీకరించబడతాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఉదయం 9 :00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు అధికారులు గ్రామంలోనే అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.అందరూ దరఖాస్తు ఫారమ్‌ను సమర్పించాలన్నారు. ఫారమ్ నింపడంలో ఎలాంటి సందేహాలు ఉంటే, సహాయం కోసం ప్రత్యేక సహాయ కేంద్రం ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే అన్ని మండలాల్లో భూ భారతి చట్టం గురించి అవగాహన కల్పించామని గుర్తు చేశారు.ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు,వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్–బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని తెలిపారు.

పైలెట్ మండలంలోని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు పూర్తయ్యాక, జిల్లాలోని మిగతా అన్ని మండలాలలో జూన్ మొదటి వారం లో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామని అన్నారు.

అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే పాయం జన్మదిన వేడుకలు.



**పినపాక నియోజకవర్గం ప్రతినిధి వాసు ,మే 6(మీడియా టుడే):** ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం (ప్రజా భవన్) లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పుట్టిన రోజు వేడుకలను నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ మండలాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు నాయకులు, ప్రభుత్వ అధికారులు తరలివచ్చారు.నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావడతో క్యాంపు కార్యాలయం కిక్కిరిసి పోయింది.పాయం జన్మదినం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చరవాణి ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

**ఆలయాల్లో ప్రత్యేక పూజలు, సన్మానాలు, కేక్ కటింగులు...**



**అభిమానుల రక్తదానం.**

ఎమ్మెల్యే పాయం పుట్టినరోజు సందర్భంగా గుట్టమల్లారం ఆంజనేయ స్వామి దేవాలయంలో అర్చకులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పండితుల ఆధ్వర్యంలో ఆశీర్వదించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందించారు.అనంతరం పలువురు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ ప్రజలు తనపై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, భగవంతుడి ఆశీస్సులు, ప్రజల అండదండలతో నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. .తన జన్మదిన వేడుకలు సందర్భంగా రక్తదానం చేసిన అభిమానులకు, నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన



నాయకులకు, మహిళ నాయకులకు,అనుబంధ సంఘాల నాయకులకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంఘాల నాయకులు,కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు, అభిమానులకు, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినకి నవీన్,గోడిశాల రామనాథం ,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి ,టౌన్ అధ్యక్షులు, శివ సైదులు ,మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య ,అన్ని మండలాల మండల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల చేతిలో.. ‘మన దేశ భవిష్యత్తు దాగి ఉంది’

-చిన్నపిల్లల భవిష్యత్తు అంగన్వాడీ టీచర్లపై ఆధారపడి ఉంది.

-తొలి ఒడి అమ్మ ఒడి. మలిఒడి అంగన్వాడి బడి.

-అంగన్వాడి సెంటర్స్ లలో క్రమశిక్షణ ఉన్నత విలువలు కలిగిన విద్య మీ సొంతం.

-ఎడ్యుకేషన్ వాలంటరీ కార్యక్రమంలో టెక్ ఎఫ్ఎంసి ఇంటర్నేషనల్ ఆయిల్ అండ్ మైనింగ్ కంపెనీ వారి సేవలు అభినందనీయం మంత్రి ధనసరి అనసూయ (సీతక్క),





**మెదక్ మీడియా టుడే స్టాఫ్ రిపోర్టర్. 06.05.2025:** మనోహరాబాద్ మండలం శుభం ఫంక్షన్ హాల్లో ప్రీ ప్రైమరీ యాన్యువల్ డే గ్రాడ్యుయేషన్ సెలబ్రేషన్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి. పంచాయతీరాజ్ %డ% గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడి సెంటర్స్ లలో పోషకాహారం చిన్నపిల్లలకు క్రమశిక్షణ నైతిక విలువలు, కూడిన విద్యా బోధన అంగన్వాడి సెంటర్స్ తోనే సాధ్యపడుతుందని పంచాయతీరాజ్ %డ% గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), తెలిపారు. మనోరాబాద్ మండలం శుభం ఫంక్షన్ హాల్ లో అంగన్వాడి ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ శర్మని సభలో మంత్రి సీతక్క , జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, ఇన్చార్జి అదనపు కలెక్టర్ భుజంగరావు ,మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి , గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, డి డబ్ల్యుఓ హైమావతి, ఎలక్షన్ రెడ్డి జెడి విశా లాక్షి, సంబంధిత ఐసిడిఎస్ సిడిపివోలు, అంగన్వాడి టీచర్లతో కలిసి మంత్రి సీతక్క పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిన్నారులు తమ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అంతకు ముందు అంగన్వాడీ టీచర్లు ఏర్పాటు చేసిన స్టాలు, చార్టర్లను పరిశీలించారు. అనంతరం టేక్నిప్ ఎఫ్ఎంసీ ఇండియా సంస్థ స్పాన్సర్ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్లను, మెమోంటోలను మంత్రి అందించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్స్ ప్రీ ప్రైమరీ స్కూల్స్ గా మార్చుకొని అంగన్వాడీలను మరింత ప్రోత్సహించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ అందరికీ స్పాన్సర్షిప్ తో ముందుకు వచ్చిన టెక్ ఎఫ్ఎంసి (ఆయిల్ అండ్ మైనింగ్ కంపెనీ) అభినందనలు తెలిపారు. పిల్లల సృజనాత్మకత, వెలికి తీసి వారి ప్రతిభా పాట వాళ్లకు పదును బెట్టి తయారుచేసిన ఎగ్జిబిషన్ చూపరులను ఆకట్టుకుంది మంత్రి సీతక్క తెలిపారు. పిల్లలకు ఆడుతూ, పాడుతూ పిల్లల విద్యా బోధన పిల్లలు అంతర్ సౌందర్యం బాహ్య సౌందర్యం కలిగి ఉండటం గొప్ప విశేషం మొక్కై వంగనిది మానై వంగునా అనే సామెతను దృష్టిలో పెట్టుకుని పిల్లలకు చిన్నప్పటినుండి క్రమశిక్షణ ఉన్నత విలువలు గలన విద్యాబోధన అందించాలన్నారు. పిల్లలను అంగన్వాడీలలో చేర్పించండని, వారికి కార్పొరేట్ ప్రీ స్కూల్లకు దీటుగా తమ ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా చదువు చెప్పించడానికి కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే అంగన్వాడీ కేంద్రాలలో 57 రకాల ఆట వస్తువులను, గర్భిణీ స్త్రీల కోసం బెంచీలు, అవసరమైన పోషకాహారాన్ని అందిస్తున్నామన్నారు. అంతే కాకుండా చిన్నారులకు అవసరమైన పోషకాహారం కోసం సైంటిస్ట చేత బాలంమృతం తయారు చేయిస్తున్నాం అన్నారు. అంతే కాకుండా వారి ఆరోగ్య సంరక్షణ తదితర వాటిని కల్పిస్తున్నారు. తమ ప్రభుత్వం ప్రజాశ్రేయస్సు కోసం పాటుపడుతుందన్నారు. అంగన్వాడి సెంటర్స్ లలో పిల్లలను క్రమశిక్షణ నేర్పిస్తూ నాణ్యమైన పోషకాహారం అందిస్తూ అన్ని రంగాలలో వారు అద్భుతంగా రానిస్తుంటే ఆనందం వెలకట్టలేదని చెప్పారు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ పాఠశాలలో రూపుదిద్దుకోవడం శుభ పరిణామంగా పేర్కొన్నారు అంగన్వాడి టీచర్ను గతంలో ఎన్నడు లేని విధంగా నెల రోజులు సెలవులు మంజూరు చేశామని వారికున్న డిమాండ్ల సాధనకు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చర్యలు చేపడతామన్నారు పిల్లలు శారీరక ఎదుగుదల మానసిక పరివర్తత నైతిక విలువలతో సత్ప్రవర్తన గలిగిన వారీగా తీర్చిదిద్దాలని తెలిపారు.బాలామృతం అధిక పోషక విలువలతో కూడిన వాటిని అందించడానికి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంత్రివర్యులకు పూల బొకేతో స్వాగతం పలికారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్స్ లలో పోషకాహారం - గుణాత్మక విద్య , ప్రీ ప్రైమరీ యాక్టివిటీ సమర్థవంతంగా అమలు అవ్వాలని అంగన్వాడి సెంటర్స్ లలో మంచి టీచింగ్ చిన్న పిల్లలకు టేబుల్స్ లెర్నింగ్ నెంబర్స్ ఆల్ఫాబెట్స్ ఇవన్నీ విజయవంతంగా అమలవుతున్నాయని చెప్పారు. అంగన్వాడీ టీచర్స్ కు ఒక మంచి కార్యక్రమాన్ని వారికి ఇస్తున్నామని టెన్త్ పాస్ అయిన పిల్లలను ఇంటర్మీడియట్లో జాయిన్ చేసే విధంగా చర్యలు తీసుకునేటట్లు చూడాలన్నారు . పోషకాహార రహిత అంగన్వాడి సెంటర్ల గా రూపుదిద్దుకునేలా చర్యలు చేపట్టాలన్నారు ఇంత మంచి కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నందున అంగన్వాడీ టీచర్స్ కు ఎఫ్ఎంసీ టెక్ వాలంటీర్ సంస్థకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కమిషన్ల పాపం.. కాంట్రాక్టర్లకు శాపం

- గోవిందుడికే శఠగోపం..
- 1600 కోట్ల టీటీడీ ఇంజనీరింగ్ పనుల్లో అవినీతిపై విజిలెన్స్ విచారణ
- కాంట్రాక్టర్లకు బిల్లులు నిలిపేయాల్సిందిగా ముఖ్యమంత్రి ఆదేశం
- 15% కమిషన్లు తిరిగి రాబడితేనే పనుల అప్పగింత
- ఇప్పటికే 275 కోట్లు విడుదల చేసిన ఇఓపై సీఎం ఆగ్రహం

తిరుమల తిరుపతి దేవస్థానంలో కీలకమైన ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 1600 కోట్ల రూపాయల నిర్మాణాలకు గాను చెల్లించాల్సిన బిల్లులు వెంటనే నిలిపివేయాలని టిటిడి నిర్ణయించడంపై పెద్ద ఎత్తున దుమారం చెల రేగుతోంది. దీనికి సంబంధించి కాంట్రాక్టర్లు లబోదిబోమంటున్నారు. గత ప్రభుత్వ పెద్దలకు కమిషన్ రూపంలో చెల్లించుకున్న సొమ్ము వ్యవహారం వారికి ఇప్పుడు పెద్ద సంకటంగా తయారయింది. ఆకమిషన్ల వ్యవహారంపై నిజాలు నెగ్గ తేల్చాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. విచారణలో నిగ్గు తేల్చితే తప్ప తిరిగి పనులు అప్పగించడం కానీ లేదా బిల్లులు చెల్లించడం కానీ కుదరదని టీటీడీ షరతులతో కూడిన నిబంధనలు విధించడంతో ఇప్పుడు ఏం చేయాలో పాలు పోక కాంట్రాక్టర్లందరూ దిక్కుతోచని స్థితిలో పడ్డారు.సౌకర్యాల పేరుతో భక్తుల కానుకల్ని కాంట్రాక్టర్ల వద్ద నుంచి కమిషన్ల రూపంలో కాజేసిన గత వైసిపి పెద్దల బాగోతాన్ని బయటపెట్టి నిజాలను నిగ్గు తేల్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించింది. గత ప్రభుత్వ హయాంలో టీటీడీ బోర్డు చైర్మన్ గా పని చేసిన భూమన కరుణాకర్ రెడ్డి, వై వి సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డి లు కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడ్డారని వచ్చిన ఆరోపణలపై విజిలెన్స్ విచారణకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. తమ వద్ద నుండి 15% కమిషన్లు తీసుకున్న తర్వాతే టెండర్ పనులు అప్పగించారని స్వయంగా కాంట్రాక్టర్లే గత ప్రభుత్వ పెద్దలపై టిటిడి పాలకమండలికి ఇటీవల ఫిర్యాదు చేయడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. దీనిపై స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల సచివాలయంలో టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో శ్యామల రావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి తదితరులతో సమీక్ష జరిపిన సందర్భంలో టీటీడీకి కొన్నిస్పష్టమైన ఆదేశాలుజారీ చేశారు. సుమారు 1600 కోట్ల రూపాయల టీటీడీ ఇంజనీరింగ్ పనులలో 15 శాతం కమిషన్లుగా తీసుకుని హడావిడిగా పెద్ద ఎత్తున భారీ నిర్మాణాలు చేపట్టారని వచ్చిన ఆరోపణలపై విజిలెన్స్ విచారణ జరిపి దోషులను చట్టపరంగా శిక్షించాలని ఆదేశించారు. అంతేకాకుండా ప్రభుత్వాన్ని సంప్రదించకుండా ఈ పనులకు సంబంధించి 275 కోట్ల రూపాయలు గత నెలలో గుత్తేదారులకు విడుదల చేసినవ్యవహారంపై టీటీడీ ఈవో శ్యామలరావు పై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.పాలకమండలితో సమన్వయం లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించవద్దంటూ సున్నితంగా మందలించారు. గత పాలకమండలి చైర్మన్ కరుణాకర రెడ్డితో అంటకాగుతూ ఇష్టారాజ్యంగా నిధులను విడుదల చేసిన టిటిడి ముఖ్య గణాంక అధికారి బాలాజీ వివాదాస్పద వ్యవహార శైలిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిందిగా టిటిడి ఈఓ ను ఆదేశించారు. దేవుడి సొమ్ము దిగమింగుతున్న వారు ఎంతటి వారైనా వదిలి పెట్టాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. దీంతో ఇప్పటికే నిర్మాణంలో ఉన్న తిరుపతిలోని రెండు గోవిందరాజ సమి సత్రాలు, స్విమ్స్ సమీపంలోని పద్మావతి చిన్నపిల్లల ఆసుపత్రి, తిరుమలలోని పీఏసీ 5, మొత్తం ఆరు నిర్మాణాల పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం నిలిపివేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యలో బిల్లుల నిలిపివేతకు సంబంధించిన కాంట్రాక్టర్లందరూ వారం క్రితం సమావేశమయ్యారు. టీటీడీ ఈవో శ్యామలరావు ను కలిసి బిల్లుల నిలుపివేతపై పునసమీక్షించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. చైర్మన్ బిఆర్ నాయుడుపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. దీనిపై వారు కాంట్రాక్టర్లకు సమాధానం ఇస్తూ విజిలెన్స్ విచారణ పూర్తయిన తర్వాత ప్రభుత్వ ఆదేశాలు వచ్చేవరకు దీనిపై ముందుకెళ్లే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. ఈ విషయంపై నేరుగా ముఖ్యమంత్రినే కలిసి పరిస్థితిని వివరించాల్సిందిగా కాంట్రాక్టర్లకు సూచించారు. గత ప్రభుత్వ హయాంలో కమిషన్లు పొందిన పెద్దల వద్దకే వెళ్లి మీరిచ్చిన కమిషన్లు మీరు వెనక్కి తీసుకోండి.. లేదా కమిషన్లు ఇచ్చినంత సొమ్ము తిరిగి దేవుడు హుండీలో సమర్పించండి.అప్పటికి గానీ భక్తుల కానుకలకు భగవంతుడి సొమ్ముకు న్యాయం జరగదు అంటూ టీటీడీలో అధికార వర్గాలు కాంట్రాక్టర్లకు డిమాండ్లతో కూడిన చతురోక్తులు విసురుతున్నారు..

## చెత్త తరలించు వాహనాల మరమ్మతులు చేపట్టి కార్మికుల ప్రాణాలు కాపాడండి

స్థానిక సమస్యలు పరిష్కరించడంలో అధికారుల నిర్లక్ష్యం విడనాడాలి




**బద్వేలు** మున్సిపల్ ఉద్యోగ –కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బద్వేలు మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పాత మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి తమ నిరసనను తెలిపారు.ఈ సందర్భంగా యూనియన్ కోశాధికారి కాలువ శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నప్పటికీ మున్సిపల్ కార్మికులకు గత సమ్మె కాలంలో ఇచ్చిన వాగ్దానాలకు జీవోలు జారీ చేయకపోగా, ప్రస్తుతం ఉన్న ఆప్కాస్ సంస్థను సైతం రద్దుచేసి ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించాలనుకోవడం దుర్మార్గమని, అటువంటి చర్యలను విరమించుకొని కార్మికులను పర్మినెంట్ చేయాలని స్థానిక మున్సిపాలిటీలో చెత్త తరలించే వాహనాలను పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయించి వాహనాలపై పని చేస్తున్న కార్మికుల ప్రాణాలను కాపాడాలని, వాహనాలకు ఇన్సూరెన్సులు పూర్తిస్థాయిలో చేయాలని, గత సమ్మె కాలపు వేతనం మంజూరు చేయాలని, కార్మికులకు రక్షణ పరికరాలు అందించాలని,పట్టణ అవసరాలకు అనుగుణంగా పారిశుధ్య వాహనాలను సమకూర్చాలని, చనిపోయిన కార్మికులకు ఎక్స్గ్రేషియాలు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, సిబ్బందిని పెంచాలని పలుమార్లు అధికారులకి తెలియజేసినప్పటికీ సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని ఇప్పటికైనా కార్మికుల సమస్యలను పరిష్కరించుటకు నిర్లక్ష్య వైఖరిని విడనాడి సమస్యలు పరిష్కరించాలని లేనియెడల రానున్న కాలంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ కె. నాగేంద్రబాబు, యూనియన్ అధ్యక్షులు పులి శాంప్రవీణ్, ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు, దియ్యాల దేవమ్మ, ప్రధాన కార్యదర్శి దియ్యాల నాగేంద్రబాబు, కార్యదర్శులు బద్వేల్ ప్రవీణ్ కుమార్, నాగరపు సత్యరాజు, కమిటీ సభ్యులు ఇండ్ల చంద్రశేఖర్,పద్మిశెట్టి రామయ్య,పి.పి.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వభారతి హై స్కూల్ పదవ తరగతి విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే..




**గోదావరిఖని** గోదావరిఖనిలోని స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం నాడు గోదావరిఖని విశ్వ భారతి పాఠశాల కు చెందిన 10వ తరగతిలో అత్యధిక మార్పులు తెచ్చుకున్న విద్యార్థులకు దానికి ఎమ్మెల్యే మక్కా సింగ్ రాజ్ ఠాకూర్ విద్యార్థులకు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరంలో 582 మార్కులతో టాప్ స్కోరర్గా నిలిచిన విద్యార్థులను మరియు 500 పై చిలుకు మార్కులు సాధించిన వారిని అభినందించారు. విద్యార్థులు రానున్న రోజుల్లో ఉన్నత స్థానాల్లో చేరాలని, సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యారంగంలో ఇటువంటి విజయాలు ప్రతి విద్యార్థిలోనూ నూతన ఉత్సాహాన్ని నింపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ, వారికీ మరింత సహకారం అందించాలని నిర్ణయించారు.

# శ్రీవారి మెట్టు నడక మార్గంలో భక్తుల నిలువు దోపిడి

- అందిన కాడికి దోచేస్తున్న ఆటోవాలాలు
- భక్తుల ప్రాణాలకు కరువైన భద్రత
- చోద్యం చూస్తున్న ఆర్టీసీ అధికారులు
- నష్ట నివారణ చర్యలు చేపట్టిన టీటీడీ చైర్మన్
- భక్తులకు అందుబాటులో ఎలక్ట్రికల్ ఉచిత బస్సులు




తిరుమల వెంకన్న పై భక్తి విశ్వాసాలతో పదో..పరకో కానుకలు కూడబెట్టి కాలినడకన కొండెక్కుదామని వస్తున్న శ్రీవారి భక్తులు ఆ కొండ చేరక ముందే తిరుపతిలోనే నిలువు దోపిడీకి గురవుతున్నారు. తిరుపతి రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల నుండి శ్రీవారి మెట్టు మార్గానికి చేరుకునేందుకు వేలాది రూపాయలు వసూలు చేస్తూ ఆటోవాలాలు భక్తులను నిలువునా ముంచుతున్నారు. పైగా పోటీలు పడుతూ ఆటోలను అత్యంత వేగంగా నడుపుతూ భక్తుల ప్రాణాలకు భద్రత లేకుండా చేస్తున్నారు. రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్ ల నుండి భక్తులు వెలుపలికి రాగానే ఆటో డ్రైవర్లు కొండకు నడిచి వెళతారా.. అయితే మేమే దర్శనం టికెట్లు కూడా తీసిస్తాం అంటూ యాత్రికులను మభ్యపెట్టి, ఒక్క ఆటోలో 5 నుండి 8 మందిని ఎక్కించుకొని వారి వద్ద ఐదు నుండి ఎనిమిది వేల రూపాయల వరకు చార్జీలు వసూలు చేస్తున్నారు. తీరా శ్రీవారి మెట్టు ప్రాంతం వద్ద భక్తులను వదిలేసి ఉచిత టైం స్లాట్ టోకన్ల జారీ మధ్యలో ఇస్తున్నారు తీసుకోండి.. అంటూ మెల్లగా జారుకుంటున్నారు. వాస్తవానికి టిటిడి ఇక్కడ ప్రతిరోజు 5000 మందికి ఉచిత దర్శన్ టోకెన్లు జారీ చేస్తుంది. కానీ దాదాపు పదివేల మంది భక్తులు ప్రతినిత్యం ఈ మార్గం ద్వారా తిరుమలకు కాలినడకన వస్తున్నారు. ఈ అవకాశాన్నివినియోగించుకుంటున్న ఆటోవాలాలు తామే దర్శనం టికెట్లు తీసిస్తామంటూ యాత్రికులను మోసం చేస్తున్నారు. భక్తులు ఆటోవాలాల మాటలకు మోసపోయి దర్శన టికెట్లు కూడా కలిపి ఆటో చార్జీలు చెబుతున్నారేమో అనుకుని వారికి వేలాది రూపాయలు అప్పనంగా ఇచ్చేస్తున్నారు. తీరా శ్రీవారి మెట్టు చేరుకున్న తరువాత కానీ వారికి అసలు వాస్తవం బోధపడడం లేదు. అప్పటికి మోసపోయామని తెలుసుకున్న యాత్రికులు ఏమి చేయలేక ఉసూరుమంటున్నారు. ఎక్కువగా ఉదయం నాలుగు గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీవారి మెట్టు మార్గానికి రావడానికి భక్తులు అధికంగా వస్తున్నారు. అలిపిరి నుండి తిరుమల కు వెళ్లే కాలినడక మార్గంలో భక్తులకు నాలుగు నుండి ఐదు గంటల సమయం పడుతుంది. అదే శ్రీనివాస మంగాపురం కు సమీపంలోని శ్రీవారి మెట్టు మార్గం ద్వారా తిరుమలకు నడక మార్గం అత్యంత తక్కువగా 45 నిమిషాల నుండి గంట సమయంలోపుగానే చేరుకునే అవకాశం ఉండడంతో ఎక్కువగా భక్తులు ఈ మార్గం నుండి తిరుమల కు చేరుకోవడానికే ఉత్సాహం చూపిస్తారు.బస్టాండ్ రైల్వే స్టేషన్ ల నుండి శ్రీవారి మెట్టు మార్గానికి కపిల్ తీర్థం అలిపిరి మీదుగా చేరాలంటే 20 కిలోమీటర్ల దూరం ఉంది. ఇక్కడికి మహా అయితే వంద రూపాయలు ఛార్జ్ కూడా ఉండదు. కానీ ఆర్టీసీ అధికారులు పట్టించుకోకుండా ఈ రూట్లో బస్సులే నడపడం లేదు. గతంలో ఈ మార్గంలో టీటీడీ ఒకటి రెండు ఉచిత బస్సులు నడిపినప్పటికీ అది కాస్త రాను రాను అటకెక్కిపోయింది.

అనేక ఏళ్లుగా సంస్థలు తిష్ట వేసిన టిటిడి ట్రాన్స్పోర్ట్ విభాగం అధిపతి నేరుగా ప్రైవేటు వాహనాల యజమానులతో కుమ్మక్కై నెలవారి మామూళ్ల వసూళ్లకు అలవాటు పడి టీటీడీ వాహనాలను భక్తులకు అందుబాటులోకి లేకుండా చేశారని విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ఓవైపు అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ మరోవైపు నిర్లక్ష్యంగా ఆటోలు నడపడంతో ప్రమాదానికి గురై పలువురికి గాయాలు ఆయిన సందర్భాలు చోటు చేసుకున్నాయి. నాలుగు రోజుల క్రితం తిరుపతి బస్టాండ్ నుంచి శ్రీవారిమెట్టు వరకు భక్తులు వద్ద 4వేల రూపాయలు తీసుకుని వేగంగా వస్తూ ఆటో ప్రమాదానికి గురైంది. ముందు వెళుతున్న వాహనాన్ని తప్పించబోయి జీపును ఢీకొట్టింది ఆటో... దీంతో ఆటోలో ఉన్నప్రయాణికులకు గాయాలయ్యాయి. బెంగళూరు కు చెందిన రమణ నాయక్ కు తీవ్రగాయాలయ్యాయి. గాయపడిన వారిని పోలీసులు తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. భక్తులకు అందుబాటులో ఉచిత ఏసి బస్సులు శ్రీవారి మెట్టు మార్గం లో భక్తులు ఇలా నిలువు దోపిడీకి గురవుతున్న వ్యవహారంపై ఫిర్యాదులు అధికం కావడంతో ఎట్టకేలకు టీటీడీ నష్ట నివారణ చర్యలు చేపట్టింది. ఆటోవాలాల దోపిడీకి అడ్డుకట్ట వేయడానికి టిటిడి స్వయంగా ఎలక్ట్రికల్ ఏసి బస్సులను ఉచితంగా నడపాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రతి అరగంటకోసారి భక్తులకు అందుబాటులో ఉండేలా ఎలక్ట్రికల్ ఉచిత బస్సులను తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ రైల్వే స్టేషన్ల నుండి శ్రీవారి మెట్టు వరకు నడపడానికి చర్యలు తీసుకుంటున్నారు. వెంటనే భక్తుల కోసం పది ఎలక్ట్రికల్ బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని భావించి, టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు ఈ అంశంపై ఇప్పటికే ఎలక్ట్రికల్ బస్సులు తయారు చేసే సంస్థ ప్రతినిధులతో మాట్లాడారు. ఒక్కో బస్సు కొనుగోలుకు 1.28 కోట్ల రూపాయలు ఖర్చు అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. మొదటి దశగా కనీసం 10 బస్సులను కొనుగోలు చేయాలంటే 13 కోట్ల రూపాయలు ఖర్చు అయ్యే అవకాశం ఉందని అంటున్నారు. అయితే టీటీడీకి భారం లేకుండా,వీటిని దాతల ద్వారా కొనుగోలు చేయించి భక్తులకు ఉచితంగా అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. కుదరకపోతే టీటీడీ స్వయంగా కొన్ని బస్సులను కొనుగోలు చేసి అయినా భక్తులకు సౌకర్యాలు కల్పించాలని భావిస్తున్నారు. దీంతోపాటుగా భక్తులను దోపిడీ చేస్తున్న ఆటోలపై చర్యలు తీసుకోవాల్సిందిగా ట్రాన్స్పోర్ట్ అధికారులకు టిటిడి ఉన్నతాధికారులు సూచించనున్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు చొరవతో రేషన్ షాప్ ప్రారంభం



**కమాన్ పూర్** కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల ములకలపల్లి లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి చొరవతో రేషన్ షాపు ప్రారంభమైందని కాంగ్రెస్ నాయకులు తీగల రాజయ్య గౌడ్ తెలిపారు. కాగా ముల్కలపల్లి వాసులు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న జూలపల్లి గ్రామానికి వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకునేవారు. దీంతో తీగల రాజయ్య తో పాటు ముల్కనపల్లి వాసులు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ద్వారా జిల్లా పౌర సరఫరాల అధికారికి దృష్టికి మరియు తహసిల్దార్ వాసంతికి వెంటనే ములకలపల్లి లో రేషన్ షాపు ఏర్పాటు చేయాలని సంబంధిత డీలర్ కు తెలియజేయడంతో మంగళవారం రోజున ముల్కలపల్లి వాసులకు రేషన్ బియ్యాన్ని గ్రామంలో లబ్ధిదారులకు సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో బోలెపల్లి దశావతారం గౌడ్ గాజుల సతీష్ తాళ్లపల్లి శ్రీనివాస్ మోత్కూరి కుమార్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కాగా తమ గ్రామంలో రేషన్ షాపు ఏర్పాటు చేయడంలో ప్రముఖ పాత్ర వహించిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు ,జిల్లాకలెక్టర్ కోయ శ్రీహర్షకు, పెద్దపల్లి జిల్లా పావురా సరఫరాల అధికారి రాజేందర్ కు, కమాన్ పూర్ తహసిల్దార్ ముస్త్యాల వాసంతి లకు తీగల రాజయ్య తో పాటు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామీణ ప్రాంతాల్లోని గొలుసు రోడ్లకు మహర్దశ

- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు




**పెద్దపల్లి** ఎలిగేడు మండలంలోని శివపల్లి గ్రామం నుండి నర్సయ్యపల్లి ఎస్.సి. కాలనీ వరకు బి.టి రోడ్డు నిర్మాణం కోసం సి.ఆర్.ఆర్ గ్రాంట్ ద్వారా రూ.2,40,00,000 నిధులతో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు నిర్మించడం ద్వారా ఆయా ప్రాంతాల అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఇందుకోసమే గొలుసు రోడ్లను గుర్తించి అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే శివపల్లి నుండి సుల్తాన్ పూర్ రోడ్డును కూడా అభివృద్ధి చేయనున్నట్టు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లు చెడిపోకుండా కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎలాంటి కటింగులు లేకుండా పెద్దపల్లి నియోజకవర్గంలో వడ్ల కొనుగోళు ళ్ల సాఫీగా జరుగుతున్నాయని చెప్పారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుం దని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంట్రాక్టర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ నడిబొడ్డున భారీ వాహనాలతో సిమెంట్ దిగుమతులు

- ట్రాఫిక్ జామ్. వాహనదారులకు ఇక్కట్లు..




**జమ్మికుంట** అసలే ఇరుకైన రోడ్డు అందులో పెద్ద పెద్ద లారీలతో సిమెంటు దిగుమతులు. ప్రయాణికులకు తీవ్ర ఇక్కట్లు, ట్రాఫిక్ జామ్. పట్టించుకోని సంబంధిత అధికారులు . జమ్మికుంట మండల కేంద్రంలో చుట్టూ అనేక చిన్న చిన్న పల్లెలు ప్రతిరోజు రైతులు ప్రజలు ఉదయం నుంచి రాత్రి వరకు జమ్మికుంట పట్టణంలో నిత్యవసరాల కొరకు జమ్మికుంటలో అతిపెద్ద పత్తి మార్కెట్ ఉన్నందున వేల సంఖ్యలో రైతులు జమ్మికుంటకు వస్తూ ఉంటారు ఇట్టి క్రమంలో జమ్మికుంట మెయిన్ రోడ్డుపై గతంలో వేసిన ఆర్.ఓ.బి. బ్రిడ్జి వలన జమ్మికుంట బస్టాండ్ నుండి మొదలుకొని రిలయన్స్ పెట్రోల్ పంపు వరకు ఆర్.ఓ.బి. బ్రిడ్జి పక్కన గల రోడ్డు అతి చిన్నగా ఉంటుంది,ఈ రోడ్డుపై చిన్న చిన్న వాహనాలు ఆటోలు కార్లు ప్రయాణించాలంటేనే ఇరుకుగా ఉండేటువంటి పరిస్థితిలో ఈ రోడ్డులో గల సిమెంటు వ్యాపారస్తులు ఊరు అవతల సిమెంట్ గోదాములు ఏర్పాటు చేసుకోవాలి కానీ వారి షాపుల వద్దనే సిమెంటు క్రయవిక్రయాలు చేస్తుండడంతో పెద్దపెద్ద సిమెంటు లారీలను సైతం వారి దుకాణాల ముందు నిలబెట్టి దర్జాగా సిమెంట్ బస్తాలు దిగుమతి చేస్తున్నారు. ఆ సమయంలో అటుగా వెళ్లే వాహనదారులకు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అట్టి సమయంలో పెద్ద వాహనాల లారీ డ్రైవర్లు కానీ షాపు యజమానులు కానీ ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్న తీరు ప్రజలకు వాహనదారులకు ఆశ్చర్యానికి గురిచేస్తుంది. అతిగా ట్రాఫిక్ జామ్ అయినా కూడా సంబంధిత అధికారులు ట్రాఫిక్ నియంత్రించే జాడే లేదు. వాహనదారులు ఎవరికి వారే ట్రాఫిక్ ను క్లియర్ చేసుకొని వెళ్ళవలసినటువంటి పరిస్థితి ఏర్పడింది. పట్టణంలోకి భారీ వాహనాలను లారీలను అనుమతించకూడదని భారీ వాహనాలను సిటీలోకి ప్రవేశించేందుకు వారికి ఒక సమయాన్ని ఏర్పాటు చేయాలని ఇలా ఎప్పుడు పడితే అప్పుడు సిటీ మధ్యలో లారీలు దిగుమతి చేయడం ట్రాఫిక్ చాలా ఇబ్బంది అవుతుందని చిన్నచిన్న ఆటోలు కార్లు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వేసవిలో దాహార్తి తీర్చేది అంబలి మాత్రమే.




**కమాన్ పూర్** వేసవిలో దాహార్తి ఆకలి తీర్చేది అంబలి మాత్రమే అని పిరమిడ్ సంస్థ నిర్వాహకులు గుండా శ్రీనివాస్ మచ్చ రాజేశం అన్నారు.మంగళవారం కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద గల తాజ్ టెంట్ హౌస్ సమీపంలో అంబలి మరియు అరటి పండ్లను పంపిణీ చేశారు. కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కోలేటి సతీష్ ఆధ్వర్యంలో అంబలిని , మరియు జూలపల్లికి చెందిన పడాల శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా క్రాస్ రోడ్ వద్ద గల బస్టాండ్ వద్ద ప్రయాణికులకు మరియు బాటసారిలకు పంపిణీ చేశారు. వేసవిలో అంబలి దానం మహాదానమని పేర్కొన్నారు. అలాగే పుట్టినరోజు డబ్బులు వృధా చేయకుండా పేదలకు అన్నదానం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చినోజు సత్యం తాళ్ల శంకర్ మంథని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఫోన్లకు వాట్సాప్ బంద్...

**హైదరాబాద్** ప్రస్తుత కాలంలో ప్రతి మొబైల్ లో వాట్సాప్ తప్పనిసరిగా ఉంటుంది. విద్యార్థుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ వాట్సఅప్ ద్వారా చాటింగ్ చేస్తూ ఉన్నారు. వినియోగదారులకు అనుగుణంగా వాట్సాప్ మాతృ సంస్థ అయినా మెటా ఎప్పటికప్పుడు ఈ యాప్ ను అప్డేట్ చేస్తూ ఉంటుంది. కొత్త కొత్త ఫీచర్లను పరిచయం చేస్తూ.. పాత వాటిలో ఉన్న ఇబ్బందులను తొలగిస్తూ ఉంటుంది. అయితే తాజాగా వాట్సఅప్ విషయంలో మెటా సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకనుంచి కొన్ని ఫోన్లో మాత్రమే వాట్సఅప్ పనిచేయనుంది. మిగతా ఫోన్లో ఈ సేవలన నిలిపివేయనుంది.. వాట్సాప్ లేకుంటే జీవితమే నడవదు అన్నట్లుగా తయారైంది ప్రస్తుత రోజుల్లో. దాదాపు ప్రతి మొబైల్ లో వాట్సాప్ తప్పనిసరిగా ఉంటుంది. అయితే వాట్సాప్ లేకపోతే పరిస్థితి వేరుగా ఉండే అవకాశం ఉంది. కానీ మే ఐదు నుంచి కొన్ని ఫోన్లలో మాత్రమే వాట్సాప్ పని చేయనుంది. కన్నా ముందు ఐఓఎస్ వర్షన్ ఉన్న ఐ ఫోన్లో వాట్సఅప్ పనిచేయదు. అలాగే ఐ ఫోన్ ఫైవ్ ఎస్, ఐఫోన్ 6 వాటిల్లో కూడా ఈ యాప్ కొనసాగదు. కేవలం ఐవోఎస్ 12.5 నుంచి 12.7 వరకు మాత్రమే పనిచేయగలరు. ఆయా ఫోన్లో ఇప్పటికే వాట్సాప్ యాప్ ఉన్న వాటిల్లో మెసేజ్లు, ఫోన్ కాల్స్, వీడియో కాల్స్ ఎలాంటివి పనిచేయవు అని మెటా సంస్థ తెలిపింది.మెటా సంస్థ తీసుకున్న నిర్ణయంతో ఆండ్రాయిడ్ మొబైల్ కు ఎలాంటి ఇబ్బంది లేదు. ఎందుకంటే ఈ ఫోన్లో వాట్సఅప్ కొనసాగుతుంది. అయితే ఐఫోన్ కంటే ఆండ్రాయిడ్ మొబైల్స్ లోనే ఎక్కువగా వాట్సాప్ ను వినియోగిస్తారు. అంతేకాదు విద్యార్థులకు సమాచారం నుంచి.. ఉద్యోగులు, వ్యాపారులు వాట్సాప్ తోనే కార్యకలాపాలు సాగిస్తూ ఉంటారు. ఒకప్పుడు కేవలం మెసేజ్ పంపించుకునేందుకు మాత్రమే ఉపయోగపడే వాట్సాప్.. ఇప్పుడు ఏకంగా డబ్బులు కూడా ట్రాన్స్ఫర్ చేసేందుకు ఉపయోగపడుతుంది. హెచ్డీ ఫొటోస్ నుంచి క్వాలిటీ వీడియోలు పంపించేందుకు వాట్సాప్ సహకరిస్తుంది.వాట్సాప్ ఉపయోగించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని కొందరు సాంకేతిక నిపుణులు తెలుపుతున్నారు. ప్రైవసీ విషయంలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అంటున్నారు. వాట్సాప్ మాతృ సంస్థ మెటా ప్రైవసీకి ప్రాధాన్యత ఇస్తూ ఉంటుంది. అయినా ఎవరికి వారు జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం అని సాంకేతిక నిపుణులు తెలుపుతున్నారు. ఎందుకంటే వాట్సాప్ లోనే నీటి కాలంలో సర్వ సమాచారం ఉంటుంది. కొన్ని పోలీస్ కేసుల్లో కూడా వాట్సాప్ చాటింగ్ ఉపయోగపడే అవకాశం ఉంది. అందువల్ల ఎలాంటి తప్పుడు పనులకు వాట్సఅప్ను ఉపయోగించవద్దని కొందరు తెలుపుతున్నారు. ఇదే సమయంలో తమ ఖాతాను ఎప్పటికప్పుడు కాపాడుకోవాలని పేర్కొంటున్నారు.

# మారిన ఆరు కులాల పేర్లు..

**హైదరాబాద్ :** తెలంగాణలోని బీసీ వర్గాల్లోని ఆరు కులాల పేర్లు త్వరలో మారనున్నాయి. కొన్నేళ్లుగా తమ కులాల పేర్లను దుర్వినియోగం చేస్తున్నారని, సినిమాల్లోనూ రాజకీయాల్లోనూ అభ్యంతరకరంగా వాడుతున్నారని ఆయా కులాల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారి డిమాండ్కు స్పందించిన తెలంగాణ బీసీ కమిషన్ పేరు మార్పునకు అంగీకరించింది.కొన్ని కులాల పేర్లను తిట్టు పదాలుగా వాడుతున్నారు. రాజకీయ నేతలు తమ ప్రసంగాల్లో, సినిమాల్లో అభ్యంతరకరరీతిలో ఉపయోగిస్తున్నారు. దీనిపై ఆయా కులాల వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కులాలను అవమానిస్తున్నారని, ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తున్నారని మండిపడుతున్నారు. చులకన భావంతో తిట్లకు ఉపయోగిస్తున్న తమ కులాల పేర్లు మార్చాలని కోరుతూ కొన్ని కులాల ప్రతినిధులు ఏళ్లుగా పోరాడుతున్నారు. ఈ మేరకు వారు బీసీ కమిషన్కు విజ్ఞప్తులు కూడా చేశారు.ఈ నేపథ్యంలో బీసీ జాబితాలోని ఎనిమిది కులాల పేర్లు మార్చాలని, కొన్ని పర్యాయపదాలు జోడించాలని వచ్చిన ప్రతిపాదనలపై తెలంగాణ బీసీ కమిషన్ గతంలోనే ప్రజల నుండి అభ్యంతరాలు కోరింది. ఈ మేరకు ఒక నోటిఫికేషన్ను సైతం జారీ చేసింది. కొన్ని కులాల పేర్లను సమాజంలో చులకనగా ఉపయోగిస్తున్నారని.. వాటిని మార్చాలని బీసీ కమిషన్ నిర్వహించిన బహిరంగ విచారణలో తేలింది. పలువురు తమ అభ్యర్థనలను బీసీ కమిషన్ కార్యాలయంలో కూడా విన్నవించారు. కుల సంఘాల ప్రతినిధులతో బీసీ కమిషన్ ఇప్పటికే ప్రాథమిక చర్చలు జరిపింది.పేరు మార్పులపై ఎవరికైనా అభ్యంతరాలున్నా లేదా ఇతర పర్యాయపదాలు సూచించాలనుకున్నా తెలియజేయవచ్చని కమిషన్ కోరింది. దొమ్మర, పిచ్చగుంట్ల, తమ్మలి, రజక, బుడబుక్కల, కుమ్మర, చిప్పోళ్లు, వీరముష్ఠి కులాల మార్పు కోసం వినతులు వచ్చాయి. వచ్చిన అభ్యంతరాలు, సూచనల ఆధారంగా కులాల పేర్ల మార్పునకు చర్యలు తీసుకునేందుకు బీసీ కమిషన్ సిద్ధమైంది. ఆరు కులాల పేర్లు మార్చేందుకు సిద్ధమైంది. దొమ్మర, పిట్చిగుంట్ల, తమ్మాలి, బుడబుక్కల, ఆరె క్షత్రియ, వీరముష్ఠి కులాల పేర్లు మార్చనున్నారు. ఈ మేరకు బీసీ కమిషన్కు ప్రతిపాదన రాగా.. త్వరలోనే గెజిట్ నోఫిటికేషన్ విడుదల చేయనున్నారు.కులం పేరు– కొత్త పేరుదొమ్మర కులస్తులు గాంద వంశీయగా, పిచ్చగుంట్ల స్థానంలో వంశరాజ్, తమ్మాలి కులంలో బ్రాహ్మణేతరులు, శూద్రులు పదాల తొలగింపు, బుడబుక్కల స్థానంలో శివ క్షత్రియ ఆరె క్షత్రియ స్థానంలో క్షత్రియ జోషి, వీరముష్ఠి స్థానంలో వీరభద్రీయ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## కూకట్ పల్లి జోన్‌లో జీహెచ్ఎంసి
# కమిషనర్ పర్యటన

**హైదరాబాద్** కూకట్ పల్లి జోన్ లో పలు అభివృద్ధి పనులను జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ మంగళవారం పరిశీలించారు. ఐ డీఎల్ చెరువు నుండి కూకట్ పల్లి బస్ డిపో వరకు ఎస్ ఎన్ డి పి ద్వారా చేపట్టనున్న నాలా పరిశీలించారు. మూస పెట్ మెట్రో వద్ద వాటర్ స్టాగ్నేషన్ పాయింట్ ను చూసారు. వర్షకాలం లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కైతాల పూర్ రోడ్డు లో రోడ్డు వెడల్పు పనులను పరిశించారు.. అంబేద్కర్ నగర్ కోర్టు సముదాయంలో నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలనిబధికారులకు ఆదేశాలు ఇచ్చారు. జలమండలి పైపు లైన్ ఉన్న పక్షంలో జలండలి ద్వారా ఈ పనులు చేయించాలని జోనల్ కమిషనర్ కు ఆదేశాలు ఇచ్చారు. కైలాస వాసం గ్రేవ్ యార్డు నిర్వహణ పై ఆరా తీసారు. జంతు సంరక్షణ కేంద్రం,
ఆపరేషన్ గదిని పరిశీలించారు. కుటుంబ నియాత్రణ శాస్త్ర చికిత్స చేసిన కుక్కల గుర్తింపు గా ఏ చర్యలు ఉన్నాయని వివరణ కోరారు. షాపూర్,లో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. గాజుల రామారం జి హెచ్ ఎం సి స్పోర్ట్ కాంప్లెక్స్ , అర్బన్ ఫారెస్ట్ పార్క్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్, యస్ ఈ చిన్న రెడ్డి తదితరులున్నారు.

# గచ్చిబౌలిలో ఆక్రమణల తొలగింపు




**హైదరాబాద్** మంగళవారం నాడు హైడ్రా గచ్చిబౌలిలో ఆక్రమణలను కూల్చివేసింది. సంధ్య కన్వెన్షన్ ప్రాంతంలోని ఫెర్టిలై జర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ సహాకార సొసైటీ లే ఔట్ లో అక్రమ కట్టడాలను గుర్తించింది. లేఅవుట్ నామరూపాలు లేకుండా రోడ్స్, పార్క్ల ను కలుపుతూ పలు ఆక్రమణలు వెలిసాయి. అనుమతులు లేని కట్టడాలను హైడ్రా తొలగించింది. రోడ్డు లను ఆక్రమించి చేసిన నిర్మాణాలను చేపట్టారంటూ ఫిర్యాదులు అందాయి. లేఅవుట్లో మా ప్లాట్లు కనిపించకుండా నిర్మాణాలు చేపట్టారంటూ ప్లాట్ యజమానులు ఫిర్యాదులు చేసారు. సంధ్య కన్వెన్షన్ మినీ హాల్ తో పాటు , వంటగదులు, రెస్ట్ రూమ్ లను హైడ్రా తొలగించింది. లేఅవుట్ ను ఆక్రమించి నిర్మించిన రేకుల ఫెన్సింగ్ ను కూల్చివేసింది. జీ ప్లస్ 2 గా నిర్మించిన 3 ఐరన్ షడ్ లను తొలగించింది.

# రోహింగ్యాల వున్నారంటూ బీజేపీ ధర్నా

**రంగా రెడ్డి** మహేశ్వరం నియోజకవర్గనీ బిజెపి కంటెస్టెంట్ ఎమ్మెల్యే అందేలా శ్రీరాములు యాదవ్ మరియు బిజెపి నాయకులు బాలాపూర్ పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేపట్టారు. రాచకొండ కమిషనరేట్ బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి పరిసర ప్రాంతాల్లో ఇల్లీగల్ పాకిస్తానీలు మరియు రోహిన్యాలు ఉన్నారంటూ ధర్నా చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ వెంటనే విచారణ జరిపి గుర్తించాలని డిమాండ్ చేసారు. అక్రమంగా ఉంటున్న వారికి వాహనాలు రేషన్ కార్డులు ఆధార్ కార్డులు ఎలా వస్తున్నాయని శ్రీరాముల యాదవ్ ప్రశ్నించారు. హైదరాబాద్ ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ దీనిపై ఎందుకు స్పందించడం లేదు అని బిజెపి నాయకులు ఆరోపించారు.

# ఆర్టీసీ డ్రైవర్ చంద్ర కుటుంబాన్ని ఆదుకుంటాం

**– మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**రాయచోటి** అన్నమయ్య జిల్లా రాయచోటి ఆర్టీసీ డ్రైవర్ చంద్ర మృతి పట్ల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విచారం వ్యక్తం చేసారు. విధి నిర్వహణలో గుండెపోటుకు గురైన డ్రైవర్ చంద్ర మృతి బాధాకరమని అన్నారు. చంద్ర కుటుంబానికి సంతాపం తెలిపారు. డ్రైవర్ కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి హామీ ఇచ్చారు.

# సైదాపురంలో టెన్షన్




**నెల్లూరు** నెల్లూరు జిల్లా సైదాపురం మండలంలో జరుగుతున్న అక్రమ మైనింగ్ పై అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం జరుగుతుంది. ఇదే క్రమంలో చాలా కాలం తర్వాత రంగ ప్రవేశం చేసిన మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అక్రమ మైనింగ్ పై పోరాటానికి సిద్ధమని అక్రమ మైనింగ్ ఆపకుంటే 5 రోజుల్లో నేరుగా మైన్ లు వద్దకే వచ్చి నిరసన తెలుపుతానని చెప్పడం దీనికి కౌంటర్ గా ఎమ్మెల్సీ బీద రవిచంద్ర అనిల్ జైలుకు పోయేందుకు టైం దగ్గర పడిందని కౌంటర్ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే అనిల్ మరోసారి ఐదు రోజులు అవసరం లేదు అక్రమ మైనింగ్ జరిగే చోటకు నేరుగా ఏ క్షణమైన వచ్చే అవకాశం ఉందని పోలీసులకు సమాచారం రావడంతో నెల్లూరు జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు, ఆత్మకూరు సబ్ డివిజన్లోని సైదాపురం పోలీస్ స్టేషన్ వద్దకు సమీప పోలీస్ స్టేషన్ అధికారులతో పాటు ప్రత్యేక దళాలను కూడా తరలిస్తున్నారు, దీంతో ఏ క్షణం ఏమవుతుందోనని నెల్లూరు జిల్లా వ్యాప్తంగా టెన్షన్ వాతావరణం నెలకొంది....

# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



లారీ, ఆటో ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన ఖమ్మం జిల్లా తల్లాడ మండలం రెడ్డిగూడెం క్రీస్తు జ్యోతి కళాశాల సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి క్రాస్ రోడ్ ఇందిరమ్మ కాలనీకి చెందిన యువకుడు తల్లాడ మండలం గాంధీనగర్ గ్రామం వద్ద మామిడి కాయలు కొనుగోలు చేసి తిరిగి ఆటోలో వెళ్తున్నారు. ఈ క్రమంలో ఖమ్మం నుంచి రాజమండ్రి వైపు వెళ్తున్న లారీ రెడ్డిగూడెం వద్ద ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టగా ఆలకుంట నవీన్ (20) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. అతని సోదరి ఆలకుంట అజితకు స్వల్ప గాయాలు అవడంతో 108 వాహనం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి ఎస్ఐ బి. కొండలరావు చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లాలో ఆదనంగా మరో లక్ష
# మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

**అంబేద్కర్ కోనసీమ** కోనసీమ జిల్లాలో అదనంగా మరో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి వెల్లడించారు. జిల్లాలో రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం కాగా ఇంత వరకు లక్షా 2 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. మిల్లర్లు కూడా మద్ధత్తు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలి. తడిచిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని ఆమె అన్నారు.

## వాట్సప్ వీడియో కాల్ వైద్యం వికటించి..
# గర్భంలోనే కవలల మృతి

**ఇబ్రహీంపట్నం** ఆసుపత్రికి వచ్చిన గర్భిణికి వైద్యం చేయాలని నర్సుకు మరెక్కడో ఉన్న వైద్యురాలు వాట్సప్ వీడియో కాల్ ద్వారా సూచించడంతో వైద్యం వికటించింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో ఘటన జరిగింది. ఇబ్రహీంపట్నం మండలం ఎల్మినేడు గ్రామానికి చెందిన బుట్టి గణేశ్, కీర్తిలకు ఏడేళ్ల కిందట వివాహం జరిగినా.. సంతానం కలగక పోవడంతో ఇబ్రహీంపట్నంలోని విజయలక్ష్మి ఆసుపత్రిలో డాక్టర్ అనూషారెడ్డి దగ్గర దంపతులు వైద్యం చేయించుకున్నారు.

ఈ క్రమంలో ఐదు నెలల గర్భిణిగా ఉన్న కీర్తికి నొప్పులు రావడంతో అదే ఆసుపత్రికి తీసుకువచ్చారు కుటుంబ సభ్యులు. ఈసమయంలో వైద్యురాలు అందుబాటులో లేకపోవడంతో.. డాక్టర్ వాట్సప్ వీడియో కాల్ ద్వారా చేసిన సూచనల మేరకు గర్భిణి కీర్తికి ఇంజక్షన్లు ఇచ్చి నర్సు చికిత్స చేసింది. దీంతో వైద్యం వికటించి గర్భంలో ఉన్న ఇద్దరు మగ శిశువులు మృతి చెందారు. అనంతరం చికిత్సకు రూ.30 వేలు చెల్లించాలని బాధితులను ఆసుపత్రి యాజమాన్యం డిమాండ్ చేసింది. మీ నిర్లక్ష్యం వల్లే కవల శిశువులు మృతి చెందారు.. పైగా మమ్మల్నే డబ్బులు చెల్లించమంటున్నారు
అంటూ ఆసుపత్రి వద్ద బాధితుల కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు దిగారు. ఇప్పటికే సంతానం కోసం రూ. 15 లక్షల వరకు ఖర్చు చేశామని.. కవల పిల్లలు పుడుతున్నారని తెలిసి సంతోషంగా ఉన్న సమయంలో ఇలా వైద్యురాలి నిర్లక్ష్యంతో దారుణం జరిగిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేసారు. దీంతో ఆసుపత్రికి వచ్చిన జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు వివరాలు తెలుసుకుని ఆసుపత్రిని సీజ్ చేసారు.

# నీట్‌లో మార్కులు తక్కువ వస్థాయని విద్యార్థిని ఆత్మహత్య



**జగిత్యాల** జగిత్యాల జిల్లాలో విద్యార్థిని బలిగొన్న నీట్ పరీక్ష...కీ విడుదలతో మార్కులు తక్కువ వస్థాయని మనస్థాపంతో విద్యార్థిని ఉరి వేసుకుంది. నీట్ పరీక్ష జగిత్యాల జిల్లాలో ఓ విద్యార్థి ప్రాణాలను బలిగొంది. ఈసారి పరీక్ష పేపర్ హార్డ్ గా రావడంతో మార్కులు తక్కువ వస్తాయని భావించిన విద్యార్థిని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ గ్రామానికి చెందిన జంగా పూజ ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. నీట్ పరీక్ష సరిగా రాయలేదని మనస్థాపంతో ఆత్మహత్య చేసుకుందని పేరెంట్స్ పోలీసులకు పిర్యాదు చేశారు. గత రెండు సంవత్సరాలుగా నీట్ పరీక్ష రాస్తున్న పూజకు ర్యాంకు రాకపోవడంతో లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకుంది. ఆదివారం జరిగిన నీటి పరీక్ష కు హాజరయ్యారు. నిన్న నీట్ పరీక్షకు సంబంధించిన కీ విడుదల కావడంతో తక్కువ మార్కులు వస్తున్నట్లు భావించిన పూజ ఆత్మహత్య చేసుకుందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈసారి నీట్ పరీక్ష పేపర్ చాలా హార్డ్ గా వచ్చిందని, విద్యార్థులతోపాటు అధ్యాపకులు తెలిపారు. ఫిజిక్స్ చాలా టఫ్ గా ఉండడంతో మార్కుల స్కోర్ తగ్గే అవకాశం ఉండడంతో చాలామంది విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు.

## సొంత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన
# కాంగ్రెస్ మంత్రి తుమ్మల

**హైదరాబాద్** మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సొంత ప్రభుత్వం మీద తీవ్ర విమర్శలు చేసారు. రేషన్ బియ్యం అమ్ముకునే వాళ్ళకి ఎందుకు ఇవ్వాలి. ఉచితాలు తగ్గించాలి.. అందరికీ రేషన్ కార్డులు కావాలంటే ఎలా అని నిలదీసారు. తెలంగాణలో 1 కోటి కుటుంబాలు ఉంటే, 1 కోటి 25 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి.. అంటే తెలంగాణలో అందరూ పేదలేనా అని ప్రశ్నించారు.

## అవాకులు చవాకులు
# మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

**పల్నాడు** పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు కుమ్మెత్త కోటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కొన్ని రోజులుగా అవాకులు చవాకులు మాట్లాడుతున్నాడు. గోపిరెడ్డి ఘోర ఓటమి దెబ్బకి ఎమ్మెల్యే స్థాయి నుంచి గ్రామ స్థాయికి వచ్చాడు. ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో గొడవలు పెట్టి లబ్ది పొందాలనే గోపిరెడ్డి కుతంత్రాలు పన్నుతున్నాడు. నరసరావుపేటకి పదేళ్ళ ఎమ్మెల్యేగా పనిచేసి చెప్పుకోదగ్గ ఒక్క అభివృద్ధి పనైనా చేశావా అని ప్రశ్నించారు. పంచాయతీ సెక్రటరీ సోమనాథ్ పై చేసినవి అన్ని తప్పుడు ఆరోపణలే. బుచ్చిపాపన్న పాలెంలో గ్రామంలో ఒకప్పుడు నువ్ చేసిన భాగోతాలు గుర్తులేవా. మరోసారి ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబుపై అవాకులు చవాకులు పేలితే సహించేది లేదు. పంచాయితీ సెక్రటరీ సోమనాథ్ ని పదేళ్ళు నువ్వే లెటర్ ఇచ్చి రెండు గ్రామాలకు సెక్రటరీగా నియమించావు ఆ విషయం ప్రజలు మర్చిపోలేదని అన్నారు.

# కిడ్నాప్ ఘటనను అడ్డుకున్న పోలీసులు

**అనంతపురం** అనంతపురం నగరంలో ఓ వ్యక్తి కిడ్నాప్ కలకలం రేపింది. ఆరో రోడ్డుకు చెందిన మురళి అనే వ్యక్తిని కిడ్నాప్ చేయాలని నలుగురు వ్యక్తులు బలవంతంగా కారులోనికి ఎక్కించారు. దీన్ని గమనించిన ట్రాఫిక్ పోలీసులు కారును వెంబడించి టవర్ క్లాక్ సమీపంలో చుట్టుముట్టి కారుని ఆపారు. కిడ్నాపర్ల చెర నుంచి మురళి అనే వ్యక్తిని తప్పించి మూడో పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఆరో రోడ్డుకు చెందిన మురళి అనే వ్యక్తి తాడిపత్రి కి చెందిన లక్ష్మి అనే మహిళతో వివాహేతర సంబంధం విషయంలో ఈ కిడ్నాప్ జరిగినట్టు పోలీసులు తెలిపారు. తాడిపత్రికి చెందిన మహిళకు మురళితో గొడవల కారణంగా కొంతమంది వ్యక్తులతో కలిసి మురళిని కిడ్నాప్ చేయాలని భావించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఇవాళ కిడ్నాప్ చేసే ప్రయత్నం చేశారని పోలీసుల విచారణలో తెలిసిందన్నారు. ప్రస్తుతం నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యుత్ చార్జీలు తగ్గించాలని వైకాపా అందోళన

**తిరువూరు** వైఎస్సార్సీపి ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోరుతూ తిరువూరు (లక్ష్మీపురం) సబ్ స్టేషన్ వద్ద ఆందోళన జరిగింది. నియోజకవర్గ ఇన్చార్జ్– నల్లగట్ల స్వామిదాస్ మాట్లాడుతూ 15వేల 400 కోట్లను కూటమి ప్రభుత్వం ప్రజలపై భారం మోపింది. ఎన్నికల ముందు కరెంట్ ఛార్జీలు పెంచమని అబద్ధపు హామీలిచ్చిన కూటమి ప్రభుత్వం, టిడిపి,జనసేన,బిజెపి కలిసి ఇచ్చిన మేనిఫెస్టో నేడు అమలు కావడం లేదని అన్నారు.
విద్యుత్ బిల్లులు చెల్లించలేక సామాన్యులు ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, రకరకాల పన్నులు తీసేయాలి పేద ప్రజలకు వెసులుబాటు కల్పించాలని డిమాండ్ చేసారు. హామీలకు నేను గ్యారంటీ అన్న పవన్ కళ్యాణ్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. తరువాత విద్యుత్ శాఖ ఏఈ కి వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ చైర్పర్సన్ ఎన్. సుధారాణి,జిల్లా, నియోజకవర్గ స్థాయిలోని ముఖ్య నాయకులు, జెడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా సత్యసాయిబాబా మాతృమూర్తి
# ఈశ్వరమ్మ 53 వ ఆరాధన ఉత్సవాలు

**పుట్టపుర్తి** సత్యసాయిబాబా మాతృమూర్తి ఈశ్వరమ్మ సమాధి వద్ద సత్యసాయి మేనేజర్ ట్రస్ట్ రత్నాకర్ దంపతులు, కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేసి పట్టు వస్త్రాలు సమర్పించి నివాళులర్పించారు. సాయి సాయి కుల్వంత్ సభా మందిరంలో భక్తులకు కుట్టు మిషన్లు,వీల్ చైర్ లను పంపిణీ చేసారు. సత్య సాయి బాబా మాతృమూర్తి విశ్రమ నామస్మరణతో ప్రశాంతి నిలయం మార్మోగింది.

## పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు
# కల్పించడంలో అధికారులు విఫలం

**– వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్**



**మంథని** గ్రామాలలో జరుగుచున్న ఉపాధి హామీ పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ విమర్శించారు. మంగళవారం మంథని మండలం కన్నాల గ్రామంలో జరుగుచున్న ఉపాధి హామీ పని ప్రదేశాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ ఉపాధి కూలీలు ఎర్రటి ఎండలో పనులు చేస్తున్నారని కనీస సౌకర్యాలైన మంచినీరు నీడ సౌకర్యం కల్పించడం లేదని, మెడికల్ కిట్లు అందుబాటులో లేవని వీటిని ఏర్పాటు చేయడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. అలాగే పనిముట్లు ఇవ్వాలని కొలతలు తగ్గించాలని అర్హులైన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇంటి స్థలాలు రేషన్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కనిస సౌకర్యాలు పని ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలని అన్నారు.

# 500 ఎకరాల్లో ప్రపంచంలోనే అతిపెద్ద గుడి

ప్రపంచంలోనే అన్నింటికన్నా పెద్ద హిందూ దేవాలయం "ఆంగ్ కోర్ వాట్" కాంబోడియాలో ఉంది. రకరకాల వలసలలో భాగంగా అక్కడ కొన్ని సంవత్సరాల పాటు హిందూ రాజుల పాలన కూడా సాగింది. ఆ టైంలోనే 'ఖ్మేర్' వంశానికి చెందిన 'రెండవ సూర్య వర్మ' అనే రాజు ఈ ఆలయాన్ని కట్టాడట. ఆ తర్వాత బౌద్ధ మతం పెరిగిపోవటంతో అక్కడ బౌద్ధారామాలు, ఆలయాలు వచ్చాయి. అసలు అంటేనే దేవాలయాల నగరం అని అర్థం. కులేన్ పర్వతాల కింద కట్టిన ఈ దేవాలయం ప్రపంచంలోనే అతిపెద్ద హిందూ దేవాలయంగా చెప్తారు. అయితే ఇప్పుడు ఇది బౌద్ధ దేవాలయం. మొదట్లో లోకల్స్ అయిన గిరిజన రాజులే ఉన్నా తర్వాత చైనా, భారత దేశం నుంచి వలస వెళ్లిన రాజులు ఆ దేశాన్ని ఆక్రమించారు. క్రీస్తు శకం 1113 సంవత్సరం నుంచి 1150 సంవత్సరాల మధ్య దీనిని





కట్టారు అని హిస్టారియన్లు చెబుతున్నారు. 500 ఎకరాల్లో 213 అడుగుల ఎత్తయిన ప్రధాన గోపురం, ఆలయం చుట్టూ 650 అడుగుల వెడల్పు 13 అడుగుల లోతు ఉన్న కందకం ఉంది. ఇంత పెద్ద గుడి మన దేశంలో కూడా ఎక్కడా లేదు. కులేన్ కొండలతో, అడవిలో ఉండే ఈ ఆలయం ఇప్పటికీ టూరిస్టులని ఆకర్షిస్తోంది. నిజానికి ఇది విష్ణుమూర్తి కోసం కట్టిన గుడి. పెద్ద విష్ణుమూర్తి విగ్రహం ఇప్పటికీ ఉంది. అయితే ఖ్మేర్ వంశంలో తరవాత వచ్చిన రాజులు బౌద్ధాన్ని పాటించారు. ఆ టైంలో ఆ గుడిని బౌద్ధారామంగా మార్చారు. మార్చటం అంటే గుడిలో దేన్నీ కదపకుండా బుద్ధుడి, బోధిసత్వుని బొమ్మలని తెచ్చి పెట్టారు తప్ప, గుడిని ఏమాత్రం పాడు చేయలేదు. ఇదంతా 14వ శతాబ్దంలో జరిగింది. తర్వాత యూరోపియన్ల వలసలు కూడా పెరిగి కాంబోడియన్ కల్చర్ లో చాలా మార్పులొచ్చాయి.'పునమ్ పెన్' – కంబోడియా రాజధాని. ఇక్కడి కరెన్సీ కంబోడియన్ రియాల్స్ కానీ కంబోడియాలోని లావాదేవీలన్నీ అమెరికన్ డాలర్లలోనే జరుగుతాయి. లోకల్ కరెన్సీ వాడకం చాలా తక్కువ. అధికారిక భాష 'ఖ్మేర్'. కంబోడియా దేశ అధికార మతం బౌద్ధం. ఆ దేశపు పాపులేషన్‌లో 95% మంది ఇదే మతాన్ని పాటిస్తారు. వియత్నాం, చైనా మూలాలు ఉన్న ప్రజలతో సహా ఇక్కడ 30 రకాల గిరిజన జాతుల ప్రజలు ఉంటారు. ఇప్పటికీ రాచరిక విధానం అమల్లో ఉన్న దేశం ఇది.

**ఎలా వెళ్లాలి :** ఇక్కడికి వెళ్లటానికి మరీ ఎక్కువ ఖర్చు కాదు. 20,000 నుంచి 30 వేల మధ్యలో కొన్ని ట్రావెల్ ఏజెన్సీలు ఆంగ్ కోర్ వాట్ టూర్ ఏర్పాటు చేస్తున్నాయి. అయితే ఆంగ్ కోర్ వాట్ టెంపుల్ మాత్రమే కాకుండా చుట్టు పక్కల ఉన్న దేవాలయాలు కూడా ఆ టూర్ ప్యాకేజ్‌లో భాగంగా ఉన్నాయో లేదో చూసుకోవాలి. ట్రావెల్ ఏజెన్సీలతో కాకుండా సొంతంగా వెళ్లాలి అనుకుంటే%ా% ముంబై, ఢిల్లీ నుంచి సియామ్‌రీప్ సిటీకి ఫ్లైట్స్ ఉన్నాయి. సియామ్‌రీప్ ప్రాంతమంతా దేవాలయాలు, బౌద్ధారామాలు వేలల్లో ఉంటాయి. అవన్నీ చూడాల్సినవే. సియామ్‌రీప్ చేరుకున్న తర్వాత అక్కడే లోకల్ టూర్ గైడ్స్, ట్రావెల్స్ లో ప్యాకేజ్ తీసుకోవచ్చు. లేదంటే

# రాత్రిపూట అన్నం తినొచ్చా? తినకూడదా? ఒకవేళ తింటే ఏమవుతుంది?



భారతదేశంలోని ప్రజల ప్రధాన ఆహారంలో అన్నం ఒకటి. చాలా మంది అన్నంలో రకరకాల కూరలు, పచ్చళ్లు, వెజ్, నాన్‌వెజ్‌లలో నచ్చిన ఆధరువులు కలుపుకుని తినడానికి ఇష్టపడతారు. అన్నంలో కార్బోహైడ్రేట్లు ఉంటాయి. దీనితోపాటు ఇందులో ప్రోటీన్, కొవ్వు, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం ఉంటాయి. ఇదిలా ఉండగా ఇటీవల కాలంలో చాలామంది రాత్రిపూట అన్నం తినడం మానేస్తున్నారు. దీంతో అన్నం తినాలా వద్దా అనే ప్రశ్న చాలా మందిలో తలెత్తుతుంది. బియ్యంలో అధిక మొత్తంలో కార్బోహైడ్రేట్ ఉంటుంది. ఇది మనం మన రోజు వారీ పనులను సులభంగా చేసుకునేందుకు అవసరం అయ్యే శక్తిని అందిస్తుంది. అన్నం సులభంగా జీర్ణమవుతుంది. పొట్టకి, జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. దీనివల్ల శరీరంలోని అన్ని భాగాలకు పోషకాలు అందుతాయి. ఇది తన పనితీరును సాఫీగా నిర్వహిస్తుంది.

ప్రతిదానికి దాని ప్రయోజనాలతో పాటు కొన్ని ప్రతికూలతలు కూడా ఉంటాయి. మీరు బరువును తగ్గించుకోవాలనుకుంటే మాత్రం రాత్రిపూట అన్నం తినకండి. దాని బదులు బ్రౌన్ రైస్ బెటర్. దీనివల్ల పిండి పదార్థాలకు బదులుగా ఫైబర్ లభిస్తుంది. దీంతో ఆహారం నుంచి ఎక్కువ మొత్తంలో ప్రోటీన్ పొందవచ్చు.

# ఆహార భద్రత...
# అందరి వ్యవహారం



తిండి కలిగితే కండ కలదోయ్ అని మహాకవి గురుజాడ అప్పారావు చాలా తేలికగా చెప్పేశారు గానీ.. ఈ కాలంలో తిండి ఒక్కదానితోనే కండలు వచ్చేయవు. ఆ కండలతో కలిసి ఆరోగ్యమూ సమకూరాల ంటే.. ఏం తింటున్నాం? ఎలా తింటున్నాం? ఎప్పుడు.. ఎక్కడ తింటున్నామన్నదీ ముఖ్యం. అవగాహన లోపం కొంత.. కాలుష్యం మరికొంత కలిసి.. ఆహారం కారణంగా కొన్ని అనారోగ్య సమస్యలను తెలియకుండానే చవిచూస్తున్నాం. **ఆహార భద్రత... అందరి వ్యవహారం :** ఆహార భద్రత దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ 2019లో మొదలుపెట్టింది. తినే తిండి వల్ల కలిగే నష్టాలపై, రాగల ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన పెంచడం, తద్వారా మానవ ఆరోగ్యానికి, ఆహార భద్రతకు, ఆర్థిక అభివృద్ధి, వ్యవసాయానికి, పర్యాటకానికి సాయపడటం లక్ష్యం. గతేడాది అడిస్ అబాబా, జెనీవాలో జరిగిన అంతర్జాతీయ సదస్సుల్లో 'ఆహార భద్రత–భవిష్యత్తు' అనే అంశంపై చర్చలు జరిగాయి. మేలైన ఆహారం తగినంత అందరికీ లభించడం వెనుక సామాజిక ఆర్థిక కారణాలు ఉండవచ్చుగానీ, దీని ప్రభావం మాత్రం అందరిపై ఉంటుందని డబ్ల్యూహెచ్ఓ స్పష్టం చేస్తోంది. అందుకే ఈ ఏడాది 'ఆహార భద్రత.. అందరి వ్యవహారం' అనే ఇతివృత్తంతో కార్యక్రమాలను రూపొందించింది. మనం తినే ఆహారం సురక్షితంగా ఉండేందుకు, మన ఆరోగ్యాన్ని పాడుచేయకుండా ఉండేందుకు పొలంలోని రైతు మొదలుకొని, విధానాలు రూపొందించే ప్రభుత్వాధినేతల వరకూ ప్రతి ఒక్కరు తమదైన పాత్ర పోషించాలని డబ్ల్యూహెచ్ఓ చెబుతోంది. ఫలితంగా కలుషిత ఆహారం తినడం వల్ల వచ్చే వ్యాధుల భారం తగ్గి సమాజం అభివృద్ధి చెందుతుందని అంచనా. **వీటితో ఆరోగ్యానికి చేటు :** ఆహారం కలుషితమయ్యేందుకు, తద్వారా అనారోగ్యం కలిగేందుకు బ్యాక్టీరియా, వైరస్, పరాన్న జీవులు కారణం. అధిక మోతాదులో వాడే రసాయనిక ఎరు వులు, నిల్వ చేసేందుకు, రుచి కల్పించేందుకు ఉప యోగించే రసాయనాలు కూడా చేటు చేసేవే. సాల్మ నెల్లా, కాంపీలోబ్యాక్టర్, ఈ –కోలీ వంటి బ్యాక్టీరియా ఏటా కొన్ని కోట్ల మందిని అస్వస్థులుగా చేస్తోంది. ఈ బ్యాక్టీరియా కారణంగా తలనొప్పి, వాంతులు, తల తిరగడం, కడుపునొప్పి వంటి సమస్యలు వస్తాయి. గుడ్లు, కోళ్లు, జంతు సంబంధిత ఆహారం ద్వారా సాల్మనెల్లా బ్యాక్టీరియా వ్యాపిస్తుంది. కాంపీలోబ్యాక్టర్, ఈ–కోలి పచ్చిపాలు, సక్రమంగా వండని కోళ్ల ఉత్ప త్తులు, నీటి ద్వారా వ్యాపిస్తాయి. పూర్తిగా ఉడికించని సముద్రపు ఉత్పత్తుల ఆహారం ద్వారా హెపటైటిస్– ఏ వైరస్ వేగంగా వ్యాపించడమే కాకుండా.. కాలేయ వ్యాధికి కారణమవుతుంది. కొన్ని రకాల పరాన్నజీవులు చేపల ద్వారా, మరికొన్ని ఇతర ఆహార పదార్థాల ద్వారా వ్యాపిస్తాయి. ఆహార పదార్థాలను ఎక్కువ కాలం నిల్వ చేయడం వల్ల లేదా తేమ ఎక్కువ ఉన్న చోటనిల్వ చేయడం వల్ల వచ్చే బూజు (అఫ్లాటాక్సిన్)తోపాటు అనేక ఇతర సహజసిద్ధమైన రసాయనాలు కూడా మన ఆహారాన్ని కలుషితం చేస్తాయి. ఈ విషపదార్థాలు దీర్ఘకాలం శరీరంలోకి పోతే రోగ నిరోధక వ్యవస్థ దెబ్బతింటుంది. శరీరంలో పోగుపడే వాతావరణంలోని కాలుష్యాలు పాలీక్లోరినేటెడ్ బైఫినైల్స్, డయాక్సిన్స్‌లు జంతువుల ద్వారా మన శరీరాల్లోకి చేరుతున్నట్లు తెలుస్తోంది. ఇవి పునరుత్పత్తి వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.

సీసం, కాడ్మియం, పాదరసం వంటి విషతుల్యమైన రసాయనాలు కూడా ఆహారం ద్వారా శరీరంలోకి ప్రవేశించి మూత్రపిండాలు దెబ్బతినేందుకు కారణమవుతున్నాయి. **ఇలా చేస్తే ఆరోగ్యానికి మేలు** మీ ఇంట్లో ఫ్రిడ్జ్ ఉందా? మీ ఆహారం మీకు సమస్యలు సృష్టించకుండా ఉండేందుకు దీన్ని తగిన రీతిలో వాడుకోవడం చాలా అవసరమని చెబుతోంది జాతీయ పోషకాహార సంస్థ. ఇంకా ఏం సూచిస్తోందంటే.. వండిన, వండని ఆహార పదార్థాలను రిఫ్రిజిరేటర్‌లో వేర్వేరుగా ఉంచాలి. ఆకుకూరలను నిల్వచేసే ముం దే.. వాటి వేళ్లను తొలగించి శుభ్రంగా కడిగి ఉంచడం మేలు. కోడిగుడ్లను మూత ఉన్న కాగితపు అట్ట డబ్బాలో ఉంచి నిల్వ చేయాలి. వండిన ఆహార పదార్థాలను నాలుగు రోజుల కంటే ఎక్కువ ఉంచరాదు. మూతతో కూడిన చిన్నచిన్న పాత్రల్లోనే వండిన ఆహారాన్ని ఉంచాలి. వండిన ఆహార పదార్థాలను కూడా గది ఉష్ణోగ్రతలో ఆరు గంటల కంటే ఎక్కువ సమయం ఉంచకూడదు. ఫ్రిడ్జ్‌లో నిల్వచేసిన పదార్థాలను తినే ముందు వేడి చేసుకోవడం అవసరం.

ఆహారం వండే క్రమంలో ఇతర కాలుష్యాలేవీ అందులోకి చేరకుండా చూడాలి. అన్నింటికంటే ముఖ్యం.. ఆహా రం వండే ముం దు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. నిల్వ ఉన్న నీటితో కాకుండా.. నల్లా కింద చేతులు పెట్టి సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. కాయగూరలు, పండ్లను తినేముందు కూడా శుభ్రంగా నీటితో కడుక్కోవాలి. ఆహారం వండేటప్పుడు వీలైనంత మేరకు శుభ్రమైన నీటినే వాడాలి. ా సురక్షితమైన మంచినీటి వ్యవస్థ లేనప్పుడు ఆ నీటిని మరిగించి వాడొచ్చు. వంటపాత్రలోకి నీరు పోసేందుకు విడిగా గ్లాసుల్లాంటివి వాడటం మేలు. ఇల్లు, వంటగది శుభ్రంగా ఉంచుకోవాలి.

# తలస్నానం చేసిన తర్వాత 8
# చేయాల్సినవి, చేయకూడని పనులు!



జుట్టుకు తలస్నానం చేయడమనేది మన జీవితాల్లోనే, ఒక అనివార్యమైన అంశంగా చెప్పబడుతుంది. తలస్నానం వలన రిఫ్రెష్నెస్, తోడై పునరుత్తేజం కలుగుతుంది. మరియు మనం రెండవ ఆలోచన లేకుండా అనుసరించే హెయిర్ వాష్ రొటీన్ పనులు కొన్ని అదనంగా ఉంటాయి. వీటిలో కొన్ని అసంబద్ధమైనవి కూడా ఉన్నాయి. మనకు అనుభవ0లేని విషయమేమిట0టే, మన0 తరచుగా చేసే ఈ రొటీన్ పనులలో కొన్నిటి మూలంగా మన జుట్టు తీవ్రంగా దెబ్బతినే అవకాశాలు ఉన్నాయి. మన జుట్టు దుమ్ము బారిన పడుతూ ఉంటుంది. క్రమంగా జుట్టును శుభ్రంగా, ఆరోగ్యవంతంగా మరియు దృఢంగా ఉంచడానికి మనం జుట్టును తరచుగా శుభ్రం చేయడం జరుగుతుంటుంది. మరియు అందమైన జుట్టును నిర్వహించడానికి అనేక రకాల గృహ చిట్కాలను కూడా ప్రయత్నిస్తూ ఉంటాం. క్రమంగా కొన్ని సహజసిద్ధమైన ఉత్పత్తుల నుండి, మార్కెట్లో కొనుగోలు చేసే రసాయనిక ఉత్పత్తుల వరకు ఆధారపడుతాము. కానీ ఇవన్నీ ఎంతవరకు సురక్షితం? అంటే, సమాధానం కష్టం. అవునా ? కొన్ని ఉత్పత్తులలోని రసాయనాలు జుట్టు సమస్యలను తీసుకుని వస్తుంటాయి. అంతేకాకుండా, వాటితోపాటుగా మీరు చేసే చిన్న చిన్న పొరపాట్ల మూలంగా కూడా మీ జుట్టు డ్యామేజ్ అయితే, అది ఊహించడానికే కష్టతరంగా ఉంటుంది. అవునా ? అవి జరగకుండా నిరోధించడం కొరకు, ఈరోజు ఈ వ్యాసంలో, మీ తలస్నానం తరువాత, చేయదగిన మరియు చేయకూడని పనుల జాబితాను మేం సంకలనం చేశాం. మరిన్ని వివరాల కొరకు వ్యాసంలో ముందుకు సాగండి. తలస్నానం తర్వాత చేయదగిన పనులు : 1. జుట్టు మీది అదనపు నీటిని శోషించుకోవడానికి టీషర్ట్ ఉపయోగించండి : టవల్ సంగతేమిటి, అని మీరు అడగొచ్చు?, కానీ ఫ్రెష్ గా ఉన్న జుట్టు అత్యంత సున్నితంగా ఉంటుంది, క్రమంగా టవల్ జుట్టును ఎక్కువ డ్యామేజ్ చేసే అవకాశం ఉంది. ఒక టవల్ ను జుట్టును డ్రై చేయడానికి వినియోగించడం మూలంగా, ఇది జుట్టు కుదుళ్ళకు హాని కలిగించవచ్చు. మరియు దీర్ఘకాలిక అలవాటు కారణంగా, ఇది పొడిబారిన మరియు పెళుసైన జుట్టుకు దారితీసే అవకాశం ఉంది. అంతేకాకుండా, ఇది జుట్టు విరిగిపోవడం లేదా చివరలు చిట్లడం వంటి అవకాశాలను కూడా పెంచుతుంది. క్రమంగా, జరిగిన నష్టాన్నిఅంచనా వేయడం కూడా కష్టంగా ఉండవచ్చు. వీటన్నిటినీ నివారించడం కొరకు, మీ జుట్టు నుండి అదనపు నీటిని తొలగించడానికి మరియు పొడిగా చేయడానికి ఒక పాత టీ–షర్టు వినియోగించడం ఉత్తమంగా సూచించబడుతుంది. ఒక టీ–షర్టు మీ జుట్టు మీద అత్యంత సున్నితంగా ఉంటుంది మరియు ఒక టవల్ చేసినట్లు, మీ జుట్టుకు నష్టం చేయదు. కావున, ఈసారి మీరు తలస్నానం చేసినప్పుడు, మీ టవల్ బదులుగా పాత టీషర్ట్ వినియోగించండి. 2. మీ జుట్టుకు మంచి పుష్టికరమైన సీరమ్ అప్లై చేయండి : మీరు మీ జుట్టు నుండి అదనపు నీటిని తొలగించిన తర్వాత, మీరు చేయవలసిన తదుపరి విషయం, మీ జుట్టు మీద ఒక మంచి సీరమ్ అప్లై చేయడంగా ఉంటుంది. ముఖ్యంగా మీరు తలస్నానం చేసిన జుట్టు కొంచం చిక్కుపడుతుంది. కానీ, జుట్టుమీద నీటిని తొలగించిన తర్వాత, సీరమ్ అప్లై చేయడం మూలంగా అది మృదువుగా మారుతుంది. అంతేకాకుండా, మంచి నిగారింపును జోడిస్తుంది. ఒక హెయిర్ సీరమ్ కూడా మీ జుట్టును సులభంగా చిక్కుతీయడానికి సహాయపడుతుందని గుర్తుంచుకోండి. క్రమంగా జుట్టు నష్టానికి గురికాకుండా నిరోధించగలుగుతుంది. కాబట్టి, మీ జుట్టు దాదాపు డ్రై అయిన తర్వాత, మీ అరచేతి మీద కొద్ది పరిమాణంలో సీరమ్ తీసుకుని, మీ అరచేతులను రెండింటినీ కలిపి రుద్దండి. క్రమంగా మీ జుట్టు ముందు భాగం నుండి బ్రష్ చేయడం మొదలుపెట్టి, సున్నితంగా మిగిలిన వెంట్రుకల మీద కూడా



మృదువుగా రాయాలి. కానీ, సీరమ్ ఎక్కువ ఉపయోగించకండి. ఎందుకంటే ఎక్కువగా సీరం వినియోగించడం మూలంగా, మీ జుట్టు జిడ్డుగా కనిపించేలా చేస్తుంది. హెయిర్ సీరం సూపర్ మార్కెట్లలో కూడా విరివిగా దొరుకుతుంది. 3. మీ జుట్టు ద్వారా వేళ్లను పోనిచ్చి, చిక్కును తొలగించండి : మీ తడి జుట్టును మీరు మామూలు దువ్వెనను ఉపయోగించి దువ్వుతున్నారా ? అయితే, ఈ పనిని మీరు తక్షణమే ఆపండి. ఇది మీ జుట్టుకు అత్యంత హానికరంగా చెప్పబడుతుంది. మీరు మీ వేళ్ళతో చెయ్యవలసిన పనిని, మీ దువ్వెన చేయకూడదు. కానీ మీ చేతి వేళ్లను మీ జుట్టు చిక్కును తొలగించడానికి, దువ్వడానికి వినియోగించండి. మనం ఇంతకు ముందు చెప్పుకున్నట్లు, అప్పుడే తలస్నానం చేసిన జుట్టు అత్యంత సున్నితమైనదిగా, మరియు విరిగిపోయే అవకాశం ఎక్కువగా ఉండేలా ఉంటుంది. అంతేకాకుండా జుట్టు నష్టానికి అనువుగా ఉంటుంది. కావున, అలా జరగకుండా ఉండాలంటే దువ్వెనను నివారించడం ఉత్తమం. పూర్తిగా జుట్టు ఆరిన తర్వాత, దువ్వెనతో దువ్వుకోవచ్చు. 4. జుట్టును గాలికి ఆరనివ్వాలి : మీరు మీ జుట్టు చిక్కును తీసిన తర్వాత, కొద్దిసేపు గాలికి ఆరనివ్వండి. జుట్టు దానికదే గాలికి పొడిగా ఆరేలా ఉండాలి. ఇది, మీ జుట్టును ఆరబెట్టుకోవడానికి ఉత్తమమైన మార్గంగా సూచించబడుతుంది. అలా చేయడం మూలంగా, మీ జుట్టు పూర్తిగా డ్రై అయ్యే సమయానికి, తేమతో కూడుకుని, మృదువుగా మరియు తక్కువ చిక్కును కలిగి కనిపిస్తుంది. తలస్నానం తర్వాత చేయకూడని పనులు : 1. జుట్టును గట్టిగా రుద్దకూడదు : తలస్నానం చేసిన తర్వాత మీ జుట్టును బాగా రుద్దడమనేది, బ్యాడ్ ఐడియా. ఇది మీ జుట్టుకు తీవ్రమైన దుష్ప్రభావాలను కలిగించగలదు. మీరు మీ జుట్టుకు తలస్నానం పూర్తి చేసిన తరువాత, మీ జుట్టులో అధికంగా ఉన్న నీటిని పిండి, తరువాత మీ టీషర్టును మృదువుగా జుట్టుకు చుట్టి ఉంచండి. తద్వారా టీషర్ట్, జుట్టు మీది అదనపు నీటిని శోషించబడడం జరుగుతుంది. మీ తడి జుట్టును గట్టిగా రుద్దడం మూలంగా మీ జుట్టు రఫ్ గా మారి, క్రమంగా జుట్టు విరిగిపోవడానికి దారితీస్తుంది. తడిగా ఉన్నప్పుడు మీ జుట్టు అధిక ఒత్తిడికి గురవడం కారణంగా, సులభంగా డ్యామేజ్ అవుతుంది. కాబట్టి, మీ జుట్టు సున్నితంగా ఉన్న సమయంలో రాపిడికి గురిచేయకండి. తడి జుట్టుతో వ్యవహరించేటప్పుడు, అత్యంత జాగ్రత్తగా వ్యవహరించవలసి ఉంటుందని గుర్తుంచుకోండి. 2. ఎట్టిపరిస్థితులలో జుట్టును దువ్వకూడదు : మీరు ఎప్పుడూ తడి జుట్టును దువ్వకూడదు. మీ తడి జుట్టును దువ్వెనతో దువ్వినప్పుడు, అది తీవ్ర రాపిడి మరియు ఒత్తిళ్లకులోనై జుట్టు పెళుసుగా మారడానికి కారణమవుతుంది. క్రమంగా ఇది జుట్టు నష్టానికి మరియు జుట్టు విరగడానికి దారితీస్తుంది. కాబట్టి, తెలిసి మన జుట్టును నాశనం చేసుకోవడం ఎందుకు చెప్పండి. బదులుగా, మేము పైన చెప్పినట్టు, మీ జుట్టును నెమ్మదిగా మీ వేళ్లతోనే దువ్వి చిక్కును తొలగించండి. పూర్తిగా ఆరిన తర్వాత జుట్టును దువ్వెనతో దువ్వుకోవచ్చు. 3. మీ జుట్టును పొడిగా చేయడానికి బ్లో–డ్రయర్ వినియోగించకండి : మీరు మీ జుట్టుకు తలస్నానం చేసిన ప్రతిసారీ, మీ జుట్టును పొడిగా చేయడానికి బ్లో–డ్రైయర్ ను వినియోగిస్తున్నారా? అయితే, అది ఎట్టిపరిస్థితులలోనూ ఆమోదయోగ్యం కాదు! ఏదైనా అత్యవసర పరిస్థితులలో వినియోగించడం సబబే కానీ, తరచుగా బ్లో–డ్రయర్ వాడకం జుట్టు నష్టానికి దారితీస్తుంది. వాస్తవానికి జుట్టు త్వరగా ఆరేందుకు బ్లో–డ్రయర్ వినియోగం ఉంటుంది. కానీ, తరచుగా తడిజుట్టును పొడిగా మార్చేందుకు, వేడిని దరఖాస్తు చేయడం ద్వారా, దీర్ఘకాలిక జుట్టు నష్టానికి దారితీస్తుందని చెప్పబడుతుంది. మీరు తడి జుట్టును పొడిగా చేయడానికి బ్లో– డ్రయర్ వినియోగించినప్పుడు దాని వేడి, జుట్టు మీద ఉండే తేమపై కూడా ప్రభావాన్ని చూపుతుంది. క్రమంగా, మీ జుట్టు పొడిగా మరియు పెళు సుగా మారుతుంది. అందువల్ల, తడి జుట్టుపై వేడిని కలుగజేయడం మంచిదికాదని గుర్తుంచుకోండి. 4. జుట్టును ముడి వేయకండి : ఈ అలవాటు అనాదిగా, అనేకమంది అనుసరిస్తున్నదే. కానీ, ఇది సరైన అలవాటు కాదని చెప్పబడుతుంది. మనం జుట్టుపరంగా చేసే అత్యంత సాధారణ పొరపాట్లలో ఇది కూడా ఒకటి. ఎన్నోసార్లు ఈ విషయం గురించి, అనేకమంది సూచిస్తున్నప్పటికీ, ఇప్పటికీ మనలో అధికశాతం ఇదే పొరపాటును చేస్తున్నారు అన్నది వాస్తవం. మీ తడి జుట్టును వాటి కుదుళ్ళను కట్టడి చేసి, ముడి చుట్టడం మూలంగా జుట్టు నష్టానికి కారణమవుతుందని చెప్పబడుతుంది. దీనితో పాటుగా, జుట్టు చిట్లడానికి కూడా దారితీస్తుంది. అంతే కాకుండా, మీరు మీ తడి



జుట్టును ముడి కట్టుకున్నప్పుడు, అది మీ జుట్టును పూర్తిగా పొడిబారనివ్వదు. మరియు తడి జుట్టును ముడివేయడం మూలంగా తలలో చుండ్రు, దురద, తలలో పేలు మొదలగు సమస్యలు కూడా ఉత్పన్నమవుతాయని చెప్పబడుతుంది.

# సంపాదకీయం

## వేలకు రానున్న బంగారం

ఇటీవల కాలంలో ప్రపంచ మార్కెట్‌లో బంగారం ధరలు భారీగా తగ్గుతున్నాయి. బంగారం ధరలు భారీగా తగ్గడం లేదా పెరగడం అనేది అంతర్జాతీయ మార్కెట్ల పై ఆధారపడి ఉంటుంది సాధారణంగా స్టాక్ మార్కెట్లు పతనం అయినప్పుడు, బంగారం ధర పెరుగుతుంది. అదే సమయంలో స్టాక్ మార్కెట్ మళ్లీ లాభాల బాట పట్టినప్పుడు బంగారం ధర తగ్గుతుంది ఈ రెండింటికి దగ్గర సంబంధం ఉందిప్రపంచ మార్కెట్లో గత 10 రోజుల్లో బంగారం ఔన్సుకు 300 డాలర్ల వరకు తగ్గింది. అంటే ఔన్సుకు 3500 డాలర్ల నుంచి నుండి 3200 డాలర్లకు పడిపోయింది. బంగారం ధర తగ్గడానికి అమెరికా, చైనా ప్రధాన కారణాలుగా ఉన్నాయి. కార్మిక దినోత్సవం కారణంగా చైనాలో మే 5 వరకు సెలవులు ఉన్నాయి. దీని కారణంగా డిమాండ్ పడిపోయింది. దీంతో పాటు, అమెరికాలో సంతృప్తికరమైన ఉపాధి గణాంకాలు, అమెరికా-చైనా సుంకాల యుద్ధంలో సడలింపు సంకేతాలు, త్వరలో కొత్త ఒప్పందం కుదుర్చుకుంటుందనే ఆశల నేపథ్యంలో బంగారం ధరలను తగ్గాయని నిపుణులు చెబుతున్నారు. అయితే భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి సంకేతాలు కనిపిస్తున్నాయని, అందువల్ల పెద్ద క్షీణతకు అవకాశం లేదని మరికొంత మంది చెబుతున్నారు. బంగారం ధరలు తగ్గడానికి అనేక ప్రధాన కారణాలు ఉన్నాయి. ప్రపంచ వాణిజ్య చర్చలపై మార్కెట్ సెంటిమెంట్ మెరుగుపడటంతో ఈ వారం బంగారం ధరలు తగ్గాయి. భారతదేశం, జపాన్, దక్షిణ కొరియా, చైనాలతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే అవకాశాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లేవనెత్తారు. చైనాకు సంబంధించిన సోషల్ మీడియా పోస్టులు అమెరికా సుంకాలపై చర్చలను తిరిగి ప్రారంభించిందని పేర్కొన్నాయి. ఇది కాకుండా చైనాలో సెలవుల వల్ల కూడా బంగారం ధరలు తగ్గాయని నిపుణులు చెబుతున్నారు. చైనాలో కార్మిక దినోత్సవ సెలవుల కారణంగా మే 1 నుంచి 5 వరకు మార్కెట్ మూసిశారు. ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం వినియోగించే దేశం చైనా కాబట్టి ఈ కాలంలో డిమాండ్ తగ్గింది. అమెరికాలో ఉపాధి నివేదిక కూడా బంగారం ధరలపై ప్రభావం చూపింది. ఏప్రిల్‌లో అమెరికాలో 1.77 లక్షల కొత్త ఉద్యోగాలు సృష్టించారని ఆ నివేదికలో పేర్కొన్నారు. ఈ వారం బంగారం క్షీణత వార్తల్లో నిలిచినప్పటికీ బంగారానికి దీర్ఘకాలిక మద్దతు బాగా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. దానిని బలపరిచే అనేక అంశాలు ఉన్నాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు నేపథ్యంలో బంగారం ధరలు ఇంక తగ్గవని కొంత మంది నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారంలో పెట్టేందుకు ఎక్కువగా ఇష్టపడతారు. గతేడాది ఏప్రిల్ నెలలో 10గ్రాముల 24క్యారట్ల గోల్డ్ రేటు రూ.75వేలుగా ఉంది. అప్పటి నుంచి దాదాపు 25శాతం వరకు గోల్డ్ రేటు పెరిగింది. 2025 ప్రారంభంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టగానే చైనా సహా ప్రపంచ దేశాలు అన్నింటిపైన సుంకాలు పెంచేశారు. వాణిజ్య యుద్ధం కారణంగా బంగారం ధరలు రికార్డు స్థాయిలను నమోదు చేశాయి. ప్రస్తుతం గోల్డ్ రేటు క్రమంగా తగ్గుతుంది.ఏంజెల్ వన్‌లో కమోడిటీస్, కరెన్సీల చీఫ్ టెక్నికల్ రీసెర్చ్ అనలిస్ట్ తేజస్ అనిల్ షిగ్రేకర్ మాట్లాడుతూ.. అంతర్జాతీయంగా వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టాయి. దక్షిణ కొరియా, జపాన్, భారతదేశంతో సంభావ్య వాణిజ్య ఒప్పందాల గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచనలతోపాటు.. చైనా, అమెరికా మధ్య ట్రేడ్ వార్ ఉధృతి కూడా కాస్త తగ్గుముఖం పట్టింది. దీంతో బంగారం ధరలు తగ్గుదలకు కారణం అవుతున్నాయని తెలిపారు.నిర్మల్ బ్యాంగ్ కమోడిటీస్ రీసెర్చ్ హెడ్ కునాల్ షా మాట్లాడుతూ.. రాబోయే మూడు నుంచి నాలుగు నెలల్లో అంతర్జాతీయంగా బంగారం ధర ఔన్సు కు 3,000 డాలర్ల లేదా 2,950 డాలర్లకు చేరుకుంటుంది. భారత్ లో 10గ్రాముల 24క్యారట్ల గోల్డ్ రేటు రూ. 88,000 దిగువకు పడిపోతుందని ఆయన అంచనా వేశారు. ఇదే అభిప్రాయాన్ని ఏంజెల్ వన్ కు చెందిన అనిల్ షిగ్రేకర్ వ్యక్తం చేశారు. వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడం వల్ల బంగారంపై ఇన్వెస్టర్ల పెట్టుబడి తగ్గుతుందని, తద్వారా రాబోయే కొద్దికాలంలో గోల్డ్ రేటు మరింత తగ్గుతుందని అంచనా వేశారు.బంగారాన్ని సేఫ్ ఇన్వెస్ట్మెంట్ అని పిలుస్తారు. ఇందులో పెట్టుబడి పెట్టడం ద్వారా బంగారానికి డిమాండ్ ఏర్పడి ధరలు భారీగా పెరుగుతాయి. అయితే మళ్లీ స్టాక్ మార్కెట్లో లాభాల బాట పట్టిందంటే ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారం నుంచి తొలగించి స్టాక్ మార్కెట్లో పెడతారు.

# అటు భద్రాద్రి.. ఇటు పాపికొండలు

- పర్యాటక సందడి షురూ - శైవక్షేత్రాల సందర్శనకు చలో
- సిటీ టూర్.. అనంతగిరి పర్యటన
- తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రత్యేక ప్యాకేజీలు





పర్యాటక సందడి తిరిగి మొదలైంది. కోవిడ్ కారణంగా చాలా కాలంగా ఇళ్లకే పరిమితమైన నగరవాసులు కాలక్షేపం కోసం పర్యటనలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ పర్యాటకుల అభిరుచికి అనుగుణమైన ప్యాకేజీలను రూపొందించింది. నగరంలోని చారిత్రక, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ఏసీ, నాన్ ఏసీ పర్యటన కోసం ఏసీ వాహనాల్లో రూ.350, నాన్ ఏసీ వాహనాల్లో రూ.250 వరకు చార్జీ ఉంటుంది. పర్యటనలో భాగంగా టిఫిన్, భోజనం, వివిధ ప్రాంతాల్లో సందర్శన టికెట్ల రుసుము పర్యాటకులే చెల్లించాల్సి ఉంటుంది. రవాణా సదుపాయాన్ని మాత్రమే పర్యాటక అభివృద్ధి సంస్థ కల్పిస్తుంది. హుస్సేన్‌సాగర్‌లో బోటు షికారు కూడా అందుబాటులోకి తెచ్చారు.కాకతీయ రీజియన్ యాత్ర: ఉదయం 9.30 గంటలకు హైదరాబాద్ నుంచి బస్సు బయలుదేరుతుంది. 2వ రోజు రాత్రి 9 గంటలకు తిరిగి చేరుకుంటారు. కాళేశ్వరం, రామప్ప, వేయిస్తంభాల గుడి, యాదాద్రి, కీసర తదితర పుణ్యక్షేత్రాల సందర్శన ఉంటుంది. పెద్దవారికి రూ.1,550, పిల్లలకు రూ.1,320 చొప్పున చార్జీ ఉంటుంది.



**శైవ క్షేత్రాల సందర్శన..**

శాతవాహన యాత్ర: ఈ పర్యటన కోసం నగరం నుంచి ప్రతి సోమవారం ఉదయం 7 గంటలకు బయలుదేరి తిరిగి రాత్రి 10 గంటలకు చేరుకుంటారు. వేములవాడ, కొండగట్టు, ధర్మపురి తదితర ఆలయాల సందర్శన ఉంటుంది.

బస్సు చార్జీ పెద్దవారికి రూ.1300, పిల్లలకు రూ.1040 చొప్పున ఉంటుంది. ఆలయ ప్రవేశ రుసుము, భోజనం వంటివి పర్యాటకులే ఏర్పాటు చేసుకోవాలి. పంచారామాలకు: ఆంధ్రప్రదేశ్‌లోని పంచారామాలకు కూడా హైదరాబాద్ నుంచి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. ఇది 3 రోజుల పాటు ఉంటుంది. ఉదయం 9 గంటలకు బయల్దేరి 3వ రోజు ఉదయం 7 గంటలకు తిరిగి నగరానికి చేరుకుంటారు. అమరావతి, పాలకొల్లు, భీమవరం, ద్రాక్షారామం, సామర్లకోట క్షేత్రాలను సందర్శించవచ్చు. పెద్దవారికి రూ.3,500, పిల్లలకు రూ.2,800 చొప్పున చార్జీలు ఉంటాయి.

బస్సుల్లో హైదరాబాద్‌ను సందర్శించే సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది.

**ప్రకృతి ఒడిలో..** పాపికొండల యాత్ర: ఇది ప్రతి శుక్రవారం ఉంటుంది. రాత్రి 8.30 గంటలకు బయలుదేరుతారు. శనివారం ఉదయం భద్రాద్రికి చేరుకుంటారు. శ్రీరాముడి దర్శనం అనంతరం పర్ణశాలకు వెళ్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం పాపికొండలకు వెళ్తారు. రాత్రికి కొల్లూరులోని బ్యాంబూ హట్స్‌లో బస ఉంటుంది. మరుసటి రోజు బయలుదేరి తిరిగి నగరానికి చేరుకుంటారు. పెద్దవారికి చార్జీ రూ.4,594 ఉంటుంది. పిల్లలకు ఇందులో 80 శాతం వరకు చార్జీ ఉంటుంది.

**ఆధ్యాత్మికం.. రమణీయం..** అనంతగిరిహిల్స్: వికారాబాద్ సమీపంలోని అద్భుతమైన పర్యాటక ప్రాంతం అనంతగిరి విహారం కోసం నగరం నుంచి ఉదయం 9 గంటలకు బయల్దేరి రాత్రి 8 గంటలకు తిరిగి చేరుకుంటారు. అనంతగిరి కొండల్లో రమణీయమైన ప్రకృతిని ఆస్వాదించడంతో పాటు, పద్మనాభస్వామి ఆలయాన్ని సందర్శించవచ్చు. ఈ టూర్ కోసం పెద్దవారికి రూ.900, పిల్లలకు రూ.720 చొప్పున చార్జీ ఉంటుంది.

**సిటీ టూరు.. బోటు షికారు..** సిటీ టూర్‌లో భాగంగా బిర్లా టెంపుల్, నిజామ్ మ్యూజియం, చౌమొహల్లా ప్యాలెస్, చార్మినార్ (బయట నుంచి మాత్రమే), జూపార్కు, తారామతి బారాదరి, గోల్కొండ తదితర పర్యాటక ప్రాంతాలను సందర్శించవచ్చు.ఈ





### 60 నుంచి 70 శాతం కోకోతో తయారైన

# చాక్లెట్లు, బచ్చలి కూర తిన్నారంటే!

ఇటీవల కాలంలో వయసుతో సంబంధం లేకుండా గుండె జబ్బుల బారిన పడటం, కొందరు ఆకస్మాత్తుగా మృత్యువాత పడటాన్నీ చూస్తున్నాం, వింటున్నాం. గుండె ఆరోగ్యాన్ని పదికాలాలు పదిలంగా ఉంచుకోవాలంటే నిత్యం వ్యాయామం చేయడంతోపాటు సరైన పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి. కొన్నిరకాల ఆహారాలు గుండె జబ్బులు వచ్చే అవకాశాలను పెంచుతాయి. కానీ కొన్ని మాత్రం గుండె ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి. ఈ క్రమంలోనే గుండె ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన ఆహారం ఏమిటో, దానిని ఎందుకు, ఎలా తీసుకోవాలో తెలుసుకుందాం.

**ఫైబర్ ఎక్కువగా ఉండాలి..** నిత్యం మనం తీసుకునే ఆహారంలో ఫైబర్ ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. దీంతో గుండె సంబంధ వ్యాధులు వచ్చే అవకాశాలు బాగా తగ్గుతాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో వెల్లడైంది.ఫైబర్ హైబీపీని తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తుంది. దీంతో హార్ట్ స్ట్రోక్స్ రాకుండా ఉంటాయి.ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు గుండె ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి.ఇవి ఉన్న ఆహారాన్ని నిత్యం తీసుకోవాలి.దీంతో శరీరంలో వాపులు తగ్గుతాయి. తద్వారా గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది.చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి కనుక వాటిని తరచూ తినడం వల్ల గుండె వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు.

**వెజిటేరియన్లు ఎలా?** ఇక వెజిటేరియన్లు నట్స్, సీడ్స్ తినడం ద్వారా ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు లభిస్తాయి.బాదంపప్పు, వాల్‌నట్స్ వంటి వాటిని నిత్యం గుప్పెడు మోతాదులో తింటే గుండె జబ్బులు రాకుండా ఉంటాయి.వీటిల్లో ఉండే పోషకాలు గుండె ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుతాయి.నట్స్‌ను తినడం వల్ల అధిక బరువు తగ్గుతారు.

**అధిక బరువు తగ్గించుకుంటేనే..** అధికంగా బరువు ఉండడం వల్ల కూడా గుండె వ్యాధులు వచ్చేందుకు అవకాశం ఉంటుంది. కనుక బరువును ఎప్పుడూ నియంత్రణలో ఉంచుకోవాలి. అధికంగా బరువు ఉన్నవారు బరువు తగ్గే ప్రయత్నం చేయాలి. దీనివల్ల గుండె వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు.

**ప్రొటీన్ ఫుడ్ :** ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవటం మంచిది.చికెన్, ఫిష్ పప్పులు, ఫ్యాట్ తక్కువ ఉన్న పాలూ, పాల పదార్థాలూ, ఎగ్స్‌లో ప్రొటీన్ పుష్కలంగా లభిస్తుంది.అదే విధంగా కూరగాయలూ, పండ్లలో విటమిన్స్, న్యూట్రియెంట్స్ లభిస్తాయి. వీటిలో కాలరీలు తక్కువ, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. కూరగాయలూ, పండ్లూ వంటివి శాకాహారం లో ఉండే కొన్ని గుణాలు కార్డియో వాస్క్యులర్ డిసీజెస్ రాకుండా చేస్తాయి.

**కొలెస్ట్రాల్‌ను తగ్గించుకునేందుకు..** సాల్మన్ ఫిష్, ట్యూనా, హెర్రింగ్ లాంటి చేపలు గుండెకు ఆరోగ్యకరం. వీటిలో గుండె కొట్టుకోవడంలో తేడానీ, రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడాన్నీ, ట్రై గ్లిజరైడ్స్‌నూ తగ్గించే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ వీటిలో ఎక్కువుంటాయి. వారానికి కనీసం రెండు సార్లయినా ఈ చేపలు తింటే బెటరని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ సిఫార్సు చేసింది. ఓట్ మీల్ తింటే మంచిది. పీచు పదార్థం ఉండే ఈ ఓట్ మీల్ ఒంట్లో కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. జీర్ణకోశ మార్గంలో ఇది ఒక స్పాంజ్‌లా పనిచేసి, కొలెస్ట్రాల్‌ను నానిపోయేలా చేసి, రక్తంలో ఇంకిపోకుండా ఒంట్లో నుంచి తొలగిస్తుంది. హోల్ వీట్ బ్రెడ్ లాంటి తృణధాన్యాలతో చేసినవి తిన్నా మంచిదే.స్ట్రాబెర్రీలు, బ్లూ బెర్రీల లాంటివి తింటే, ఆ పండ్లలో ఉండే ఫైటోన్యూట్రియెంట్స్, పీచుపదార్థాలు రక్తనాళాల్ని వెడల్పు చేసి, గుండె పోటు వచ్చే అవకాశాలు తగ్గిస్తాయని ఒక పరిశోధనలో వెల్లడైంది.

**చాక్లెట్లు కూడా..** డార్క్ చాక్లెట్లు, అంటే కనీసం 60 నుంచి 70 శాతం కోకోతో తయారైన చాక్లెట్లు తింటే, అధిక రక్తపోటు, రక్తం ఊరిగే గట్టకట్టుకుపోవడం లాంటివి తగ్గుతాయి.అయితే, మామూలు మిల్క్ చాక్లెట్లు, క్యాండీ బార్‌ల వల్ల ఉపయోగం లేదు. అయితే వీటిని కూడా చాలా పరిమితంగా తీసుకోవాలి.

**వీటిని తీసుకుంటే..** విటమిన్ 'సి' ఎక్కువగా ఉండే బత్తాయిలు, కమలా పండ్ల లాంటి నిమ్మజాతి పండ్లు తినాలి. అయితే, ఈ పండ్ల రసాల్లో మళ్ళీ అతిగా పంచదార కలుపుకోకూడదు.సోయా పాలు, సోయా జున్ను (తోఫూ) తింటే ఒంటికి కావాల్సిన ప్రొటీన్లు వస్తాయి.అనారోగ్యకరమైన కొవ్వు, కొలెస్ట్రాల్ ఒంట్లో చేరవు. సోయా ప్రొటీన్లు ఒంట్లో చెడ్డ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి.

**ఈ కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో..** బంగాళదుంపలు అనగానే అతిగా పిండిపదార్థమని చాలామంది పక్కనపెడుతుంటారు.

కానీ, అతిగా వేయించనంత వరకు బంగాళదుంపలు గుండెకు ప్రమాదకరం కావు. పొటాషియం ఎక్కువగా ఉండే వీటిలో ఫైబర్ ఉంటుంది.టొమాటోలలో కూడా గుండెకు ఆరోగ్యమిచ్చే పొటాషియం ఉంటుంది. ఇందులోని విటమిన్లు రక్తాన్ని శుద్ధి చేస్తాయి. గుప్పెడన్ని నట్స్ అంటే బాదంపప్పు, అక్రోటు కాయలు (వాల్‌నట్స్), వేరుసెనగ లాంటివి తగు మోతాదులో తినాలి. వాటిలో చెడ్డ కొలెస్ట్రాల్‌ను తగ్గించే విటమిన్ 'ఇ' ఉంటుంది.బచ్చలి కూర లాంటి ఆకుకూరలు గుండెకు అదనపు బలం ఇస్తాయి.దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. రోజూ నిర్ణీత మోతాదులో కనీసం మూడు నెలల పైగా దానిమ్మ రసం తాగితే, గుండెకు రక్తప్రసారం బాగా మెరుగవుతుంది.దానిమ్మ పండు గుండె రక్తనాళాల్లో పేరుకుపోయే అడ్డంకులు (ప్లాక్స్)నూ శుభ్రం చేస్తాయి. యాపిల్ పండ్లు కూడా.అవిశె గింజలలో (ఫ్లాక్ సీడ్స్) పీచు, ఒమెగా ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. వాటిని రోజుకు 20 గ్రాములు తింటే మేలు.

# వర్క్ ఫ్రమ్ బెంగళూరు...

**విజయవాడ :** రాజకీయాలు చాలా దూకుడుగా ఉన్నాయి. ముఖ్యంగా రాజకీయ ప్రత్యర్థులపై ఒక రకమైన ముద్ర వేస్తుంటారు. ఈ ఎన్నికల్లో దారుణంగా దెబ్బతిన్న వైయస్ జగన్మోహన్ రెడ్డి పై కూటమి నేతలు ఇప్పుడు అదే ప్రయత్నం చేస్తున్నారు. ఆయన జనాలతో మమేకం కావడం లేదని, జనాల సమస్యలు పట్టించుకోవడంలేదని, ఉంటే తాడేపల్లి ప్యాలెస్, లేకుంటే బెంగళూరు యలహంక ప్యాలెస్ అంటూ విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి సైతం ఆ రెండు ప్యాలెస్ లను దాటి బయటకు వచ్చేందుకు ఇష్టపడడం లేదు. మొన్న ఆ మధ్యన గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లారు. అటు తరువాత కేసుల్లో ఇరుక్కున్న నేతల పరామర్శకు వెళ్లారు. అంతకుమించి బయటకు కనిపించడం లేదు. జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు తాడేపల్లి ప్యాలెస్ లోనే ఎక్కువగా ఉండేవారు. అటు హైదరాబాద్ కానీ.. ఇటు బెంగళూరు కానీ వెళ్లేవారు కాదు. ఏదో ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే ఆయన రాష్ట్రం దాటి వెళ్లేవారు. అలాగని ప్రజల్లోకి కూడా వచ్చేవారు కాదు. కానీ ఎన్నికలకు ముందు సంక్షేమ పథకాలకు సంబంధించి బటన్ నొక్కేందుకు మాత్రం జిల్లాల పర్యటనకు వచ్చేవారు. అంతకుమించి వచ్చిన సందర్భాలు కూడా చాలా తక్కువ. అప్పుడప్పుడు పులివెందుల వెళ్లేవారు. ఇడుపాలపాయను సందర్శించేవారు. కానీ ఇప్పుడు నెల రోజుల్లో 20 రోజులు బెంగళూరు ప్యాలెస్ లోనే గడుపుతున్నారు. హైదరాబాద్ ముఖం చూపడం లేదు. అక్కడ ఇంట్లో వైయస్ షర్మిల ఉండడంతో వెళ్లడానికి వీలు లేకుండా పోతుందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.ప్రస్తుతం జగన్ ఎక్కువగా బెంగళూరులో ఉంటున్నారు. అక్కడ ఆయనకు సువిశాలమైన ప్యాలెస్ ఉన్న సంగతి తెలిసిందే. ఆయన ఎంతో ముచ్చట పడి కట్టుకున్నారు ఆ ప్యాలెస్ ను. సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తర్వాత బెంగళూరు ప్యాలెస్ కు వెళ్లి విడిది చేసేవారు జగన్మోహన్ రెడ్డి. అయితే అప్పట్లో కాంగ్రెస్ అగ్ర నేతలతో చర్చలు జరిపేందుకు ఆ ప్యాలెస్ కు ఎక్కువగా వెళ్లేవారని ప్రచారం నడిచింది. ఎన్ని రకాల విమర్శలు వచ్చినా ఇప్పుడు ఆ ప్యాలెస్ నుంచి తాడేపల్లికి రాకపోకలు సాగిస్తున్నారు. వారంలో నాలుగు రోజులు పాటు బెంగళూరులో ఉంటే.. మూడు రోజులపాటు తాడేపల్లి లో ఉంటున్నారు. మొన్న ఆ మధ్యన జిల్లాల పర్యటనకు సిద్ధమని ప్రకటించారు. కానీ ఆరు నెలలు అవుతున్న జిల్లాల పర్యటనకు సంబంధించి ఎటువంటి కార్యాచరణ ప్రారంభించలేదు.అయితే జగన్మోహన్ రెడ్డి పై కూటమి నేతలు గురిపెట్టారు. ఆయన విషయంలో కొత్త పేరును తెరపైకి తెచ్చారు. జగన్ 'వర్క్ ఫ్రం బెంగళూరు' అనే టైటిల్ ఇచ్చేశారు. రాష్ట్రంలో రైతుల దుస్థితి, సీఎం చంద్రబాబు పనితీరుపై ఇటీవల జగన్మోహన్ రెడ్డి ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. వర్క్ ఫ్రం బెంగళూరు అంటూ కామెంట్స్ చేశారు. హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత సైతం ఇదే కామెంట్లు చేశారు. వర్క్ ఫ్రం బెంగళూరు చేసే జగన్మోహన్ రెడ్డికి రాష్ట్రంలో పరిస్థితులు ఏం అర్థమవుతాయని వ్యాకరించారు. ఉంటే తాడేపల్లి, లేకపోతే బెంగళూరు.. ఇంతేగా జగన్ తీరు అని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నప్పుడు తాడేపల్లికి పరిమితమైన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు బెంగళూరులోనే ఉండిపోతుండడంపై.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో సైతం ఆందోళన వ్యక్తం అవుతోంది.

# వదినతో అక్రమ సంబంధం

## – భార్యను చంపేసిన భర్త

**హైదరాబాద్ :** అక్రమ సంబంధంతో భార్యను కడతేర్చాడు ఓ భర్త.. భార్య అక్కపై కన్నేసి.. తాళి కట్టిన భార్యను నిత్యం వేధింపులకు గురిచేశాడు. వదినతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఇదేంటని ప్రశ్నించిన భార్యను విపరీతంగా కొట్టడంతో ప్రాణాలు కోల్పోయింది. అయితే అతి తెలివి ఉపయోగించి గుండెపోటుతో మరణించిందని నమ్మించే ప్రయత్నం చేశాడు. హైదరాబాద్ మహానగరంలో జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ప్రియురాలిపై మోజులో కట్టుకున్న భార్యను అడ్డ తొలగించుకోవాలనుకున్నాడు. అక్రమ సంబంధం కోసం తాళి కట్టిన భార్యను అంతం చేశాడు భర్త అనిల్. వదినపై వ్యామోహంతో కట్టుకున్న భార్య సాహితిని చంపేశాడు భర్త రేగుల అనిల్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణానికి చెందిన సాహితికి ఖమ్మం పట్టణానికి చెందిన రేగుల అనిల్ అనే వ్యక్తితో గత కొన్ని సంవత్సరాలు క్రితం వివాహం పెద్దల సమక్షంలో జరిపించారు. పోలీస్ డిపార్ట్మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న అనిల్ వివాహం అనంతరం హైదరాబాద్‌కు మకాం మార్చాడు.కొన్నాళ్లు సాఫీగా సాగిన కాపురం.. ఆ తర్వాత సాహితి అక్కపై కన్నేసి ఆమెతో వివాహేతరసంబంధం పెట్టుకున్నాడు. విషయం బయటపడటంతో తరుచు భార్యాభర్తల మధ్య గొడవలు జరిగేవి. ఈ క్రమంలోనే భార్య సాహితిని నిత్యం వేధింపులకు గురి చేశాడు అనిల్. గతంలో పలుమార్లు అనిల్ పద్ధతి మార్చుకోవాలని పెద్దల సమక్షంలో హెచ్చరించినా అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. ఈ క్రమంలోనే మరోసారి భార్యాభర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. దీంతో భార్య సాహితిని విపరీతంగా కొట్టడంతో దెబ్బలు తాళలేక చనిపోయిందని ఆమె కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు.

అయితే, పాల్వంచలో ఉన్న మృతురాలి కుటుంబ సభ్యులకు, ఫోన్ చేసి.. సాహితి గుండె పోటుతో చనిపోయినట్లు చిత్రీకరించేందుకు ప్రయత్నించాడని తెలిపారు.మృతురాలు తల్లిదండ్రులు, బంధుమిత్రులు హైదరాబాద్ వెళ్లి మృతదేహాన్ని పాల్వంచకు తరలిస్తున్న తరుణంలో ఆమె ఒంటిపై గాయాలను గుర్తించారు. దీంతో బంధువులు నిలదీయడంతో భర్త అనిల్ అక్కడి నుంచి పారిపోయాడు. అనంతరం బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో భర్తతోపాటు అత్తామామలపై ఫిర్యాదు చేశారు మృతురాలు కుటుంబీకులు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# హైడ్రాకు స్వచ్ఛందంగా ఫిర్యాదులు

## – ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు ముందుకు వస్తున్న ప్రజలు

**హైదరాబాద్** ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంతో హైడ్రాపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోంది. దశాబ్దాల సమస్యలకు రోజుల్లో హైడ్రా పరిష్కారం చూపడంతో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. ప్రభుత్వ భూములు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు, చెరువులు, నాలాల కబ్జాలను చూసి తమకెందుకులే అనుకోకుండా.. హైడ్రా ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి ఫిర్యాదులు చేస్తున్నారు. రహదారిపై ఉన్న ఆటంకాలను వదిలేసి.. చుట్టు తిరిగి వెళ్లే వారు.. ఇప్పుడు ప్రజావాణిలో ఫిర్యాదు చేసి రాజమార్గంలో ప్రయాణించాలని చూస్తున్నారు. సోమవారం హైడ్రా ప్రజావాణి ఫిర్యాదుల్లో బాధితుల కంటే సామాజిక కోణంలో ఆలోచించేవారే ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. మొత్తం 54 ఫిర్యాదులు ప్రజావాణికి వచ్చాయి. ఫిర్యాదులను హైడ్రా ఫైర్ విభాగం అదనపు సంచాలకులు శ్రీ వర్ల. పాపయ్య గారు పరిశీలించారు. ఫిర్యాదు వెనుక ఉద్దేశాలను అడిగి తెలుసుకున్నారు. గూగుల్ మ్యాప్స్, సాటిలైట్ ఇమేజీలతో ఫిర్యాదులను పరిశీలించి తదుపరి చర్యలను సూచించారు.

# సింహాచలం ఘటన..ఏడుగురిపై వేటు

**విశాఖపట్నం** సింహాచలం ఆలయ గోడ కూలిన ఘటనలో ప్రభుత్వ చర్యలు ప్రారంభం అయ్యాయి. ఘటనలో బాధ్యులపై చర్యలు తీసుకుంది ప్రభుత్వం. ముగ్గురు సభ్యులు కమిటీ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దేవదాయ, పర్యాటక శాఖలకు చెందిన ఏడుగురిపై సస్పెన్షన్ వేటు వేసింది. కాంట్రాక్టర్ను బ్లాక్లిస్టులో పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాంట్రాక్టర్ సహ ఇద్దరు అధికారులపై క్రిమినల్ చర్యలకు ఆదేశం ఇచ్చింది. సింహాచలం ఆలయ ఈవో కే.సుబ్బారావు, ఈఈ శ్రీనివాసరాజు, ఏపీటీడీసీ ఈఈ రమణ, డిప్యూటీ ఈజూ కే.ఎస్.మూర్తి, ఏపీటీడీసీ డిప్యూటీ ఈఈ స్వామి, ఏపీటీడీసీ ఏఈ పి.మదన్, ఆలయం జేఈ కే.బాబ్జీపై సస్పెన్షన్ వేటు వేసింది.

# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

**పెద్దపల్లి** పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవా రం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ పై సమీక్షృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.

జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియ ల్ పాఠశాలల, హస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగింద ని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించు కుంటూ సమ్మర్ సీజన్ పూర్తయ్యే లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించా రు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఈఈ గిరీష్ బాబు, ఏవో శ్రీనివాస్, సంబం ధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు, మన్యం వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు

**–నేడు విప్లవ వీరుడు అల్లూరి వర్ధంతి**

**( పెండ్యాల రామ్ కుమార్, మంథని )**



మన్యం ప్రజల హక్కుల కోసం, భారతమాత స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అల్లూరి. రెండేళ్ల పాటు బ్రిటిషర్లకు కంటిమీద కనుకులేకుండా చేసిన సీతారామరాజు.. తనను నమ్ముకున్న ప్రజల కోసం ప్రాణత్యాగం చేశారు. 1924 మే 7న శాశ్వత నిద్రలోకి వెళ్లిపోయారు. నేడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి. ఈ సందర్భంగా ఆ మహావీరుడిని ఒకసారి స్మరించుకుందాం...అల్లూరి సీతారామరాజు 1897 జులై 4న విశాఖపట్నం జిల్లా పాండ్రంగిలో జన్మించారు. అయితే పెరిగింది మాత్రం పశ్చిమ గోదావరి జిల్లా మోగల్లులో. రామరాజు తండ్రి వెంకట రామరాజు, తల్లి సూర్యనారాయణమ్మ. 9వ తరగతి వరకు చదివిన అల్లూరి.. సంస్కృతం, జోతిష్యశాస్త్రం, జాతక శాస్త్రం, విలువిద్య, గుర్రపు స్వారీలో ప్రావీణ్యం పొందారు. 1917లో విశాఖపట్నం జిల్లా క్రిష్ణదేవీపేట ద్వారా మన్యంలోకి అడుగుపెట్టారు. మన్యం ప్రజల దీన స్థితిగతులను పరిశీలించి, బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా విప్లవానికి సిద్ధం కావాలని మన్యం ప్రజలను పురిగొల్పారు. సీతారామరాజు ప్రధాన అనుచరుడు, సేనాని గాం గంటందొర. ఈయనది నడింపాలెం గ్రామం.గంటందొర, మిగిలిన అనుచరుల సాయంతో బ్రిటిష్ అధికారులపై విప్లవానికి అల్లూరి తెరతీశారు. 1922 ఆగస్టు 22న చింతపల్లి పోలీస్ స్టేషన్‌పై తొలిసారి దాడి చేశారు. 23వ తేదీన క్రిష్ణదేవీపేట పోలీస్ స్టేషన్, 24న తూర్పుగోదావరి జిల్లా రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్‌పై దాడిచేశారు. ఈ మూడు స్టేషన్లపై దాడి ద్వారా భారీగా ఆయుధాలను సేకరించుకొని విప్లవం ప్రారంభించారు. ఇక అక్కడి నుంచి వరసపెట్టి పోలీస్ స్టేషన్లపై దాడులు చేస్తూ బ్రిటిష్ అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు అల్లూరి. ఈ విప్లవాన్ని ఎలాగైనా అణచివేయాలని నిర్ణయించుకున్న బ్రిటిష్ ప్రభుత్వం.. మన్యంలో ముమ్మర చర్యలు చేపట్టి చాలా మంది రాజు అనుచరులను చంపేసింది.

బ్రిటిష్ ప్రభుత్వం మన్యం ప్రజలను కాల్చుకు తినడం మొదలుపెట్టింది. ప్రభుత్వం ప్రజలను పెడుతున్న కష్టాలను చూడలేని రాజు ప్రాణత్యాగానికి సిద్ధపడ్డారు. 1924 మే 7న విశాఖపట్నం జిల్లా మంప గ్రామానికి సమీపాన రాజు స్వయంగా లొంగిపోయారు. సీతారామరాజుపై పగతో రగిలిపోతున్న బ్రిటిష్ అధికారులు ఆయన్ని చింతచెట్టుకు కట్టి కాల్చిచంపారు. మే 8న రాజు అనుచరులు ఆయన భౌతికకాయాన్ని క్రిష్ణదేవీపేటకు తీసుకువచ్చి తాండవనది పక్కన దహన క్రియలు జరిపారు. సీతారామరాజు ఆశించి కలలుగన్న స్వాతంత్ర్యం ఆయన ఆత్మత్యాగం చేసిన 28 సంవత్సరాలకు ఆగస్టు 15, 1947న భారత ప్రజలకు లభించింది.

# భారత దేశానికి జాతీయ గీతాన్ని అందించిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్

**–నేడు ఆయన జయంతి**

**( పెండ్యాల రామ్ కుమార్, మంథని )**



భారత దేశానికి జాతీయ గీతాన్ని అందించిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ వంగదేశంలో 1861 మే 7 వ తేదీన దేవేంద్రనాథ ఠాగూర్, శారదాదేవీలకు పద్నాలుగవ సంతానంగా జన్మించాడు. ఠాగూర్ గానూ, రవీంద్రుని గాను ప్రసిద్ధుడైన ఈయన తన గీతాంజలి కావ్యానికి సాహిత్యంలో నోబెల్ బహుమతిని అందుకున్నాడు. నోబెల్ బహుమతిని అందుకున్న మొట్టమొదటి ఆసియావాసి ఈయనే. రవీంద్రుడు కేవలం రచయితగానే ఉండిపోక, బాలల హృదయాలను వికసింపచేయటానికై ప్రాచీన మునుల గురుకులాల తరహాలోనే శాంతినికేతన్‌గా ప్రసిద్ధి గాంచిన విశ్వభారతి విశ్వవిద్యాలయాన్ని స్థాపించాడు. అది అయిదుగురు విద్యార్థులతో మొదలై, క్రమంగా విస్తరించింది. చిన్న పిల్లలు ఉపాధ్యాయుల ఇళ్ళల్లో భోజనం చేసేవారు. ప్రాతఃకాలానే నిద్ర లేవడం, కాలకృత్యాలు తీర్చుకొని, తమ గదులను తామే శుభ్రపరచుకొని స్నానం చేయడం, ప్రార్థన చేయటం, నియమిత వేళలలో నిద్ర పోవటం వారి దినచర్య. ఆరోగ్యం కాపాడుకోవటం, పరిశుభ్రత, సత్యాన్నే పలుకుట, కాలినడక, పెద్దలను, గురువులను గౌరవించటం వారికి నేర్పేవారు. 1919 లో కళా భవన్ ను ఆయన స్థాపించారు. ఇక్కడ విద్యార్థులు వివిధ కళాలను నేర్చుకునేవారు.స్వాతంత్ర్య సాధన,జనగణమణరవీంద్రుడు మొదటి నుండి జాతీయ భావాలున్నవాడు. హిందూ మేళాలో దేశభక్తి గీతాలను పాడాడు. పృథ్వీరాజు పరాజయం గురించి ప్రబోధాత్మక పద్యనాటకాన్ని రచించాడు. బ్రిటీష్ ప్రభుత్వం తిలక్‌ను నిర్భంధించినపుడు రవీంద్రుడు తీవ్రంగా విమర్శించాడు. బెంగాల్ విభజన ప్రతిఘటనోద్యమంలో రవీంద్రుడు ప్రముఖపాత్ర వహించాడు. జాతీయ నిధికి విరాళాలు వసూలు చేశాడు. రవీంద్రనాథ టాగోర్ 1896 లో జరిగిన కలకత్తా కాంగ్రెస్ సదస్సులో మొట్టమొదటిగా బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరాన్ని ఆలపించాడు. రవీంద్రుడు వ్రాసిన ' జనగణమణ ' ను జాతీయ గీతంగా ప్రకటించేముందు "వందేమాతరం", "జనగణమన" లపై దేనిని జాతీయ గీతంగా ప్రకటించాలని సుదీర్ఘ చర్చ, తర్జన భర్జనలు జరిగాయి. అంతిమంగా రవీంద్రుడి 'జనగణమన' దే పైచేయి అయింది. దీంతో రాజ్యాంగ సభ కమిటీ అధ్యక్షుడు బాబూ రాజేంద్ర ప్రసాద్ 1950 జనవరి 24న జనగణమన ను జాతీయ గీతంగా వందేమాతరం ను జాతీయ గేయంగా ప్రకటించాడు. అదే సమయంలో రెండూ సమాన ప్రతిపత్తి కలిగి ఉంటాయని స్పష్టం చేసాడు. రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైనపుడు రవీంద్రుడు మానసికంగా కృంగిపోయి అనారోగ్యానికి గురి అయ్యాడు. తీవ్రంగా వ్యాధితో బాధపడుతూ, చికిత్సకై కలకత్తా నగరానికి వెళ్లాడు. కానీ ప్రయోజనం లేకపోయింది. రచయితగా, సంగీతవేత్తగా, చిత్రకారునిగా, విద్యావేత్తగా గొప్ప మానవతావేత్తగా టాగూర్ చరిత్రలో నిలిచిపోయాడు. గీతాంజలి', గోరా, ఘరే బైరే మొదలైన రచనలన్నీ సహజత్వం ఉట్టిపడేలా సామాన్యులకు సైతం సులభంగా అర్థమయ్యేలా వాడుక భాషలో, సరళమైన శబ్దాలతో ఉండేలా, దేశభక్తిని, విశ్వమానవ సౌభ్రాతత్వం చాటేలా రెండు గీతాలను భారతదేశం(జనగణమన), బంగ్లాదేశ్ (అమార సోనార్ బంగ్ల) జాతీయ గీతాలను రచించారు. ఈయన కేవలం గీత రచయిత మాత్రమే కాదు.. నాటక రచయిత, నాటక కర్త, వక్త, వ్యాఖ్యతగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రసిద్ధి చెందాడు. వీటితో పాటు ప్రపంచ ప్రజలందరినీ ఉత్తేజపరిచే సందేశాన్నిచ్చిన విశ్వకవి మాతృభూమి, మానవ సంబంధాలపట్ల అచంచలమయిన నమ్మకం, ప్రేమాభిమానాలు కలిగి ఉన్న విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ 1941వ సంవత్సరంలో ఆగస్టు 7వ తేదీన తుదిశ్వాస విడిచారు. రవీంద్రుని రచనలలో గీతాంజలి చాలా గొప్పది. ప్రపంచ సాహిత్యంలో ఇది గొప్ప రచన. మానవుని కృంగదీసే నిరాశా నిస్పృహలను, సకల సృష్టిని ప్రేమభావంతో చూచి శ్రమ యొక్క గొప్పతనాన్ని సూచించే మహత్తర సందేశం గీతాంజలిలోని ముఖ్యాంశం. రవీంద్రుని గీతాంజలిలో విస్తృతంగా జనప్రియమైన రచన, "ఎక్కడ మనస్సు నిర్భయంగావుంటుందో,ఎక్కడమానవుడు సగర్వంగా తల ఎత్తుకుని తిరుగుతాడో,ఎక్కడవిజ్ఞానం స్వేచ్ఛగా మనగలుగుతుందో,ఎక్కడ ప్రపంచం ముక్కముక్కలై ఇరుకైన గోడల మధ్య మ్రగ్గిపోవదో,ఎక్కడ మాటలు అగాధమైన సత్యం నుంచి బాహిరిల్లుతవో,ఎక్కడా విరామమైన అన్వేషణ,పరిపూర్ణత వైపు చేతులుచాస్తుందో,ఎక్కడ పరిశుద్ధ జ్ఞానవాహిని మృతాంధ విశ్వాసపుటెడారిలో ఇంకిపోదో,తలపులో పనిలో నిత్య విశాల పథాలవైపు ఎక్కడ మనస్సు పయనిస్తుందో–ఆ స్వేచ్ఛాస్వర్గంలోకి, తండ్రీ! నా దేశాన్ని మేల్కొంచేట్టు అనుగ్రహించు. ఇది యిప్పటికి ఎప్పటికి ఓ మహా అద్భుత కావ్యం చరిత్రలో నిలిచిపోతుంది.

# నాల్గవ ఆర్థిక వ్యవస్థగా భారత్

**న్యూఢిల్లీ :** భారతదేశం 2025లో జపాన్‌ను వెనుకబెట్టి ప్రపంచంలో నాల్గో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి తన తాజా వరల్డ్ ఎకనామిక్స్అవుట్ లుక్ పేరిట నివేదికలో ఈ వాదనను చేసింది. అంచనాల ప్రకారం, భారతదేశం నామినల్ జీడీపీ 2025లో 4.187 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుంది, ఇది జపాన్ అంచనా వేసిన 4.186 ట్రిలియన్ డాలర్ల జీడీపీ కంటే కొంచెం ఎక్కువ. అంటే ఒక టఫ్ కాంపిటీషన్‌లో భారతదేశం ఇప్పుడు జపాన్‌ను అధిగమిస్తుంది.2024 వరకు భారతదేశం ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది, కానీ ఎఓఈ ప్రకారం 2025లో భారతదేశం జపాన్‌ను అధిగమించి నాలుగో స్థానానికి చేరుకుంటుంది. అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే భారతదేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు ఇక్కడతో ఆగదు, నివేదిక 2028 నాటికి భారతదేశం జర్మనీని కూడా వెనుకబెట్టి మూడోస్థానంలోని చేరుకుంటుంది.

దీంతో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని చెబుతోంది. భారతదేశం 2027 నాటికి 5 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. నివేదిక 2028 నాటికి భారతదేశం జీడీపీ 5.58 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని, అదే సమయంలో జర్మనీ జీడీపీ 5.25 ట్రిలియన్ డాలర్లుగా ఉంటుందని చెబుతోంది.2025 టాప్ 10 ప్రపంచ ఆర్థిక వ్యవస్థల జాబితాలో భారతదేశం నాలుగో స్థానంలో ఉంటుంది, దీనివల్ల దాని ఆర్థిక స్థాయి మరింత బలపడుతుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి నివేదిక ప్రకారం, అమెరికా 30.5 ట్రిలియన్ డాలర్ల జీడీపీతో మొదటి స్థానంలో ఉంటుంది, అయితే చైనా 19.2 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థతో రెండో స్థానంలో ఉంటుంది. జర్మనీ మూడో స్థానంలో ఉంటుంది, దీని అంచనా వేసిన జీడీపీ 4.74 ట్రిలియన్ డాలర్లు. ఆ తరువాత నాలుగవ స్థానంలో భారతదేశం ఉంటుంది, ఇప్పుడు అంచనా ప్రకారం ఆర్థిక వ్యవస్థ 4.18 ట్రిలియన్ డాలర్లుగా ఉంది.భారతదేశం కంటే కొంచెం వెనుకబడి జపాన్ ఉంటుంది, దీని జీడీపీ 4.18 ట్రిలియన్లు అవుతుంది కానీ ఇది భారతదేశం కంటే కొంచెం తక్కువగా ఉంటుంది. ఆ తరువాత యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) 3.83 ట్రిలియన్లతో ఆరవ స్థానంలో, ఫ్రాన్స్ 3.21 ట్రిలియన్లతో ఏడవ స్థానంలో, ఇటలీ 2.42 ట్రిలియన్లతో ఎనిమిదవ స్థానంలో, కెనడా 2.22 ట్రిలియన్లతో తొమ్మిదవ స్థానంలో మరియు బ్రెజిల్ 2.12 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థతో పదవ స్థానంలో ఉంటుంది.2025లో కూడా అమెరికా, చైనా ప్రపంచంలో అతిపెద్ద రెండు ఆర్థిక వ్యవస్థలుగా ఉంటాయి. ఎఓఈ దశాబ్దం చివరి వరకు ఈ పరిస్థితి కొనసాగుతుందని చెబుతోంది. నివేదికలో భారతదేశం వృద్ధి రేటును 2025 కోసం 6.5 శాతం నుంచి తగ్గించి 6.2 శాతం చేసిందని కూడా తెలిపింది.

దీనికి కారణం అమెరికా టారిఫ్ విధానాల వల్ల ఏర్పడిన ఒత్తిడి. అయితే నివేదికలో భారతదేశం వృద్ధి సాపేక్షంగా స్థిరంగా ఉందని, దీనికి ప్రధాన కారణం గ్రామీణ ప్రాంతాలలో ప్రైవేట్ వినియోగం లేదా వ్యక్తిగత ఖర్చుల పెరుగుదల అని కూడా పేర్కొంది.ప్రపంచం గత 80 సంవత్సరాలుగా నడుస్తున్న ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు మారుతోందని హెచ్చరించింది. కొత్త ఆర్థిక వ్యవస్థ ప్రారంభమవుతోంది. ఈ మార్పుల మధ్య భారతదేశం పాత్ర రానున్న సంవత్సరాల?లో మరింత ముఖ్యమైంది అవుతుంది. భారతదేశ ఆర్థిక వ్యవస్థ దూసుకెళ్తున్న వేగం రానున్న దశాబ్దం భారతదేశానిదే అని సూచిస్తుంది.

# ఏసీబీ కేసులో రాజస్థాన్ ఎమ్మెల్యే

**జైపూర్ :** రాజస్తాన్ కు చెందిన ఎమ్మెల్యే ఒకరు మైనింగ్ యజమాని నుంచి లంచం తీసుకుంటూ దొరికిపోయారు.ఈ వ్యవహారం రాజస్థాన్ రాజకీయాల్లో కలకలం రేపుతోంది. జైకృష్ణ పటేల్ అనే ఎమ్మెల్యే తన క్వార్టర్స్ లో ఓ మైనింగ్ యజమాని నుంచి ఇరవై లక్షలు క్యాష్ తీసుకుంటూండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

అ క్యాష్ ను.. ఎమ్మెల్యే గన్ మెన్ గా ఉన్న వ్యక్తి తీసుకున్నారు. జై కృష్ణ పటేల్ భారత్ ఆదివాసీ పార్టీకి చెందిన ఎమ్మెల్యే. ఇటీవల రాజస్థాన్ శాసనసభలో అక్రమ మైనింగ్ కు సంబంధించి కొన్ని ప్రశ్నలు వేశారు. ఆ ప్రశ్నలు వెనక్కి తీసుకోవడానికి , మళ్లీ ఆడగకుండా ఉండటానికి జైకృష్ణ పటేల్, ఒక మైన్ యజమాని నుండి మొత్తం 2.5 కోట్ల రూపాయల డీల్ మాట్లాడుకున్నాడు. మొదటి విడతగా 20 లక్షల రూపాయలు తీసుకున్నారు.

ఈ లంచం లావాదేవీ జైపూర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో జరిగింది. ఎమ్మెల్యే గన్‌మ్యాన్ ఈ లావాదేవీలో మధ్యవర్తిగా వ్యవహరించి, 20 లక్షల రూపాయలను స్వీకరించారు. రాజస్థాన్ యాంటీ-కరప్షన్ బ్యూరో ఈ కేసులో జైకృష్ణ పటేల్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. డైరెక్టర్ జనరల్ రవి ప్రకాష్ మెహర్డా ఈ ఆపరేషన్‌ను నిర్వహించారు.జై కృష్ణ పటేల్ లంచం అడుగుతున్నాడని మైనింగ్ యజమాని ఏసీబీకి ఫిర్యాదు చేశారు, ఎ ఈ ఫిర్యాదు ఆధారంగా, ఏసీబీ ఒక ట్రాప్ సెట్ చేసింది.

బృందం, రవి ప్రకాష్ మెహర్డా నేతృత్వంలో, ఎమ్మెల్యేను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడానికి ఒక ఆపరేషన్ నిర్వహించింది. గన్‌మ్యాన్ ద్వారా 20 లక్షల రూపాయలు లంచం తీసుకున్న సమయంలో ఎమ్మెల్యేను అరెస్టు చేశారు. ఏసీబీకి బృందం లంచం డబ్బు, సంబంధిత డాక్యుమెంట్లు, మరియు ఇతర సాక్ష్యాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.బాగీదౌరా నియోజకవర్గం నుండి ఎన్నికైన భారత్ ఆదివాసీ పార్టీఎమ్మెల్యేరాజస్థాన్‌లో ఆదివాసీ ప్రాంతాలలో బలమైన ప్రభావం కలిగిన ప్రాంతీయ పార్టీ.

ఈ ఘటన రాజస్థాన్‌లో రాజకీయ అవినీతిపై విస్తృతమైన చర్చ జరుగుతోంది. రాష్ట్రంలో అవినీతి నిరోధక చర్యలకు ఒక సానుకూల సంకేతంగా కొంత మంది భావిస్తున్నారు, అయితే కొందరు దీనిని రాజకీయ ప్రతీకారంగా చూస్తున్నారు.రాజస్థాన్ చరిత్రలో ఒక ఎమ్మెల్యే లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడటం ఇదే మొదటి సారి. – ఈ ఘటన రాజస్థాన్ శాసనసభలో మైనింగ్ సమస్యలు , రాజకీయ అవినీతిపై మరింత చర్చను జరగేలా చేయనుంది.

# సగం ధరకే పసిడి దాణా

**ఏలూరు :** పాడి రైతులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. తెల్ల రేషన్ కార్డు కలిగిన పాడి రైతులకు 50 శాతం రాయితీతో పోషకాలతో కూడిన పశువుల దాణా అందించనుంది. కుటుంబానికి గరిష్టంగా రెండు పెద్ద పశువులు, ఒక దూడకు 90 రోజులకు గాను 450 కేజీల దాణాను పంపిణీ చేయనుంది. రూ.1100 విలువైన 50 కేజీల దాణా బస్తాను రూ.555కే అందించనుంది. పశుగ్రాసం కొరతను అధిగమించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు పశుసంవర్ధక శాఖ అధికారులు తెలిపారు.పశువుల పెంపకందారులకు పోషకాలతో దాణా అందించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. కిలో రూ.22.11కు కొనుగోలు చేసి రైతు సేవా కేంద్రాలు, పశు వైద్యశాలల ద్వారా రూ.11.10కే పంపిణీ చేయనుంది. 20 శాతం ప్రొటీన్ కలిగిన పశువుల దాణాను పాడిరైతులకు అందించనుంది. తెల్ల రేషన్ కార్డు కలిగిన పాడిరైతులను ఈ లబ్ధి పొందేందుకు అర్హులుగా నిర్ణయించింది.ఒక్క కుటుంబానికి రెండు పెద్ద పశువులు, ఒక దూడకు 90 రోజులకు విడతల వారీగా 450 కిలోల దాణాను 50 శాతం రాయితీపై పంపిణీ చేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 21 లక్షల మంది పాడిరైతులకు లబ్ధి చేకూరేలా రూ.69 కోట్ల వ్యయంతో 31,067 టన్నుల దాణా పంపిణీకి ఏపీ పశు సంవర్ధక శాఖ చర్యలు చేపట్టింది.50 కిలోల పశువుల దాణా బస్తాను రూ.1,100కు కొనుగోలు చేసి రూ.555లకే పాడి రైతులకు అందజేస్తారు. రైతులకు 50 శాతం రాయితీతో దాణా పంపిణీ చేయడం వల్ల ఆర్థికంగా అదనపు భారం పడుతున్నప్పటికీ...రైతులు వేసవిలో పశుగ్రాసం కొరతను అధిగమించేందుకు ఈ చర్యలు చేపట్టారు.పశువుల విక్రయాలు తగ్గించేందుకు, పాడి ఉత్పత్తులు పెంచేందుకు ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టిందని అధికారులు తెలిపారు. అర్హులైన పాడి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పశుసంవర్ధక శాఖ అధికారులు కోరారు.ఏపీ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకంపై అప్డేట్ ఇచ్చింది. మే నెలలో అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సాయంగా రూ.20 వేలు అందించనుంది. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ యోజనతో కలిపి దీనిని అమలు చేస్తారు.రైతులకు పెట్టుబడి సాయంగా ఏటా మూడు విడతల్లో రూ.20 వేలు అందించనున్నారు. ఇందులో పీఎం కిసాన్ ద్వారా కేంద్రం రూ.6000, రాష్ట్ర ప్రభుత్వం రూ.14000 కలిపి మొత్తం రూ.20 వేలు అందించనున్నారు. ఈ ఆర్థిక సాయాన్ని మూడు విడతల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయనున్నారు.

# మహానాడులో అన్ని స్పెషల్సే...

## - 7న భూమి పూజ

**కడప :** ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మహానాడుపై తెలుగుదేశం పార్టీ దృష్టి సారించింది. ఈ నెల 27 నుంచి మూడు రోజులపాటు మహానాడును కడప జిల్లా కేంద్రంలో నిర్వహించాలని అధిష్ఠానం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో.. పార్టీ ఎమ్మెల్సీలు బీద రవిచంద్రా, దామచర్ల సత్య, మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణరాజు కడపకు వెళ్లి.. పలు ప్రాంతాల్లో స్థలాలను పరిశీలించారు.కడప సమీపంలోని సీకే దిన్నె మండలం చెర్లోపల్లి, పబ్బాపురం గ్రామాల పరిధిలోని భూములను పార్టీ అధిష్ఠానం అనుమతితో.. మహానాడు కోసం ఎంపిక చేశారు.మహానాడు ప్రాంగణం, భోజన ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్‌కు స్థలాలను ఎంపిక చేశారు. ఈ స్థలం కడపను తిరుపతి, చిత్తూరు, అనంతపురం, హైదరాబాద్ మార్గాలతో కలిపేదిగా ఉందని నేతలు చెబుతున్నారు.స్థానిక ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి ద్వారా భూముల యాజమానుల నుంచి నిరభ్యంతర పత్రాలు తీసుకున్నారు.శాటిలైట్ మ్యాప్ ద్వారా మహానాడుకు అవసరమైన స్థలాల వివరాలను.. నేతలకు కమలాపురం ఎమ్మెల్యే వివరించారు. మరింత స్థలం అవసరమైనా రైతుల అనుమతి తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.మహానాడు 2025కు సంబంధించి ఈ నెల 7న పనులకు భూమిపూజ నిర్వహించి, వేగంగా పూర్తి చేయాలని నేతలు నిర్ణయించారు.పార్టీలో సంస్కరణలు తీసుకురావడానికి, యువతకు ప్రాధాన్యత ఇవ్వడానికి ఈ మహానాడు వేదికగా మారే అవకాశం ఉంది. పార్టీలో యువ నాయకులకు పెద్ద పదవులు ఇవ్వడం, పార్టీ నిర్మాణంలో మార్పులు వంటి అంశాలపై చర్చలు జరిగే అవకాశం ఉంది.ఈ వేడుక సందర్భంగా నారా లోకేష్‌కు పార్టీలో మరింత కీలకమైన బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. కొత్త తరం నాయకత్వానికి పెద్దపీట వేయాలనే యోచనలో తెలుగుదేశం పార్టీ ఉంది.పార్టీ శ్రేణులను ఏకం చేసి.. వారిలో నూతనోత్సాహాన్ని నింపడానికి ఈ మహానాడు దోహదపడుతుందని టీడీపీ నేతలు చెబుతున్నారు.తెలుగుదేశం పార్టీ మహానాడులో వంటలు ఎప్పుడూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఈ వేడుకకు హాజరయ్యే వేలాది మంది కార్యకర్తలకు రుచికరమైన, సాంప్రదాయ వంటకాలను వడ్డిస్తారు. ప్రతి సంవత్సరం, మహానాడులో వంటల ప్రత్యేకతలు మారుతూ ఉంటాయి.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల సాంప్రదాయ వంటకాలకు మహానాడులో ప్రాధాన్యత ఇస్తారు. పులిహోర, దద్దోజనం, పొంగలి, సాంబారు, రసం, కూరలు, పప్పు, పెరుగు, మజ్జిగ వంటి వంటకాలు తప్పనిసరిగా ఉంటాయి. స్థానిక రుచులకు అనుగుణంగా ప్రత్యేక వంటకాలు కూడా తయారు చేస్తారు.

# డాక్టర్ల బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టమ్

**మెదక్ :** విధులకు దుమ్మా కొట్టే డాక్టర్ల ఆటలు ఇక చెల్లవు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ, జీజీహెచ్లో హాజరు నమోదు చేసుకోకుండా విధులకు దుమ్మా కొట్టే డాక్టర్లకు చెక్ పెట్టేందుకు కొత్త విధానం అమలు చేస్తున్నారు. కొత్త హాజరు విధానం మొదలవుతోంది.నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ), ఆధా ర్ ఎనబుల్ బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్ట మ్ (ఏఈబీఏఎస్)ను తీసుకొచ్చింది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో అమలు చేయాలని ఆదేశాలు జారీ చేయగా ఉమ్మడి జిల్లాలో కొత్త హాజరు విధానానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలోని సంగారెడ్డి, మెదక్ మెడికల్ కళాశాల, జీజీహెచ్లలో విధులునిర్వహిస్తున్న ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, కాంట్రాక్టు వైద్యులు ఎవరైనా సరే ఫేస్ మార్క్ అటెండెన్స్ వేసుకోవాల్సిందే. గత రెండేళ్ళు బయోమెట్రిక్ విధానం అమలు చేయగా, చాలామంది వైద్యులు అటెండెన్స్ వేసుకొని బయటకు వెళ్ళడం సాధారణమైంది.ప్రధానంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులు, సొంత ఆసుపత్రులున్న వైద్యులు వచ్చామా.. పో యామా అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఇ లాంటి వ్యవహారాలకు చెక్ పెడుతూ ఎన్ఎంసీ ఫేస్మార్క్ అటెండెన్స్ తప్పనిసిరి చేస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. కాగా కొత్త విధానంతో వయస్సు రీత్యా వేలిముద్రలు రాక ఇబ్బంది పడుతున్న వైద్యులకు ప్రయోజనం కలుగనుంది.

వైద్యులందరూ కచ్చితంగా తమ మొబైల్ ఫోన్లలో ఫేస్మార్క్ అటెండెన్స్ యాప్ను డౌ న్లోడ్ చేసుకోవాల్సిందే. ఈ యాప్ జీజీహెచ్, మెడికల్ కళాశాకు 100 మీటర్ల పరిధిలోనే పనిచేస్తుంది. 100 మీటర్లు దాటితే ఫేస్మార్క్ కట్ అవుతుంది. దీంతో ప్రతినిత్యం గంట, నిమిషాల చొప్పున కూడా జీతాల్లో కోత విధించనున్నారు.దీంతో నిత్యం నిర్ణీత వేళ ల్లో అందుబాటులో ఉండి విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. ఎన్ఎంసీ అదేశాల మేరకుమెడికల్ కాలేజ్, జీజీహెచ్లో ప్రత్యేకంగా డివైజ్ను ఏర్పాటు చేయనున్నారు. ఫోన్ ద్వారా వీలు కాకుంటే డివైజ్లో ఫేస్మార్క్తో అటెండెన్స్ వేసుకొని విధులు నిర్వర్తించే వెసలుబాటు కల్పించారు. దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, జీజీహెచ్లలో విధులు నిర్వర్తించే ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్, వైద్యులందరూ కచ్చితంగా ఫేస్మార్క్ అటెండెన్స్ వేసుకోవాలి. ఢిల్లీలోని ఎన్ఎంసీ మానిటరింగ్ చేస్తుంది. సమయపాలనతో పాటు నియమ నిబంధనలు పాటించాలి. లేకపోతే జీతాల్లో కోత పడుతుంది. ఈ విధానం వల్ల దుమ్మాలకు చెక్ పడనుంది.

# వరస భేటీలు..యుద్ధ మేఘాలు

**శ్రీనగర్ :** వినిపిస్తోందా పాకిస్తాన్. ఇది మోదీ లేటెస్ట్ వార్నింగ్. ఆయన చెప్పారంటే చేస్తారంతే.. సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పాకిస్తాన్‌కు సూటిగా మోదీ వార్నింగ్ ఇచ్చేశారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకునే సమయం ఆసన్నమైందా? రివెంజ్ యాక్షన్ ప్లాన్ రెడీ అయిందా? ఈ నెల 9న జరగనున్న రష్యా విక్టరీ పరేడ్‌కు మోదీ, రాజ్‌నాథ్ సహా భారత్ అగ్ర నేతలు ఎవ్వరూ వెళ్లడం లేదు. రష్యా టూర్ రద్దు చేసుకుని మరీ మోదీ అదే కసరత్తులో ఉన్నారా? భద్రత, యాక్షన్ ప్లాన్‌పై మోదీ, రాజ్‌నాథ్ నేరుగా సమీక్షించడాన్ని ఎలా చూడాలి.

ఇక త్రివిధ దళాల అధిపతులతో కీలక సమావేశాలు పూర్తయ్యాయి. దేశవిదేశాలతో దౌత్యపరమైన సంప్రదింపులు పూర్తయ్యాయి.ఈ నెల 9లోపు పాకిస్తాన్‌పై సైనిక చర్య షురూ కానుందా? అసలు సైనికచర్య అంటే ఏంటి? డైరెక్టుగా ఉగ్రవాదులను లేపేస్తే?అవి సర్జికల్ స్ట్రైక్స్. ఆ ఉగ్రవాదుల వెనుక ఉన్న పాక్‌కి బుద్ధి వచ్చేలా యుద్ధం ప్రకటిస్తే? అది సైనిక చర్య. దీనికోసమే ఇప్పుడు దేశం మొత్తం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇక కలలో కూడా ఊహించని రీతిలో ఉగ్రవాదులను శిక్షిస్తామని కొద్ది రోజుల క్రితమే బిహార్‌లో మోదీ చెప్పారు.ప్రధాని మోదీతో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, ఇండియన్ నేవీ చీఫ్ దినేష్ త్రిపాఠి భేటీ అయ్యారు. అరేబియా సముద్రంలో నౌకా దళ సన్నద్ధతపై చర్చించారు. అంతకు ముందు ప్రధాని మోదీతో జమ్ముకశ్మీర్ సీఎం అబ్దుల్లా భేటీ అయ్యారు. జమ్ముకశ్మీర్‌లో భద్రతా పరిస్థితులపై చర్చించారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత మోదీతో ఆయనకు ఇది తొలి సమావేశం కావడం గమనార్హం.

# ముస్లిం దేశాల మద్దతు కోసం పాకిస్తాన్ యత్నం

**లాహోర్ :** జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి, భారత్?పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచింది. ఈ దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా, దీని వెనుక పాకిస్తాన్ సైన్యం మరియు ఉగ్రవాద సంస్థల ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వెలువడ్డాయి. భారత్ ప్రతీకార చర్యలకు సిద్ధమవుతుండగా, పాకిస్తాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ యుద్ధాన్ని నివారించేందుకు అంతర్జాతీయ సహకారం కోరుతూ దౌత్యపరమైన ప్రయత్నాలు చేస్తున్నారు.పహల్గాంలోని బైసరన్ మైదానంలో జరిగిన ఈ దాడి, భారత్‌లోని పర్యాటకులపై లక్ష్యంగా సాగిన అత్యంత ఘోరమైన ఉగ్రదాడుల్లో ఒకటిగా నిలిచింది. ఈ దాడిని లష్కర్?ఎ?తొయిబా తో సంబంధం ఉన్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ సంస్థ తామే చేసినట్లు మొదట ప్రకటించినప్పటికీ, తర్వాత ఆ ప్రకటనను ఉపసంహరించుకుంది. ఈ దాడి వెనుక పాకిస్తాన్ సైన్యం మరియు ఉగ్రవాద సంస్థల సమన్వయం ఉన్నట్లు భారత గూఢచార సంస్థలు ఆరోపించాయి. ఈ ఘటన భారత్‌లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది, మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం దీనికి గట్టి సమాధానం ఇవ్వాలని నిర్ణయించింది.

భారత్ ప్రతీకార చర్యలు

**దౌత్య చర్యలు:** భారత్ పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాలను తెంచుకుంది, వాఘా సరిహద్దును మూసివేసింది, మరియు పాకిస్తానీ పౌరులకు జారీ చేసిన వీసాలను రద్దు చేసింది.

సింధు నదీ ఒప్పందం రద్దు: 1960లో రూపొందిన సింధు నదీ ఒప్పందాన్ని రద్దు చేస్తూ భారత్ నిర్ణయం తీసుకుంది, దీనిని పాకిస్తాన్ 'యుద్ధ చర్య'గా అభివర్ణించింది.

**సైనిక సన్నద్ధత:** భారత సైన్యం సరిహద్దుల్లో అప్రమత్తంగా ఉంటూ, లైన్ ఆఫ్ కంట్రోల్ (ఒసీఅ) వెంబడి పాకిస్తాన్ రెచ్చగొట్టే చర్యలకు గట్టిగా స్పందిస్తోంది.

పాకిస్తాన్ భయాందోళన పహల్గాం దాడి తర్వాత భారత్ యొక్క కఠిన వైఖరి మరియు అంతర్జాతీయ మద్దతు పాకిస్తాన్‌ను తీవ్ర ఆందోళనలో ముంచెత్తింది. పాకిస్తాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ యుద్ధాన్ని నివారించేందుకు వివిధ దేశాలతో దౌత్య సంప్రదింపులు జరుపుతున్నారు.ఐక్యరాజ్యసమితి: షరీఫ్ ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రస్‌తో సంప్రదించి, భారత్?పాకిస్తాన్ ఉద్రిక్తతలను తగ్గించేందుకు మధ్యవర్తిత్వం చేయాలని కోరారు.గల్ఫ్ దేశాలు: సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ), మరియు కువైట్ రాయబారులతో సమావేశాలు నిర్వహించి, భారత్‌పై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. షరీఫ్ సౌదీ అరేబియా రాయబారితో జరిగిన సమావేశంలో దక్షిణాసియాలో శాంతి కోసం పాకిస్తాన్ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. చైనా మరియు రష్యా: పాకిస్తాన్ ఈ రెండు దేశాలను సంప్రదించి, భారత్ యొక్క సంభావ్య దాడిని నిరోధించేందుకు సహకారం కోరింది. పాకిస్తాన్ ఈ దాడిపై నిష్పక్షపాత విచారణ కోసం కూడా పిలుపునిచ్చింది.భారత్ నుంచి సంభావ్య దాడిని ఎదుర్కొనేందుకు పాకిస్తాన్ సైన్యం రక్షణాత్మక చర్యలను చేపట్టింది. లష్కర్?ఎ?తొయిబా వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్‌కు అదనపు భద్రత కల్పించడం, ఔ?ఇ వెంబడి సైనిక సన్నద్ధతను పెంచడం, మరియు సరిహద్దు ప్రాంతాల్‌ఆహార సరఫరా నిల్వలను పెంచడం వంటి చర్యలు తీసుకుంది.పహల్గాం దాడిని అనేక దేశాలు ఖండించాయి, మరియు భారత్ యొక్క ప్రతీకార చర్యలకు మద్దతు ప్రకటించాయి. ఈ ఘటన అంతర్జాతీయంగా పాకిస్తాన్‌ను ఒంటరిగా నిలబెట్టింది.

**భారత్‌కు మద్దతు ప్రకటించిన దేశాలు** అమెరికా: యుఎస్ స్టేట్ సెక్రటరీ మార్కో రూబియో భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో సంప్రదించి, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్‌కు పూర్తి మద్దతు ప్రకటించారు. అమెరికా భారత్ యొక్క 'స్వీయ రక్షణ హక్కు'ను గుర్తించింది.యూరోపియన్ దేశాలు: యూకె, డెన్మార్క్, మరియు స్విట్జర్లాండ్ వంటి దేశాలు ఈ దాడిని ఖండించాయి మరియు భారత్‌తో సహకరించేందుకు సంసిద్ధత వ్యక్తం చేశాయి.ఆసియా దేశాలు: దక్షిణ కొరియా జపాన్ భారత్ యొక్క 'ఉగ్రవాదానికి వ్యతిరేకంగా శూన్య సహనం' విధానాన్ని సమర్థించాయి.

**పాకిస్తాన్‌కు మద్దతు ఇచ్చే దేశాలు :** చైనా: భారత్?పాకిస్తాన్ సంబంధాల్లో చైనా సంప్రదాయకంగా పాకిస్తాన్‌కు మద్దతు ఇస్తోంది. పహల్గాం దాడి సందర్భంగా కూడా చైనా పాకిస్తాన్‌కు రాజకీయ మద్దతు అందించే అవకాశం ఉంది.టర్కీ మరియు అజర్బైజాన్: ఈ రెండు దేశాలు కాశ్మీర్ విషయంలో గతంలో పాకిస్తాన్‌కు మద్దతు ప్రకటించాయి మరియు ఈ సందర్భంలో కూడా అండగా నిలిచే సూచనలు ఉన్నాయి.బంగ్లాదేశ్: బంగ్లాదేశ్‌లో ఇటీవలి రాజకీయ సంక్షోభం తర్వాత ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం భారత్‌కు వ్యతిరేకంగా వైఖరి అవలంబిస్తోంది. ఈ నేపథ్యంలో, బంగ్లాదేశ్ పాకిస్తాన్‌కు మద్దతు ఇవ్వవచ్చని అంతర్జాతీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

**బంగ్లాదేశ్ రాజకీయ సంక్షోభం..** బంగ్లాదేశ్‌లో 2024లో జరిగిన రాజకీయ అస్థిరత తర్వాత, ముహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈ ప్రభుత్వం భారత్‌తో సంబంధాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తూ, పాకిస్తాన్‌తో సన్నిహిత సంబంధాలను పెంచుకుంటోంది.

బంగ్లాదేశ్ యొక్క ఈ కొత్త వైఖరి భారత్?పాకిస్తాన్ ఉద్రిక్తతల సమయంలో పాకిస్తాన్‌కు రాజకీయ ప్రయోజనం చేకూర్చవచ్చు. అయితే, బంగ్లాదేశ్ యొక్క ఆర్థిక మరియు రాజకీయ అస్థిరత దీనిని పరిమితం చేయవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.పహల్గాం దాడి భారత్?పాకిస్తాన్ మధ్య యుద్ధ సంభావ్యతను పెంచినప్పటికీ, రెండు దేశాలూ అణ్వాయుధ శక్తులు కావడం వల్ల జాగ్రత్తగా వ్యవహరించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.భారత్ యొక్క గత ప్రతీకార చర్యలు (2016లో ఉరి, 2019లో పుల్వామా) సర్జికల్ స్ట్రైక్‌లు మరియు ఎయిర్‌స్ట్రైక్‌ల రూపంలో ఉన్నాయి. పహల్గాం దాడి కూడా ఇలాంటి ప్రతీకార చర్యలకు దారితీయవచ్చు.పాకిస్తాన్ సైన్యం ఈ దాడిని దేశీయ రాజకీయ సంక్షోభం నుండి దృష్టి మళ్లించేందుకు ఉపయోగించుకున్నట్లు విశ్లేషణలు సూచిస్తున్నాయి.అమెరికా, ఐక్యరాజ్యసమితి, మరియు గల్ఫ్ దేశాలు రెండు దేశాలను శాంతియుత సంప్రదింపులకు ప్రోత్సహిస్తున్నాయి.చైనా మరియు రష్యా వంటి దేశాలు పాకిస్తాన్‌కు మద్దతు ఇచ్చినప్పటికీ, అవి కూడా ఓపెన్ యుద్ధాన్ని నివారించేందుకు ఒత్తిడి చేయవచ్చు.

# కర్రెగుట్టలో సీఆర్పీఎఫ్ పట్టు

**హైదరాబాద్ :** తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు.. గోదావరి నది ఉత్తర ఒడ్డు.. ఎత్తైన దండకారణ్యపు కొండల మధ్య ఉన్న మైదాన ప్రాంతంలోని వాజేడు పోలీస్ స్టేషన్ అది. మారుమూల ప్రాంతాల్లో ఉండే స్టేషన్లలా కాకుండా పకడ్బందీ భవనంతో ఉంది నిర్మాణంఅదే ప్రాంగణంలో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) క్యాంపు కూడా ఉంది. అక్కడ తుపాకులు పట్టుకుని గస్తీ కాస్తున్న సీఆర్పీఎఫ్ కానిస్టేబుళ్లు కనిపించారు.అక్కడికి కొత్తవారు ఎవరొచ్చినా చాలా ఆరా తీస్తారు. ఇక మీడియాకు ఆ పోలీస్‌స్టేషన్ బయట ఉన్న 'వాజేడు పోలీస్ స్టేషన్' అనే బోర్డును ఫోటో కూడా తీయనివ్వని పరిస్థితి ఉంది.ఆ స్టేషన్ దాటి రెండు అడుగులు వేస్తే వచ్చే పాఠశాల,దానికి కాస్త పక్కగా ఉన్న కాలేజీ ప్రాంగణాల్లో పెద్ద సంఖ్యలో సీఆర్పీఎఫ్ కానిస్టేబుళ్లు కనిపిస్తారు. ఛత్తీస్‌గఢ్ నుంచి వారిని తీసుకువచ్చిన భారీ వాహనాలు అక్కడే పార్కు చేసి ఉన్నాయి.వారు అడవిలోకి వెళ్లేందుకు వీలుగా వందల సంఖ్యలో టూవీలర్లు సిద్ధంగా ఉన్నాయి.అలాగే గోదావరి వెంట, కాస్త లోపలకి వెళ్తే వెంకటాపురం. ఈ స్టేషన్ కూడా పెద్దదే కానీ, వాజేడు అంత పెద్ద ప్రాంగణం కాదు. స్టేషన్లో ఎక్కడ చూసినా కొత్తగా వచ్చిన సీఆర్పీఎఫ్ సిబ్బందే కనిపించారు.ఆ స్టేషన్ ఎదురుగా కొన్ని ఛత్తీస్‌గఢ్ రిజిస్ట్రేషన్ బండ్లున్నాయి. పక్కన ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో, బాంబులను తట్టుకోగలిగే సీఆర్పీఎఫ్ వాహనం పార్కు చేసి ఉంది.వెంకటాపురం నుంచి ఏటూరునాగారం వెళ్తుంటే మధ్యలో మోరుమూరు గ్రామం ఉంది. అక్కడ సాయంత్రం నాలుగు గంటల వేళ, వరుసగా బస్సులు ఆగి ఉన్నాయి. అందులో వచ్చిన సీఆర్పీఎఫ్ సిబ్బంది అక్కడ కనిపించారు. వారి చేతుల్లో ఆధునిక తుపాకులు, కొందరి చేతుల్లో ఇతర ఆయుధ సామగ్రి, వారికి కావాల్సిన ఇతర సౌకర్యాలిచ్చే బండ్లున్నాయి.చక్కని రోడ్డు మార్గం ఉండి కూడా, మందు పాతరల విషయంలో జాగ్రత్త కోసం వారంతా రోడ్డు దిగి నడిచి వెళ్తున్నారుఇటీవలే వారం రోజుల పాటు అడవిలో ఉండి వచ్చాం. మళ్లీ వెళ్తున్నాం. ఇప్పుడు ఎన్ని రోజులుంటామో తెలియదు" అని ఒక సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ చెప్పారు.అక్కడ ఎవర్నీ వీడియోలు, ఫోటోలు తీయనివ్వడం లేదు సీఆర్పీఎఫ్ సిబ్బంది. మీడియాతో మాట్లాడటానికి కూడా వారు ఆసక్తిగా లేరు.సమీపంలోని పాలెం వాగు మీద ఉన్న ప్రాజెక్టు దగ్గర బీబీసీ బృందం దాదాపు గంటన్నర నుంచి 2 గంటల పాటు ఉంది. ఆ సమయంలోనే హెలికాప్టర్లు కనీసం పది రౌండ్లు వేశాయి.వెంకటాపురం నుంచి కర్రెగుట్టల్లోకి ట్రిప్పులు వేస్తున్నాయి. సీఆర్పీఎఫ్ సిబ్బందినో లేక వారికి కావల్సిన వస్తువులనో అవి తీసుకు వెళ్తున్నాయి. ప్రతిసారీ కొత్త మార్గంలో కొత్త ఎత్తులో అవి ప్రయాణిస్తున్నాయి.తెలంగాణ రాష్ట్రం ములుగు జిల్లాలో ఆపరేషన్ కగార్‌లో భాగంగా కర్రెగుట్టల్లో ఆపరేషన్ నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ సిబ్బందితో ఉత్తర తెలంగాణ? ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని దండకారణ్యం వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది.కర్రెగుట్టలు కేంద్రంగా దాదాపు రెండు వారాలుగా ఈ ఆపరేషన్ సాగుతోంది.ప్రస్తుతానికి ఆదివాసీ గ్రామాల వారు మాత్రం నిశ్శబ్దంగా తమ పని తాము చేసుకుపోతున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని చిన్నఊట్ల నుంచి, తెలంగాణలోని తిప్పాపురం, ముత్తారం వరకూ పలు ఆదివాసీ గ్రామాలను సందర్శించినప్పుడు అదే కనిపించిందివారందరికీ ఇక్కడ పెద్ద ఆపరేషన్ జరుగుతోందని మాత్రం తెలుసు.ఇదే ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. కర్రె గుట్టల్లో మావోయిస్టులు పెద్ద సంఖ్యలో ఉన్నారా, లేరా? మావోయిస్టు సీనియర్ నాయకులు ఉన్నారా, లేరా? సీఆర్పీఎఫ్ ఆపరేషన్‌లో భాగంగా భారీగా ఎదురు కాల్పులు ఏమైనా జరిగాయా? అన్నది ఎక్కడా ఎవరి వద్దా స్పష్టమైన సమాచారం లేదు. ఈ విషయంలో ఒక్కొక్కరూ ఒక్కో రకమైన వాదన వినిపిస్తున్నారు.ములుగు జిల్లాకు చెందిన పలువురు మీడియా ప్రతినిధులు మాత్రం "కర్రె గుట్టల్లో మావోయిస్టు పెద్ద నాయకులు ఎవరూ లేరు. కర్రె గుట్టలవైపు రాకండి అంటూ సామాన్య ప్రజలను ఉద్దేశించి మావోయిస్టులు విడుదల చేసిన లేఖ ఆధారంగా సీఆర్పీఎఫ్ వారు ఈ ఆపరేషన్ ప్రారంభించారు. కానీ, వారు ఆశించిన ఫలితం ఇప్పటి వరకైతే రాలేదు" అని చెబుతున్నారు.సీఆర్పీఎఫ్ బలగాలు కూడా దాదాపు దీనిని విశ్వసిస్తున్నప్పటికీ, వారు బహిరంగంగా అంగీకరించడం లేదు.

మరోవైపు పెద్ద సంఖ్యలో కాకపోయినా, సాధారణ సంఖ్యలో మావోయిస్టులు ఉండవచ్చని వారు చెబుతున్నారు. అంతేకాదు, మావోయిస్టులు ఉన్నా లేకపోయినా ఆపరేషన్ కొనసాగుతుందని సీఆర్పీఎఫ్ సంకేతాలు ఇచ్చింది.'ఎంతమంది మావోయిస్టులు, ఆయుధాలు దొరికాయన్నది ముఖ్యం కాదు. కర్రెగుట్టల్లో ఇప్పటి వరకూ మావోల పెత్తనం సాగింది. మనుషులను అక్కడ తిరగనివ్వలేదు. ఇప్పుడు మేం స్వేచ్ఛ ఇచ్చాం. కాబట్టి మొత్తం కర్రెగుట్టలను స్వాధీనం చేసుకునే వరకూ మా ఆపరేషన్ కొనసాగుతుంది" అని బస్తర్ ఐజీ సుందర్ రాజ్ ప్రకటించారు.అసలు సీఆర్పీఎఫ్ వారు మావోల లేఖ చూసి ఆపరేషన్ ప్రారంభించారా? లేక ముందుగానే ప్రణాళిక వేశారా అన్నది స్పష్టత లేదు. అటు మావోలు సైతం వ్యూహాత్మకంగా లేఖ రాశారా? లేదంటే లేఖ రాసి ఇరుక్కుపోయారో తెలియదు.మావోయిస్టులు దొరికినా, దొరకకపోయినా కర్రెగుట్టలను పూర్తిగా స్వాధీనం చేసుకునే వరకూ సీఆర్పీఎఫ్ వెనక్కు తగ్గకపోవచ్చని తెలుస్తోంది. ఇది కూడా ఒక రకంగా మావోయిస్టులకు దెబ్బే. ఎందుకంటే కర్రెగుట్టల ప్రాంతం మావోయిస్టులకు మంచి స్థావరంగా ఉండేది. ఇప్పుడు వారి బలమైన స్థావరంపై పోలీసులు పట్టుసంపాదిస్తున్నారు. ఒక్కో పెద్ద కొండ మీదా సీఆర్పీఎఫ్ తన ఆధిపత్యాన్ని చాటుకుంటూ వెళ్తోందిఇతరులు రాకుండా కర్రెగుట్టల చుట్టూ పాతిపెట్టిన, ఎందరో సామాన్య ఆదివాసీలను బలితీసుకున్న మందుపాతరలను కూడా సీఆర్పీఎఫ్ నిర్వీర్యం చేస్తోంది. కుదరని చోట పేల్చేస్తున్నారు. ఆ శబ్దాలు కూడా గ్రామాలకు వినిపిస్తున్నాయి.తెలంగాణలోని చర్ల నుంచి ఛత్తీస్‌గఢ్‌లోని పూజారి కాంకేరి వైపు వెళ్తున్నప్పుడు సరిహద్దుల్లో పూసుగుప్ప, బీమారం, చిన్నఊట్ల దగ్గరలో ఇప్పటికే రెండు సీఆర్పీఎఫ్ క్యాంపులు ఉండగా, మూడో క్యాంపును కొత్తగా నిర్మిస్తున్నారు. ఇక పెద్ద సంఖ్యలో సీఆర్పీఎఫ్ బలగాలు ద్విచక్రవాహనాల మీద క్యాంపుల వైపు తిరిగి రావడం కనిపిస్తుంది.చిన్నఊట్ల వంటి గ్రామాలకు దగ్గరలో బృందాలుగా కానిస్టేబుళ్లను గస్తీకి ఉంచారు.గతంలో ప్రకటించిన ముగ్గురి మరణాలకు అదనంగా మే 5న తెలంగాణలో ఆలుబాక దగ్గరలోని తడపల దగ్గర మరో ఇద్దరు మావోయిస్టులు మరణించినట్టు సీఆర్పీఎఫ్ చెబుతోంది.

ఈ ఎన్‌కౌంటర్ వార్తలు ఇంకా నిర్ధరణ కావల్సి ఉంది. అవి నిజమైతే, ఈ ఆపరేషన్లో మరణించిన మావోల సంఖ్య సీఆర్పీఎఫ్ ప్రకారం ఐదు, మావోల ప్రకారం ఎనిమిదికి చేరుతుంది. మరోవైపు శాంతి చర్చల కోసం మావోలు సిద్ధమైనా, ప్రజా సంఘాలు విజ్ఞప్తులు చేస్తున్నా, కేంద్రం మాత్రం అందుకు సిద్ధంగా ఉన్నట్లు కనిపించడం లేదు.కర్రె గుట్టల్లో ఆపరేషన్ కొనసాగుతుండగా, ఇటు మావోయిస్టులతో చర్చల విషయం మరోసారి విస్తృతంగా ప్రస్తావనకొస్తోంది. అయితే, లొంగుబాటు తర్వాతే చర్చలు జరుగుతాయని కేంద్రం ప్రభుత్వం స్పష్టంగా చెబుతోందిమరోవైపు తెలంగాణ మంత్రి సీతక్క, భారత రాష్ట్ర సమితి అధినేత కె.చంద్రశేఖర్ రావులు కూడా మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఆపరేషన్‌ను నిలిపేయాలని ఇటీవల డిమాండ్ చేశారు.మావోయిస్టులతో చర్చలు జరపాలని వారు అన్నారు.

# వికటించిన వైద్యం... వాట్సప్‌తో ఆపరేషన్

## - నర్సులతో ఆపరేషన్ చేయించిన వైద్యుడు

**హైదరాబాద్ :** ఏడేళ్ల నిరీక్షణ.. ఎన్నో మొక్కులు.. మరెన్నో ఆశలు.. చివరకు ఆమె కడుపు పండింది. కవలల రూపంలో ఆనందం తలుపు తట్టింది. తొమ్మిది నెలలు కాదు.. తన బిడ్డలను జీవితాంతం కడుపులో పెట్టుకుని పదిలంగా చూసుకోవాలని ఎన్నో కలలు కన్నది. కానీ.. ఆ ఆశలు ఐదు నెలలకే అడియాసలయ్యాయి. తానొకటి తలిస్తే దైవం మరొకటి తలించిందన్నట్టుగా.. విధి ఆమెకు తీరని కడుపుకోతను మిగిల్చింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో జరిగిన ఘటన.. ఆ తల్లిదండ్రులకే కాదు.. విన్న ప్రతి ఒక్కరి గుండె తరక్కుపోయేలా చేస్తోంది.ఎలిమినేడు గ్రామానికి చెందిన బట్టి కీర్తి.. ఏడేళ్లుగా అమ్మతనం కోసం పరితపించింది. తన నిరీక్షణ ఫలించి తన కడుపు పండింది. కడుపులో ఇద్దరు చిన్నారులు పెరుగుతున్నారని తెలిసిన క్షణం ఆమె ఆనందానికి అంతే లేదు. ఎదురుచూడగా ఎదురుచూడగా వచ్చిన గర్భం కావటంతో.. ఖర్చయినా ఫర్వాలేదని ఇబ్రహీంపట్నంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఐదు నెలలుగా ఆమె చికిత్స పొందుతోంది. కడుపులో కవలలున్నారని గుర్తించిన డాక్టర్.. కీర్తికి కొన్ని కుట్లు వేసి పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని సూచించింది. డాక్టర్ చెప్పినట్టుగానే.. కీర్తి కూడా చాలా జాగ్రత్తలు పాటించింది. ఆమె బిడ్డల్ని నవమాసాలు మోసింది. కడుపులో కవల పిల్లలు ఉన్నారని.. వారిని రెండు చేతుల్తో ఎత్తుకునే క్షణాల కోసం ఎదురు చూస్తూ ఉంది. కాన్పు కోసం ఎప్పుడూ తాను చూపించుకునే ఆస్పత్రికే వెళ్లింది. నొప్పులు వస్తూండటంతో అడ్మిట్ అయింది. అయితే డాక్టర్ లేదు. ఆ డాక్టర్ కు వచ్చే ఉద్దేశం కూడా లేదు. అలాంటప్పుడు వేరే ఆస్పత్రికి అయినా రిఫర్ చేయాలిలేదా..అందుబాటులో ఉన్న నిపుణుడైన వైద్యుడిని అయినా వచ్చేలా చేయాలి. కానీ ఆ డాక్టర్ కక్కుర్తి పడ్డారు. వాట్సాప్ లో ఆపరేషన్ చేశారు. ఇది వికటించింది. ఫలితంగా ఆ తల్లి గర్భంలో ఉన్న కవలలు భూమి మీదకు రాకుండానే కన్నుమూశారు. ఈ ఘోరం హైదరాబాద్ లోని ఇబ్రహీంపట్నంలో జరిగింది.విజయలక్ష్మి ఆస్పత్రి ఉంది. అందులో అన్ని విభాగాలకూ వైద్యం చేసే డాక్టర్ ఉన్నారు. ఆయన జనరల్ ఫిజిషియన్ అయినప్పటికీ అన్నీ వైద్యాలూ చేస్తున్నారు. తన ఆస్పత్రిలో కాన్పులకూ ఏర్పాట్లు చేశారు. కన్సల్టెంట్ డాక్టర్లు ఉన్నారని బోర్డులు పెట్టుకున్నారు కానీ ఎవరు వస్తారో.. ఎవరు రారో రోగులకు తెలియదు. కాస్త దగ్గరగా ఉంటుందని ఆ ఆస్పత్రిలోనే వైద్యం చేయించుకున్న ఓ గర్భిణి మహిళ.. కాన్పు కోసం అక్కడే చేరడం పెను విషాదానికి దారి తీసింది. కడుపులో కవల పిల్లలు ఉండటంతో హఠాత్తుగా ఆమెకు నొప్పులు వచ్చాయి.అప్పటికే కాన్పు సమయం దగ్గర పడుతూండటం, నొప్పులు పెరగడంతో కుటచుంబ సభ్యులు ఆమెను ఆస్పత్రికి తీసుకు వచ్చారు. అక్కడి నర్సులు డాక్టర్ కు సమాచారం ఇచ్చారు. ఉన్న పళంగా అయితే తాను రాలేనని కానీ తాను చెప్పినట్లుగా చేయాలని నర్సులకు చెప్పారు. నర్సులు ఆమెను ఆపరేషన్ థియేటర్ కు తీసుకెళ్లారు. అక్కడ డాక్టర్ చెప్పినట్లుగా పొట్టకోసి ఆపరేషన్ చేశారు.

అయితే వైద్యం అంటే.. అదీ ఆపరేషన్ అంటే.. వాట్సా ప్ లో చేయడం సాధ్యం కాదు. చిన్న తప్పు జరిగినా ప్రాణాలు పోతాయి. అదే జరిగింది. తప్పు జరిగిపోయింది. ఆ కవలలు ఇద్దరూ చనిపోయారు.ఈ తల్లి తన బిడ్డల్ని కోల్పోవడంతో తీవ్రంగా ఆవేదన చెందింది. చివరికి ఈ విషయం బయటకు వచ్చింది. దీంతో కలకలం రేగింది. డీఎంహెచ్‌వో ఆస్పత్రిలో విచారణ చేశారు. చివరికి నిజంగానే ఆ డాక్టర్ వాట్సాప్ వైద్యానికి ప్రాధాన్యం ఇస్తున్నాడని నర్సులకు కొంతఎట్రైనింగ్ ఇచ్చి వాట్సాప్ లో ఆపరేషన్లు చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని తేలింది. దాంతో ఆ ఆస్పత్రిని సీజ్ చేశారు. డాక్టర్ పై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# అమరావతి బాధ్యత ఆర్కేకే

**విజయవాడ :** వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిలిపివేశారు. మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చారు. అయితే ఈ విషయంలో ముందడుగు వేయలేకపోయారు. అమరావతిని నిర్వీర్యం చేశారని విమర్శను మూటగట్టుకున్నారు. ఇప్పుడు అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో.. ఏం చేయాలో జగన్మోహన్ రెడ్డికి అంతు పట్టడం లేదు. ఇటువంటి సమయంలో ఓ కీలక నేత సాయం తీసుకోవాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు.అమరావతివిషయంలో ఎలా ముందుకు వెళ్లాలి అన్న దానిపై వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి మల్లగుల్లాలు పడుతున్నారు. తాను వ్యతిరేకించిన అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఇది ఒక విధంగా జగన్మోహన్ రెడ్డికి ఎదురైన పెద్ద దెబ్బ. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిలిపివేశారు. మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చారు. అయితే ఈ విషయంలో ముందడుగు వేయలేకపోయారు. అమరావతిని నిర్వీర్యం చేశారని విమర్శను మూటగట్టుకున్నారు. ఇప్పుడు అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో.. ఏం చేయాలో జగన్మోహన్ రెడ్డికి అంతు పట్టడం లేదు. ఇటువంటి సమయంలో ఓ కీలక నేత సాయం తీసుకోవాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు.2014లో టిడిపి అధికారంలోకి వచ్చింది. అందరి ఆమోదంతో అమరావతిని రాజధానిగా ఎంపిక చేసింది. అయితే అప్పట్లో జగన్మోహన్ రెడ్డి సైతం సమ్మతించారు. తాను వ్యతిరేకించినా అమరావతి రాజధానిగా ఎంపిక ఆగదని అంచనాకు వచ్చారు. అమరావతిని వ్యతిరేకిస్తే రాజకీయంగా ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని జగన్ మోహన్ రెడ్డికి తెలుసు. అందుకే ఆ సమయంలో మంగళగిరి ఎమ్మెల్యే గా ఉన్న ఆళ్ల రామకృష్ణారెడ్డి సేవలను వినియోగించుకున్నారు. అమరావతికి స్వచ్ఛందంగా భూములు ఇచ్చారు రైతులు. కానీ అక్కడక్కడ కొంతమంది రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు. అటువంటి వారిని కూడా తీసుకొని ఆళ్ల రామకృష్ణారెడ్డి న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలు చేయించేవారు. కోర్టు నుంచి వ్యతిరేక తీర్పులు వచ్చేవి. దీంతో దానిపై విస్తృతంగా ప్రచారం చేసేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. సోషల్ మీడియా వేదికగా విషం ప్రయత్నం చేసేది. అప్పట్లో ఇది రాజకీయంగా బాగా వర్కవుట్ అయ్యింది. అందుకే మరోసారి అదే ఫార్ములాను అనుసరించాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు.మొన్నటి ఎన్నికల్లో మంగళగిరినుంచి ఆళ్ల రామకృష్ణారెడ్డిని తప్పించారు జగన్మోహన్ రెడ్డి. బీసీ ప్రయోగం చేస్తూ కాండ్రు కమల అనే మహిళ నేతకు టికెట్ ఇచ్చారు. కానీ నారా లోకేష్ 90 వేలకు పైగా ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అయితే ఆళ్ల రామకృష్ణారెడ్డి జగన్మోహన్ రెడ్డి పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు. కొద్ది రోజులకే తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన మంగళగిరి నియోజకవర్గంలో ప్రచారం చేశారు కానీ.. వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోలేకపోయారు. అయితే ఇప్పుడు అమరావతి రాజధాని నిర్మాణం ప్రారంభమైన నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి కొత్త నిర్ణయం తీసుకున్నారు. తిరిగి ఆళ్ల రామకృష్ణారెడ్డికి వైయస్సార్ కాంగ్రెస్ నియోజకవర్గ బాధ్యతలు అప్పగించనున్నారు. ఈ మేరకు సూత్రప్రాయంగా నిర్ణయించుకున్న జగన్ ప్రకటనకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులకు సంబంధించి టెండర్ల పై విమర్శలు చేస్తున్నారు. అమరావతి నిర్మాణాన్ని ఆపలేకుండా పార్లమెంట్లో చట్టం చేయనున్నారు. అది జగన్మోహన్ రెడ్డికి కూడా తెలుసు. అందుకే అమరావతి నిర్మాణంలో అవినీతి, వైఫల్యాలను బయటకు తీసే బాధ్యతను ఆళ్ల రామకృష్ణారెడ్డికిజగన్ అప్పగించినట్లు సమాచారం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించి.. అమరావతి పై ఫుల్ ఫోకస్ పెట్టే బాధ్యతను ఆళ్ల రామకృష్ణారెడ్డికి అప్పగించనున్నట్లు తెలుస్తోంది. మొత్తానికైతే ఆళ్ల రామకృష్ణారెడ్డి అవసరం ఇప్పుడు జగన్మోహన్ రెడ్డికి ఏర్పడింది. అందుకే పిలిచి మరి బాధ్యతలు కట్టబెడుతున్నారు.

## మళ్లీ సిద్ధార్థ సంస్థలకే

# దేవాదాయ భూములు

### – పని చేసిన కులం కార్డు

**విజయవాడ :** ఏపీలో లీజుల మాటున అన్యాక్రాంతమవుతున్న దేవుడి ఆస్తుల్ని వాటి అనుభవదారులకే కట్టబెట్టేలా ఉత్తర్వులు వెలువడ్డాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న భూములు అన్యాక్రాంతమవుతున్నా ఆ శాఖ వాటిని కాపాడే ప్రయత్నాలు చేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. లీజుల్ని పొడిగిస్తే అవి ఎప్పటికీ దేవుళ్లకు దక్కవని అభ్యంతరాలు వ్యక్తమవుతున్నా ప్రభుత్వం ఖాతరు చేయడం లేదుఇటీవల విజయవాడలో ప్రముఖ విద్యా సంస్థలకు దేవాదాయ శాఖ భూమి లీజును పొడిగించే అంశం వెలుగు చూసింది. నగరం నడిబొడ్డున వందల కోట్ల ఖరీదు చేసే దుర్గగుడి ఆలయ భూముల్ని నామమాత్రపు ధరతో 50ఏళ్ళ పాటు లీజుకు ఇచ్చే ప్రతిపాదనల్ని దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు అడ్డుకున్నారు.వ్యాప్తంగా దేవాదాయ శాఖకు ఉన్న భూములపై సమగ్రంగా సర్వే జరిపించడంతో పాటు కొత్త లీజుల్ని పొడిగించడానికి సర్వే చేపట్టాలని ఆదేశించినా ఫలితం లేకపోయింది. బెజవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయానికి చెందిన విలువైన భూముల్ని లీజుకు ఇవ్వడానికి ఏకంగా నిబంధనల్ని సవరిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. న్యాయపరమైన అభ్యంతరాలు తోసిపుచ్చి జారీ చేసిన జీవో చర్చనీయాంశంగా మారింది.ఏపీలో దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న వేల ఎకరాల భూముల్లో విలువైన భూములన్నీ రాజకీయ నేతల సిఫార్సులతో కూడిన లీజుల్లోనే ఉన్నాయి. వీటిపై నామ మాత్రపు ఆదాయం మాత్రమే సమకూరుతోంది. ఈ క్రమంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 139 వివాదాస్పదం అవుతోంది. దేవాదాయ శాఖలో ప్రస్తుతం పూర్తి స్థాయి కమిషనర్ లేరు. ఐఏఎస్ అధికారులు విధులు నిర్వర్తించాల్సిన శాఖలో దుర్గగుడి ఈవోకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.ఈ క్రమంలో ఏప్రిల్ 17న దేవాదాయ శాఖ ఇంఛార్జి కమిషనర్ హోదాలో ప్రభుత్వానికి లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ హిందూ ధార్మిక సంస్థలు, దేవాదాయ సంస్థల స్థిరాస్తుల లైసెన్స్ నిబంధనలు 2003లో మార్పుల చేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఏపీలో ఛారిటీ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రముఖ సంస్థలకు భూముల్ని కేటాయించే విషయంలో నిబంధనల్ని సడలించాలని ఆ లేఖల పేర్కొన్నారు. ఇంఛార్జి కమిషనర్ లేఖపై ప్రభుత్వం ఆగమేఘాలపై స్పందించింది. ఏపీ దేవాదాయ శాఖ పరిధిలోని వ్యవసాయేతర భూముల లీజుల నిబంధనల్ని సడలిస్తూ జీవో జారీ చేశారు. దేవాదాయ భూముల లీజుల్లో ఉన్న నిబంధనల్లో మార్పులు చేసేలా సబ్ క్లాజ్‌లను చేర్చారు.దీని ప్రకారం ఏపీ ఛారిటబుల్ అండ్ హిందూ మత సంస్థల చట్టం 1987 సెక్షన్ 2(5) ప్రకారం గుర్తించిన ప్రముఖ సంస్థలు ధార్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ, లాభాపేక్షరహితంగా సేవా కార్యక్రమాలను 20ఏళ్లకు పైబడి నిర్వహిస్తుంటే వారికి లీజుల్ని పొడిగించడం, బహిరంగ వేలం లేకుండానే భూముల్ని కేటాయించడం, నామమాత్రపు ధరకు భూముల్ని కేటాయిస్తారు. అయా సంస్థలు చేపడుతున్న కార్యక్రమాలను సజావుగా కొనసాగించేందుకు ఈ నిబంధనలు చేరుస్తున్నట్టు జీవో దేవాదాయ శాఖ పేర్కొంది.దేవాదాయ శాఖ జారీ చేసిన జీవో నంబర్139 కొన్ని సంస్థలకు లబ్ది చేకూర్చడానికేనని అనుమానాలు ఉన్నాయి. విజయవాడలో ప్రముఖ విద్యా సంస్థ యాభై ఏళ్లుగా దుర్గగుడి భూముల్ని లీజుకు తీసుకుంది. మరో యాభై ఏళ్లకు లీజుకు ఇవ్వాలని చేసిన విజ్ఞప్తిని దేవాదాయ శాఖ లీగల్ విభాగం అభ్యంతరం వ్యక్తం చేసింది.వందేళ్లకు పైబడిలీజులో ఉంటే అయా సంస్థలకే యాజమాన్య హక్కులు లభిస్తాయని, దేవాదాయ శాఖ నష్టపోతుందని అభ్యంతరం వ్యక్తం చేసింది. లీజు ముగియడంతో వాటిని 7ఏళ్ల లోపు గడువుతోనే కొత్త లీజులు మంజూరు చేయాలని ప్రతిపాదించారు. పాత లీజుల్ని రద్దు చేయకుండా కొనసాగించుకుంటూ వెళ్లడం భూములపై ప్రభుత్వమే యాజమాన్య హక్కుల్ని వదులుకున్నట్టు అవుతుందని హెచ్చరించారు.ఈ మేరకు దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కమిషనర్ మధ్య లేఖలు నడిచినట్టు తెలుస్తోంది. అనూహ్యంగా కమిషనర్ నిబంధనల్లో సవరణలు చేయాలని కోరిన పదిహేను రోజుల్లోనే జీవో వెలువడటం వెనుక ఏం జరిగిందనేది ఆసక్తికరంగా మారింది.

# రైతులకు అండగా నిలవాలి

### – మిల్లర్లకు మంత్రి నాదెండ్ల సూచన

**కాకినాడ** ఆకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవాలని రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మిల్లర్లు, అధికారులను కోరారు.కాకినాడ కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ, బిఆర్ అంబేత్కర్-కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల ప్రజాప్రతినిధులు,జాయింట్ కలెక్టర్లు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించి రైతుల నుండి రబీ ధాన్యం సేకరణలో ఎదురౌతున్న సమస్యలపై సమీక్షించి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఎన్నడూ లేని లేని రీతిలో గడచిన 9 నెలల్లో 49.45 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం రైతుల నుండి కొనుగోలు చేసి 11,400 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో 24 గంటల్లో జమచేయడం జరిగిందన్నారు. అకాల వర్షాల వల్ల రైతులకు నష్టపోకుండా తడిసి ధాన్యం అంతా కొనుగోలు చేస్తామన్నారు. ధాన్యం నిమ్ము 22 శాతం వరకూ ఉన్నా కొనుగోళు జరపాలని అధికారులకు ఆయన ఆదేశించారు. వర్షాల వల్ల ప్రభావితమైన పంటల ఎన్యూమరేషన్ ప్రక్రియ వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్లను అదేశించామని ఆయన తెలిపారు. రైతులతో పాటు మిల్లర్ల హితం కూడా ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంటుందని, రైతులకు అండగా నిలిచే ప్రభుత్వ కృషిలో మిల్లర్లు పూర్తి సహకారం అందించాలని మంత్రి కోరారు.

# హడావిడి పనులే కారణం

### – నివేదిక ఇచ్చిన త్రిసభ్య కమిటీ

**విశాఖపట్టణం :** సింహాచలం అప్పన చందనోత్సవం సందర్భంగా జరిగిన ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ ప్రభుత్వానికి నివేదిక అందించింది. గత వారం సింహాచలం వరాహ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో చందనోత్సవం సందర్భంగా స్వామి వారి నిజరూప దర్శనం కోసం వచ్చిన భక్తులపై గోడ కూలి ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు.సింహాచలంలో గోడ కూలి ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్, ఇరిగేషన్ ఇంజనీర్ చీఫ్ వెంకటేశ్వరరావు, ఐజీ ఆకే రవికృష్ణలతో కూడిన కమిటీ విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది.సింహాచలం దుర్ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు త్రిసభ్య కమిటీ ఛైర్మన్ , పురపాలక శాఖ కార్యదర్శి సురేశ్ కుమార్ నివేదికను సమర్పించారు. ఏప్రిల్ 30 తేదీన చందనోత్సవం రోజు సింహాచలంలో భారీ వర్షానికి గోడ కూలిన దుర్ఘటనలో 7గురు భక్తుల మృతి చెందారు. చందనోత్సవానికి ముందు మాస్టర్ ప్లాన్‌లో లేని గోడను ఆలయ అధికారులు నిర్మించారు.కొండ ప్రాంతంలో ఎలాంటి పైల్ ఫౌండేషన్ లేకుండా రెండు అడుగుల వెడల్పుతో 70 అడుగుల పొడవున గోడను నిర్మించారు. తాత్కాలికంగా నిర్మించిన గోడకు పునాది కూడా లేదని ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు. భారీ వర్షం కారణంగా పెద్ద ఎత్తున నీరు, బురద చేరి బరువు కారణంగా గోడ కూలినట్టు కమిషన్ అభిప్రాయపడింది.గోడ దిగువకు నీరు వెళ్లేందుకు లీప్ హోల్స్ కూడా లేవని ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు. చందనోత్సవానికి వారం రోజుల ముందు ఈ గోడను హడావిడిగా నిర్మించినట్టు నివేదికలో వివరించారు.కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీమ్ లో భాగంగా గోడ నిర్మాణానికి హడావిడిగా అనుమతులిచ్చారని, దీనిపై ఎలాంటి డిజైన్లు లేవని వివరించారు. గోడ నిర్మాణానికి ఎలాంటి డిజైన్లు, కనీసం పునాది కూడా లేకుండా నిర్మించేశారని ప్రాథమిక నివేదికలో కమిషన్‌లో వివరించింది.గోడ పటిష్టత గురించి, భక్తుల భద్రత గురించి ఎలాంటి తనిఖీలు చేయలేదని కమిషన్ పేర్కొంది. విశాఖ సీపీ సహా వివిధ శాఖలకు చెందిన సాక్షుల నుంచి స్టేట్మెంట్లు నమోదు చేసిన త్రిసభ్య కమిటీ ఆలయ ఈఓ, ఇంజనీరింగ్ సిబ్బంది, టూరిజం కార్పొరేషన్ అధికారులు, కాంట్రాక్టర్ లక్ష్మణ రావులు ప్రమాదానికి బాధ్యులని వీరందరిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది. **మృతదేహాలపై బంగారం మాయం :** విశాఖపట్నంలో సింహాచలం అప్పన్న దేవస్థానంలో చందనోత్సవం రోజు (ఏప్రిల్ 30న) గోడ కూలిన ఘటనలో ఏడుగురు భక్తులు చనిపోయిన సంగతి తెలిసిందే. అయితే ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినవారి మృతదేహాలపై బంగారం కనిపించడం లేదనే ఆరోపణలు వచ్చాయి. వారి ఒంటిపై ఉండాల్సిన బంగారం కనిపించకుండా పోయిందని ప్రచారం జరిగింది. ఈ క్రమంలో విశాఖపట్నం పోలీసులు స్పందించారు. సింహాచలం చందనోత్సవం లో గోడ కూలి మృతి చెందిన మృతదేహాల పై ఉన్న బంగారం పోయింది అంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోందని.. చనిపోయిన వారి ఆభరణాలు తమ బంధువులు స్వయంగా అప్పగించినట్లు తెలిపారు. తప్పుడు కథనాలు, సోషల్ మీడియా లో దుష్ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన పిళ్లా ఉమామహేశ్వరరావు, శైలజ, పైలా వెంకటరత్నం, గుజ్జరి మహాలక్ష్మి ప్రాణాలు కోల్పోయారు.

మృతదేహాలను సిమెంట్ రాళ్ల కింద నుంచి వెలికి తీసిన తర్వాత సింహాచలం ఘటన జరిగిన చోటి నుంచి అంబులెన్సుల్లో విశాఖపట్నంలోని ఐఊఊకు తరలించారు. అనంతరం పోస్టుమార్టం నిర్వహించి అదే రోజు మధ్యాహ్నం 2:30 గంటల కల్లా బంధువులకు అప్పగించారు. అయితే సింహాచలం ప్రమాదంలో చనిపోయిన పిళ్లా ఉమామహేశ్వరరావు కుటుంబానికి చెందిన బంగారం మాయమైందని ప్రచారం జరిగింది. భారీగా బంగారం కనిపించడం లేదని ప్రచారం జరుగుతోంది. దీంతో పోలీసులు స్పందించారు.. బంగారం అంశంపై క్లారిటీ ఇచ్చారు.

# ఇక రియల్ పరుగులేనా

**విజయవాడ :** ఆంధ్రుల రాజధాని అమరావతి పునః ప్రారంభ పనులు షురూ అయ్యాయి. గత ఐదేళ్లుగా నిలిచిపోయిన పనులను తిరిగి పట్టాలెక్కించే పనిలో ఏపీ ప్రభుత్వం పడింది. ఇందులో భాగంగా అమరావతి పునః ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. ఇందుకు దేశ ప్రధాని నరేంద్ర మోదీని ముఖ్య అతిథిగా ఆహ్వానించింది. భారీ సభా వేదికపై నుంచి కీలకమైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు.రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునరుద్ధరణ సహా రాష్ట్ర పరిధిలో రూ.58,000 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రధాని నరేంద్ర మోదీ మే 2వ తేదీన శంకుస్థాపన చేశారు. అంతేకాదు రాజధాని నిర్మాణానికి పూర్తి మద్దతు ఉంటుందని హామీనిచ్చారు. అమరావతి అంటే కేవలం ఒక నగరం మాత్రమే కాదని? ఒక శక్తి అంటూ వ్యాఖ్యానించారు.రాజధాని పనుల పునరుద్ధరణ పనుల నేపథ్యంలో రియల్ ఎస్టేట్ వర్గాల్లో మళ్లీ ఆశలు చిగురుస్తున్నాయి. గత ఐదేళ్లలో పూర్తిగా డీలాపడిపోయిన పరిస్థితి ఉండగా? ప్రస్తుతం పునర్ధరణ పనులు జరుగుతుండటంతో పెట్టుబడి పెట్టేందుకు చాలా మంది ఆసక్తి చూపే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రభుత్వం చర్యలు? డెవలపర్ల, ఇన్వెస్టర్లలో అత్మవిశ్వాసాన్ని పెంచే దిశగా ఉన్నాయని అభిప్రాయపడుతున్నారు.అమరావతి నిర్మాణం పునఃప్రారంభంలో భాగంగా అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు భవనాలు, జ్యుడీషియల్ రెసిడెన్షియల్ క్వార్టర్ల నిర్మాణంతో పాటు 5,200 కుటుంబాలకు ఇళ్ల భవనాలు సహా రూ.49,000 కోట్ల విలువైన 74 ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. అమరావతి నగరం కల సాకారమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అమరావతి పనులు? ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని వేగవంతం చేస్తాయని చెప్పారుకీలకమైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేయడంతో ముఖ్యంగా అమరావతి ప్రాంతంలో రియల్ ఎస్టేట్ రంగం పునరుద్ధరణకు మంచి అవకాశాలు ఉన్నాయని క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు బయన శ్రీనివాసరావు ఆశాభావం వ్యక్తం చేశారు.ఆరు నెలలుగా డెవలపర్లు, ఇన్వెస్టర్లలో సెంటిమెంట్లో సానుకూల మార్పును గమనించామని ఆయన చెప్పారు. ముఖ్యంగా అమరావతి పనులు పట్టాలెక్కడంతో పాటు ప్రభుత్వం తరపున క్రియాశీలక భాగస్వామ్యం ఉండటంతో రియల్ ఎస్టేట్ మార్కెట్ లో స్పష్టత, విశ్వాసం పుంజుకున్నాయని చెప్పారుఅమరావతిలో పెట్టుబడి పెట్టాలంటే అంతకుముందు ఇన్వెస్టర్లలో అనిశ్చితి నెలకొని ఉండేది. ఇన్వెస్టర్లకు తమ పెట్టుబడులు పెరుగుతాయన్న భరోసా ఉండాలి. గతంలో లేకుండేది. ఇప్పుడిప్పుడే స్పష్టత వస్తోంది. పెట్టుబడిదారుల కార్యకలాపాలు పెరగడంతో వచ్చే ఆరు నెలల్లో భూముల ధరలు 15-20 శాతం పెరుగుతాయని ఆశించవచ్చు" అని శ్రీనివాసరావు తెలిపారు.హైదరాబాద్ కు చెందిన కు చెందిన హను రెడ్డి రియల్టర్ జీవీ జగదీష్ ప్రకారం?. "ఈ ప్రాంతంలో సగటు భూమి రేట్లు చదరపు గజానికి రూ .25,000 రూ .30,000 మధ్య ఉన్నాయి. నిర్మాణ ప్రాపర్టీ ధరలు చదరపు అడుగుకు రూ .4,000 వరకు ఉన్నాయి. స్థలాన్ని బట్టి భూముల ధరలు మారుతుంటాయి. శివార్లలోని వ్యవసాయ ప్లాట్ల ధర ఎకరానికి రూ.2-3 కోట్లుగా ఉంది. కీలకమైన గ్రోత్ కారిడార్ అయిన అమరావతి-గుంటూరు బెల్ట్ లో ప్రధాన భూమి ధర ఎకరాకు రూ.5-10 కోట్ల వరకు ఉంది" అని వివరించారు."ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ పెట్టుబడుల భవిష్యత్తు ప్రభుత్వ నిర్ణయాలపైనే ఆధారపడి ఉంటుంది. అమరావతి కోసం ప్రభుత్వ సిద్ధం చేసిన రోడ్ మ్యాప్ ను స్థిరంగా అమలు చేస్తే పెట్టుబడి దారుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది" అని అభిప్రాయపడ్డారు.2014 లో రాష్ట్ర విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా అమరావతిని నిర్ణయించబడింది. యూకేకు చెందిన ప్రఖ్యాత సంస్థ ఫోస్టర్ అండ్ పార్టనర్స్ మాస్టర్ ప్లాన్ రూపొందించింది. విజయవాడ-గుంటూరు మధ్య 217.23 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో సమగ్ర అభివృద్ధిని ప్రతిపాదించింది.

## 25 లక్షలకు బేరం కుదుర్చుకొని

# 2 లక్షలే ఇచ్చారు

### – కత్తి పోటుకు ఓ రేటు... – వీరయ్య చౌదరి హత్య కేసులో ట్విస్టులు

**ఒంగోలు :** ప్రకాశం జిల్లా తెలుగుదేశంపార్టీ నేత వీరయ్య చౌదరి హత్య కేసులో అనేక ట్విస్ట్ లు వెలుగు చూస్తున్నాయి. గత నెల 22వ తేదీన వీరయ్య చౌదరి హత్య జరిగినప్పటికీ ఇప్పటి వరకూ నిందితుల అరెస్ట్ అనేది అధికారికంగా జరగకపోవడంపై టీడీపీ నేతలు ఒకింత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి, హోంమంత్రి వచ్చి ఆదేశాలు ఇచ్చినా ఈ నిర్లక్ష్యమేంటని ప్రశ్నిస్తున్నారు. అయితే నిందితులు చాలా తెలివిగా వ్యవహరించి ఏ మాత్రం ఆధారాలు లభించకుండా తప్పించుకు వెళ్లారని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. కొందరు నిందితులు ఈ కేసులో వారంతట వారే పోలీసుల ఎదుట లొంగిపోయారని చెబుతున్నప్పటికీ ఇంకా అధికారికంగా పోలీసులు ప్రకటించలేదు. ఈ నెల 8వ తేదీన వీరయ్య చౌదరి పెద్ద కర్మ జరుగుతుందని, ఈ లోగానైనా అరెస్ట్ చేస్తారా? లేదా? అని సోషల్ మీడియాలో ప్రకాశం జిల్లా టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. మరొకవైపు హత్యకు సూత్ర ధారి ఎవరనేది తెలిసినా అతనని కూడా ఇంత వరకూ పట్టుకోక పోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. దర్యాప్తు కొలిక్కి వస్తుందని పోలీసులు చెబుతున్నా ఆధారాలు లేకండా హడావిడిగా కేసును ముగించామని చెబితే అది రేపు న్యాయస్థానాల్లో నిలబడదని పోలీసు అధికారులు చెబుతున్నారు. అందుకోసమే వీరయ్య చౌదరి హత్య కేసులో నిందితులకు కఠిన శిక్షలు పడేలా తాము విచారించి, అందుకు అవసరమైన ఆధారాలను సేకరిస్తున్నామని చెబుతున్నారు. మరొక వైపు వీరయ్య చౌదరి లో నిందితుల కోసం గాలిస్తున్న పోలీసు బృందాలను కూడా ఎప్పటికప్పుడు మారుస్తూ విషయాలు బయటకు పొక్కకుండా పోలీసు ఉన్నతాధికారుల చర్యలు తీసుకుంటున్నారు. లేకుంటే నిందితులు జాగ్రత్త పడతారని భావిస్తున్నారు. తాజాగా అందుతున్న సమాచారం మేరకు ఈ కేసులో కీలక సూత్రధారి వినోద్ కు సురేష్ ఇరవై ఐదు లక్షల రూపాయలు చెల్లించడాని, అయితే సుపారీ గ్యాంగ్ కు మాత్రం వినోద్ ఇప్పటి వరకూ రెండు లక్షలు మాత్రమే చెల్లించారని పోలీసు అధికారి ఒకరు తెలిపారు. మరో కీలకమైన నిందితుడు పరారీలో ఉన్నాడని, అతను దొరికితే కాని ఆధారాలతో పాటు వాంగ్మూలం కూడా లభించదనిచెబుతున్నారు. పోటు పోటుకు ఇంత మొత్తం చెల్లిస్తామని చెప్పడంతోనే వీరయ్య చౌదరిని దారుణంగా హత్య చేశారని తర్వాత సుపారీ గ్యాంగ్ కు రెండులక్షలతోనే సరిపెట్టారన్న వార్తలు వస్తున్నాయి. మరి పోలీసు అధికారులు అజ్ఞాతంలోకి వెళ్లిన నిందితులను బయటకు తీసుకు వచ్చి విచారణ చేస్తే తప్ప అసలు వాస్తవాలు బయటకు రావని అంటున్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో భూ ప్రకంపనలు..

**కరీంనగర్** ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా భూప్రకంపనలు సంభవించాయి. సోమవారం సాయంత్రం జగిత్యాల, వేములవాడ, కరీంనగర్ ప్రాంతాల్లో ఒక్కసారిగా భూమి కంపించింది. ధర్మపురి, సిరిసిల్ల, సుల్తానాబాద్లోనూ ప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేలుపై 3.5గా భూకంప తీవ్రత నమోదైంది. దాదాపు ఐదు సెకన్లపాటు భూమి కంపించడంతో ప్రజలు తీవ్రభయాందోళనకు గురయ్యారు. ఇళ్లలోని సామగ్రి సైతం కదిలిపోవడంతో ఏ జరుగుతుందో అర్థంకాక భయంతో బయటకు పరుగులు తీశారు. ఉమ్మడి జిల్లాలో నాలుగు నెలల వ్యవధిలో ఇలా భూమి కంపించడం రెండోసారి కావడంతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మరి ముఖ్యంగా చొప్పదండి, గంగాధర, రామడుగు మండలాల్లో కొన్ని సెకన్ల పాటు ప్రకంపనలు వచ్చాయి.

# మూడేళ్ల ముందు టిక్కెట్లా...

**అనంతపురం :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అభ్యర్థుల ఎంపికలో ప్రయోగాలకు వెళ్లకూడదని నిర్ణయించుకున్నారు. శింగనమల నియోజకవర్గంలో వైసీపీ ఎప్పుడూ స్ట్రాంగ్ గా ఉంటుంది. అయితే గత ఎన్నికల్లో జగన్ అతి విశ్వాసంతో చేసిన ప్రయోగం వికటించింది. అది టీడీపీకి వరంగా మారింది. 2019 ఎన్నికల్లో శింగనమల నియోజకవర్గం నుంచి జొన్నలగడ్డ పద్మావతి ఎన్నికయ్యారు. అయితే ఆమెకు 2024 టిక్కెట్ ఇవ్వడానికి నిరాకరించారు. శింగనమల నియోజకవర్గంలో వైసీపీ నేతల్లో తలెత్తిన విభేదాల కారణంగా జొన్నలగడ్డ పద్మావతిని పక్కన పెట్టాల్సి వచ్చింది. అదే సమయంలో 2024 ఎన్నికల్లో ఆమెను కాదని శింగనమల నియోజకవర్గం టిక్కెట్ ను వీరాంజనేయులుకు ఇచ్చారు. ఆయన టిప్పర్ డ్రైవర్ గా ఉన్నప్పటికీ జగన్ తన బొమ్మతో నైనా వీరాంజనేయులు గెలుస్తారన్న నమ్మకంతో టిక్కెట్ ఇచ్చారు. వీరాంజనేయులు టిప్పర్ డ్రైవర్ అని, చంద్రబాబు ఏ టిప్పర్ డ్రైవర్ కైనా ఇచ్చాడా? అంటూ రాష్ట్రమంతటా ఎన్నికల ప్రచారంలో జగన్ పెద్దయెత్తున ప్రచారం చేశారు. తాను పేదల పక్షపాతినని, పార్టీ కోసం కష్టపడిన వారికి టిక్కెట్లు ఇస్తామని, అదే సమయంలో అన్ని సామాజికవర్గాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా డబ్బును చూడనని, కేవలం చట్ట సభలకు తీసుకెళ్లి వారి గొంతును వినిపించడమే లక్ష్యమని బిల్డప్ ఇచ్చారు. అయితే వీరాంజనేయులు గత ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. టీడీపీ అభ్యర్థి బండారు శ్రావణిపై వైసీపీ అభ్యర్థి ఎం. వీరాంజనేయులు దాదాపు ఆరువేల పై చిలుకు ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఇప్పుడు వీరాంజనేయులు పార్టీ ని నియోజకవర్గంలో బలోపేతం చేయలేకపోతున్నారు. మరో పథకం జూన్ 12 గ్రాండ్ లాంచ్ శైలజానాథ్ కే టిక్కెట్... అయితే వీరాంజనేయులు స్థానంలో తిరిగి జొన్నలగడ్డ పద్మావతిని తీసుకువస్తారని భావించినా ఇప్పుడు కాంగ్రెస్ నుంచి సాకే శైలజానాథ్ పార్టీలో చేరడంతో ఆయనకు శింగనమల నియోజకవర్గం బాధ్యతలను అప్పగించారు. సాకే శైలజనాథ్ కు మంచి పేరు ఉంది. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంత్రిగా పనిచేశారు. ఆయనకంటూ సొంత వర్గం అంటూ ఉంది. అందుకే జొన్నలగడ్డను, వీరాంజనేయులును పక్కనపెట్టి వచ్చే ఎన్నికల్లో సాకే శైలజానాథ్ కు టిక్కెట్ హామీ జగన్ ఇచ్చేశారంటున్నారు. ఆయనైతే గెలుపు సులువవుతుందన్న నమ్మకంతో జగన్ శైలజానాథ్ కు పార్టీలో కూడా కీలక బాధ్యతలను అప్పగించే యోచనలో ఉన్నారంటున్నారు. ఇక అనేక నియోజకవర్గాల్లో ప్రయోగాలకు దూరంగా ఉండాలని జగన్ డిసైడ్ అయినట్లు తెలిసింది. పాత నేతలతో పాటు నియోజకవర్గాల్లో క్యాడర్ తో టచ్ లో ఉన్న నేతలకు అక్కడే టిక్కెట్లు ఇవ్వాలన్న యోచనలో ఉన్నారని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. తన బొమ్మ పనిచేయదని భావించిన జగన్ నియోజకవర్గాల వారీగా ముందు నుంచే అభ్యర్థులను ఎంపిక చేసుకునేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. ఎన్నికలకు మూడేళ్లకు ముందుగానే ప్రకటిస్తే జనంలోకి వెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయగలరన్న విశ్వాసంతో జగన్ ఉన్నారు. శింగనమల వంటి నియోజకవర్గాలు మాత్రమే కాకుండా గత ఎన్నికల్లో నియోజకవర్గాలు మారచిన వారిని కూడా వారి పాత స్థానాలకు పంపేయోచనలో జగన్ ఉన్నారని తెలిసింది.

# రెండు ప్రత్యేకతలతో మహానాడు

**కడప :** తెలుగుదేశం పార్టీ( పెద్ద పండుగ మహానాడుకు రంగం సిద్ధం అయ్యింది. టిడిపి ఆవిర్భావం నుంచి ఆ పార్టీకి పెద్ద పండుగగా నిలుస్తోంది మహానాడు. నందమూరి తారక రామారావు పుట్టిన రోజు నాడు మూడు రోజులపాటు మహానాడు జరుపుకోవాలని ఆనవాయితీగా వస్తోంది. కోవిడ్ సమయంలో మాత్రం ఆన్లైన్ విధానంలో సైతం ఈ వేడుకను జరుపుకున్నారు. పార్టీ అధికారంలో ఉన్నా.. లేకపోయినా మహానాడుకు అత్యంత ప్రాధాన్యమిస్తూ వచ్చారు. ఈ ఏడాది కడపలో మహానాడు నిర్వహణకు నిర్ణయించారు. అందుకు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో గెలుపు ఊపుతో ఉన్న టిడిపి మహానాడు పండుగకు రెట్టింపు ఉత్సాహంతో సిద్ధమైంది.అయితే ఈసారి నిర్వహించే మహానాడుకు రెండు ప్రత్యేకతలు ఉన్నాయని టిడిపి నేతలు చెబుతున్నారు. పార్టీ అధినేత చంద్రబాబుకు 75 వసంతాలు పూర్తయిన నేపథ్యంలో జరుగుతున్న మహానాడు కావడం పార్టీ శ్రేణులు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. మరోవైపు కూటమి సర్కార్కు బలమైన మద్దతు దక్కడం.. మరోసారి టిడిపి కూటమికి అవకాశం ఉంటుందన్న వార్తల నేపథ్యంలో.. మహానాడుకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. అందుకే చిరకాల ప్రత్యర్థి అయిన జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లాలో మహానాడు ను ఘనంగా జరుపుకోవాలని టిడిపి శ్రేణులు భావిస్తున్నాయి. టిడిపి చరిత్రలోనే కడపలో మహానాడు నిర్వహించడం ఇదే తొలిసారి. కడపలో సైతం టిడిపి కూటమి.. ఏడు స్థానాల్లో విజయం సాధించి తొలిసారిగా అక్కడ ఆధిపత్యం ప్రదర్శించింది.సాధారణంగా కడప అంటేనే వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి పెట్టని కోట. దశాబ్దాలుగా అక్కడ ఆ కుటుంబ హవా నడుస్తూ వస్తోంది. టిడిపి ఆవిర్భావ సమయంలో సైతం అక్కడ ఆ కుటుంబం సత్తా చాటింది. ఉమ్మడి ఏపీలో అన్ని జిల్లాలను టిడిపి శాసించింది. కానీ కడప విషయానికి వచ్చేసరికి మాత్రం అటువంటి పరిస్థితి ఉండేది కాదు. దానికి కారణం వైయస్ రాజశేఖర్ రెడ్డి. అందుకే ఇప్పుడు ఆ జిల్లా విషయంలో వచ్చిన అవకాశాన్ని జారవిడుచుకోకూడదని టిడిపి భావిస్తోంది. పట్టు బిగించేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగానే ఆ జిల్లాలో మహానాడు నిర్వహిస్తోంది.ఈ నెల చివర్లో మూడు రోజులపాటు మహానాడు కడపలో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లలో టిడిపి నేతలు నిమగ్నమయ్యారు. గతంలో జిల్లా నేతలకు ఆ బాధ్యతలు అప్పగించేవారు. కానీ ఈసారి అటువంటి పరిస్థితి లేకుండా రాష్ట్రస్థాయి నాయకులు పర్యవేక్షిస్తున్నారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఇతర ముఖ్య నేతలు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. అందరికీ ఆమోదయోగ్యమైన ప్రాంతాన్ని మహానాడు వేదికగా ఎంపిక చేశారు. రాయలసీమ నేతలంతా మహానాడు పై దృష్టిపెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా టిడిపి శ్రేణులు కడప రానున్నారు. అయితే రాయలసీమలో భారీగా జన సమీకరణ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. పార్టీ అధికారంలో ఉండడంతో సునాయాసంగా ఏర్పాట్లు చేయగలుగుతున్నారు.

# మెట్రో నుంచి మోత

**హైదరాబాద్ :** మెట్రో రైలు ప్రయాణికులకు బిగ్ షాకింగ్ న్యూస్. వారంరోజుల్లో మెట్రో రైలు చార్జీలు పెరగబోతున్నాయి. ఈనెల 10వ తేదీ నుంచి పెంచిన మెట్రో చార్జీలు అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. రెండేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం నియమించిన ఛార్జీల నిర్ణయ కమిటీ (ఎఫ్ఎఫ్సీ) ఇచ్చిన నివేదిక ఆధారంగా చార్జీలను పెంచనున్నారు. అయితే, ఈనెల 8వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మెట్రో అధికారులు భేటీ కానున్నారు. ఈ భేటీలో సీఎం నుంచి అనుమతి తీసుకొని పెంచిన చార్జీలను అమల్లోకి తీసుకొచ్చేందుకు మెట్రో యాజమాన్యం సిద్ధమైంది.కరోనా సమయంలో ఏడాదిపాటు మెట్రో ప్రయాణికుల సంఖ్య తగ్గడంతో మెట్రో పై ఆర్థిక భారం ప్రారంభమైంది.ప్రస్తుతం ఆ భారం రూ.6,598కోట్లకు చేరినట్లు సమాచారం. అయితే, కొంతకాలంగా మెట్రో చార్జీలను పెంచేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని మెట్రో యాజమాన్యం విజ్ఞప్తి చేస్తోంది. హైదరాబాద్ మెట్రోలో ప్రస్తుతం రోజుకు 1200 సర్వీసులు నడుస్తుండగా.. 4.80లక్షల మంది ప్రయాణిస్తున్నారు. శని, ఆదివారాల్లో, సెలవు రోజుల్లో 5.10లక్షల మంది రాకపోకలు సాగిస్తున్నారు.ఎఫ్ఎఫ్సీ నివేదిక ఆధారంగా టికెట్ చార్జీలు పెంచుకునే స్వతంత్రత మెట్రో నిర్మాణ సంస్థ అయిన ఎల్ అండ్ టీకి ఉంటుందని తెలుస్తోంది. మెట్రో రైల్వే (ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) యాక్ట్ 2002 ప్రకారం టికెట్ రేట్లను సవరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.

## పెద్దిలో రామ్ చరణ్ షాట్‌ని రీక్రియేట్ చేసిన డీసీ.. అదిరిపోలా?

రామ్ చరణ్, జాన్వీ కపూర్ ప్రధాన పాత్రలలో బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న చిత్రం పెద్ది. అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు దర్శకుడు. అయితే ఈ మూవీని వచ్చే ఏడాది రామ్ చరణ్ బర్త్ డే స్పెషల్‌గా రిలీజ్ చేయనున్నారు. ఇటీవల మూవీ నుండి గ్లింప్స్ విడుదల కాగా, ఇందులో రామ్ చరణ్ క్రికెట్ షాట్ అయితే ఓ రేంజ్‌లో ఉంది. పెద్ది సినిమాను బుచ్చిబాబు ఏ స్థాయిలో ఊహించుకున్నాడో.. అతని విజన్ ఏంటో ఒక్క ఫస్ట్ షాట్‌తోనే అర్థమైపోయింది. గ్లింప్స్ రిలీజ్ అయిన తర్వాత నుండి ఆ షాట్‌ని చాలా మంది అనుకరించే ప్రయత్నం చేస్తున్నారు. చిన్న చిన్న టోర్నమెంట్స్‌లోనే కాక ఇప్పుడు ఐపీఎల్ జట్టు డీసీ తమ ప్రమోషన్‌లో కూడా వాడుకోవడం విశేషం. మరికొద్ది గంటలలో ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్), ఢిల్లీ క్యాపిటల్స్ (డీసీ) మధ్య మ్యాచ్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ నేపథ్యంలో డీసీ టీమ్ ఓ వీడియో విడుదల చేయగా, ఇది ఎంతగానో ఆకట్టుకుంది. 'పెద్ది' సినిమా గ్లింప్స్ ఆడియోతో ఈ వీడియోను ఎడిట్ చేయగా, ఇందులో రామ్‌చరణ్ కొట్టిన షాట్‌ను ఢిల్లీ ఆటగాడు సమీర్ రిజ్వీ రీక్రియేట్ చేసి చూపించాడు. దీన్ని ఢిల్లీ క్యాపిటల్స్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేయగా పెద్ది టీమ్ రీట్వీట్ చేసింది. ఇప్పుడు ఈ వీడియో కూడా ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం వీడియో అయితే నెట్టింట తెగ హల్‌చల్ చేస్తుంది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే ఈ రోజు జరిగే మ్యాచ్ సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు చాలా కీలకం. ప్లేఆఫ్స్ ఆశలు సజీవంగా




ఉండాలంటే ఈ మ్యాచ్‌లో తప్పనిసరిగా గెలవాల్సిందే. ఓడితే మాత్రం ప్లేఆఫ్స్ రేసు నుంచి ఎస్ఆర్‌హెచ్ తప్పుకున్నట్టే. పది మ్యాచ్‌లు ఆడిన ఈ జట్టు మూడింట మాత్రమే గెలిచింది. మిగతా నాలుగు మ్యాచ్‌లు ఉండగా, వాటన్నింటిలో భారీ మార్జిన్‌తో గెలవాల్సి ఉంది. ఇక పెద్ది సినిమా విషయానికి వస్తే ఈ చిత్రానికి ఏ ఆర్ రెహమాన్ బీజీఎం పెద్ద అస్సెట్‌లా ఉండబోతోంది. ఇక రత్నవేలు విజువల్స్ కిరాక్ అనిపించేలా ఉన్నాయి. వచ్చే ఏడాది మార్చి 27న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్‌ని షేక్ చేయడం ఖాయం అంటున్నారు.

## ఓ స్టార్ హీరోను త్రిష పెళ్లి చేసుకోబోతోందంటూ నెట్టింట ప్రచారం

దక్షిణాది చిత్ర పరిశ్రమలో ప్రముఖ కథానాయికగా దశాబ్దాలుగా రాణిస్తున్న త్రిష వ్యక్తిగత జీవితం మరోసారి వార్తల్లో నిలిచింది. నలభై ఏళ్లు పైబడుతున్నా ఇంకా అవివాహితగా ఉన్న ఆమె పెళ్లి గురించి తరచూ ఏదో ఒక పుకారు షికారు చేస్తూనే ఉంటుంది. గతంలో తోటి నటుడు విజయ్‌తో ఆమె ప్రేమలో ఉన్నారని, పెళ్లి చేసుకోబోతున్నారని వార్తలు వచ్చాయి. తాజాగా ఇప్పుడు మరో తమిళ నటుడు శింబుతో త్రిష ఏడడుగులు వేయనున్నారనే ప్రచారం ఊపందుకుంది. ఇటీవల నటుడు శింబు, త్రిష చాలా సన్నిహితంగా ఉన్న ఒక ఫొటో ఇంటర్నెట్‌లో వైరల్ అయింది. ఈ ఫొటోలో ఇద్దరూ ఒకరినొకరు చూసుకుంటూ నవ్వుతూ కనిపించారు. ఈ ఫొటో బయటకు రావడంతోనే వారిద్దరి మధ్య ఏదో నడుస్తోందని, త్వరలోనే పెళ్లి పీటలెక్కబోతున్నారంటూ సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. దీంతో త్రిష, శింబు పెళ్లి వార్త మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. అయితే, ఈ వైరల్ అవుతున్న ఫొటో ఎప్పటిది, ఏ సందర్భంలోనిది అనే స్పష్టత లేదు. శింబు, త్రిష మధ్య మంచి స్నేహం ఉందని కోలీవుడ్ వర్గాల్లో ఎప్పటినుంచో వినిపిస్తున్న మాట. వీరిద్దరూ కలిసి గతంలో 'అలై', 'విన్నైతాండి వరువాయా' వంటి విజయవంతమైన చిత్రాల్లో నటించారు. లాక్‌డౌన్ సమయంలో ప్రముఖ దర్శకుడు గౌతమ్ మీనన్ రూపొందించిన 'కార్తీక్ డయల్ సైత ఎన్' అనే షార్ట్ ఫిలింలో కూడా వీరిద్దరూ కలిసి కనిపించి ఆకట్టుకున్నారు. అప్పటి నుంచి వీరి మధ్య సాన్నిహిత్యం మరింత పెరిగిందని చెప్పుకుంటున్నారు. గతంలో పలుమార్లు త్రిష పెళ్లి గురించి వార్తలు వచ్చినప్పటికీ, అవన్నీ కేవలం వదంతులుగానే మిగిలిపోయాయి. ఇప్పుడు శింబుతో వస్తున్న వార్తలపై కూడా ఆమె అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. మరి ఈ తాజా ప్రచారంపై త్రిష కానీ, శింబు కానీ అధికారికంగా స్పందిస్తారేమో వేచి చూడాలి. అప్పటివరకు ఇవి కేవలం ఊహాగానాలుగానే పరిగణించాల్సి ఉంటుంది.



## ఓటీటీలోకి సిద్ధు జొన్నలగడ్డ జాక్ మూవీ..

యువ కథానాయకుడు సిద్ధు జొన్నలగడ్డ నటించిన తాజా చిత్రం 'జాక్'. కొంచెం క్రాక్ అనేది ట్యాగ్‌లైన్. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం గతనెల 10వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే, ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. మే 8వ తేదీన ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతోపాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ఇది ప్రేక్షకులకు అందుబాటులోకి రానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ నెట్‌ఫ్లిక్స్ ఇండియా సౌత్ ఎక్స్ ఖాతాలో తాజాగా పోస్ట్ పెట్టింది.




## బాలి ట్రిప్ అంతా వీల్ చైర్‌లోనే..

### - స్నానం చేయలేకపోయానంటూ రష్మీ గౌతమ్ ఆవేదన

బుల్లితెర యాంకర్ రష్మీ గౌతమ్ అనతి కాలంలోనే మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. నటిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఆమె జబర్దస్త్ షోతో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. ప్రస్తుతం జబర్దస్త్, శ్రీదేవీ డ్రామా కంపెనీతో పాటు పలు టీవీషోలతో బిజి బిజీగా ఉంటోంది యాంకర్ రష్మీ. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే రష్మీ గౌతమ్ ఇటీవల తాను అనారోగ్యానికి గురైనట్టు తెలుస్తుంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో రష్మీకి ఓ సర్జరీ జరిగింది. భుజం నొప్పి తీవ్రంగా ఉండటంతో రష్మీ సర్జరీ చేయించుకుంది.అది జరిగిన రెండు నెలలకే రష్మీ మరో సర్జరీ చేయించుకుంది. గర్భాశయంలోని ఫైబ్రాయిడ్లు ఉండడంతో సర్జరీ చేసి వాటిని విజయవంతంగా తీసేశారు అని రష్మీ తన సోషల్ మీడియా ద్వారా తెలియజేసింది. నా హిమోగ్లోబిన్ లెవల్ ఐదు రోజుల్లో 9కి పడిపోయింది. ఈ ఏడాది జనవరి నుంచి నాకు బ్లీడింగ్ ఎక్కువ కావడం, దానికి తోడు భుజం నొప్పి కూడా తోడైంది. మార్చి 29 నుంచి అయితే నా పరిస్థితి మరీ దారుణంగా ఉంది. కమిట్‌మెంట్లన్నీ వీలైనంత త్వరగా పూర్తి చేసుకొని ఏప్రిల్ 18న ఆపరేషన్ చేయించేసుకున్నాఅని చెప్పుకొచ్చింది. అయితే రీసెంట్‌గా బాలి ట్రిప్‌కి వెళ్లినట్టు తెలియజేసింది.సర్జరీ చేయించుకున్న రష్మీ అలా ఎలా వెళ్లింది అని అందరు అనుకున్నారు. కాని తాను తాజాగా ఇన్‌స్టాలో ఓ వీడియో షేర్ చేసి అందరికి షాక్ ఇచ్చింది. ఏప్రిల్ 24న బాలి వెకేషన్ కు వెళ్లింది రష్మీ. బాలి ట్రిప్ ప్లాన్ రెండు నెలలకు ముందే ఫిక్స్ అయ్యిందట. దీనికి తోడు తన పుట్టిన రోజు కూడా ఉండడంతో అనారోగ్యంతో ఉన్నా ట్రిప్ క్యాన్సిల్ చేయకుండా తప్పక బాలి వెళ్లాల్సి వచ్చిందని రష్మీ తెలిపింది. వెకేషన్ కు వెళ్లినా కూడా నడవలేకపోయిదట. వీల్ ఛైర్ లోనే తిరుగుతూ బాలి ట్రిప్ పూర్తి చేసిందట. ఊయల ఊగడం, జంపింగ్ లు, డైవింగ్ చేయడం, ఇసుకలో ఆడుకోవడం, వాటర్ రైడ్స్ చేయడం, డ్యాన్సింగ్ లాంటివి చేయలేదు. కనీసం చివరకు బీచ్ లో స్నానం కూడా చేయలేకపోయాను అంటూ రష్మీ పేర్కొంది. ఈ ట్రిప్ ఏమో కాని అమ్మ నన్ను జీవితాంతం దెప్పిపొడవడం గ్యారెంటీ అని పేర్కొంది.





## తమ్ముడు వచ్చేస్తున్నాడు

నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'తమ్ముడు'. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు నిర్మిస్తున్న ఈ చిత్రం జూలై 4న విడుదల కానుంది. ఆదివారం దర్శకుడు శ్రీరామ్ వేణు పుట్టినరోజు సందర్భంగా రిలీజ్ డేట్‌ని మేకర్స్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఓ స్పెషల్ వీడియోను కూడా విడుదల చేశారు. ఇక ఈ వీడియో విషయానికొస్తే.. సినిమాలోని ప్రధాన తారలైన స్వసిక విజయన్, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, సీనియర్ నటి లయ, బేబీ శ్రీరామ్ ఆదిత్య ఒక్కొక్కరుగా దర్శకుడు శ్రీరామ్ వేణు దగ్గరకు వస్తారు. వీరంతా పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పేందుకే తన దగ్గరకు వస్తున్నారని శ్రీరామ్ వేణు అనుకుంటారు.

కానీ వాళ్లు 'తమ్ముడు' రిలీజ్ ఎప్పుడు? ప్రమోషన్స్ ఎప్పుడు స్టార్ట్ చేస్తారు? అంటూ శ్రీరామ్ వేణుపై ప్రశ్నలను సంధిస్తారు. సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ రీఎంట్రీ ఇస్తున్న లయ.. తన పోస్టర్ కూడా రిలీజ్ చేయలేదని, తనకు రిలీజ్ డేట్ కూడా చెప్పలేదని వాపోతుంది. వారికి ఏం సమాధానం చెప్పాలో తెలీక త్వరలో ఇన్ఫామ్ చేస్తానని పంపించేస్తారు శ్రీరామ్‌వేణు. చివరిలో నిర్మాతలు దిల్‌రాజు, శిరీష్ రావడం, శ్రీరామ్‌వేణు బర్త్‌డే కేక్ కట్ చేయడం.. జూలై 4న 'తమ్ముడు' రిలీజ్ అని అనౌన్స్ చేయడంతో వీడియో ముగిసింది. ఈ చిత్రానికి కెమెరా: కేవీ గుహన్, సంగీతం: అజనీష్ లోకనాథ్.



Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 11, Issu: 337